గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక
రిపోర్టర్స్ కావలెను.
9441735522
9849440951
అనతి కాలంలోనే విశేష ప్రజాదరణ పొందుతున్న గౌతమ్ న్యూస్ తెలుగు దినపత్రికకు మరియు Gtv లో పని చేయుటకు స్టాఫ్ రిపోర్టర్లు ,ఆర్ సి ఇంఛార్జీలు, మండల విలేకరులు కావలెను.

# గౌతమ్ న్యూస్
తెలుగు దిన పత్రిక

ప్రతి క్షణం ప్రజల కోసం...
24 X 7
GAUTHAM NEWS
Voice of Truth...
GAUTHAM NEWS TV

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక : 161, ఎడిటర్,భీముడు నాయక్ పేజిలు : 12, వెల రూ. 1, మంగళవారం - 16- జూలై - 2024
PUBILSHED FROM HYDERABAD, CIRCULATED BY RANGAREDDY, NALGONDA, KHAMMAM, KARIMNAGAR, WARANGAL, MAHABOOBNAGAR, MEDAK, NIZAMABAD, ADILABAD

## నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఫొటో దిగాల్సిన అవసరం లేదు: పవన్ కల్యాణ్



మంగళగిరి: వైకాపా ప్రభుత్వ హయాంలో రోడ్డుపైకి రావాలంటే భయమేసే పరిస్థితి ఉండేదని డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ విమర్శించారు. మంగళగిరిలోని జనసేన పార్టీ కార్యాలయంలో నిర్వహించిన పార్టీ ప్రతినిధుల భేటీలో ఆయన మాట్లాడారు. "గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన మిగతా..2లో

## ఆన్ లైన్ లో ప్రారంభమైన సీఎం సహాయనిధి దరఖాస్తులు

2



- నిధులు దుర్వినియోగం కాకుండా అర్హులకు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది
- గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు
- అప్లికేషన్ ను అప్లోడ్ చేసిన తర్వాత సియంపిఆర్ఎఫ్ కి సంబంధించిన కోడ్ ఇవ్వబడుతుంది

హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. నిధులు దుర్వినియోగం మిగతా..2లో

## ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల విధానంపై
# అధ్యయనం చేయాలి

- బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ రూపొందించాలని సీఎం ఆదేశాలు
- కేంద్రం నుంచి నిధులు నిలిచిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేలా ప్లాన్ చేయాలని సూచన
- ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై నివేదిక తయారు చేయాలన్న ముఖ్యమంత్రి



కేంద్రం 2011లో కులగణన చేసిందని, అప్పుడు 53 కాలమ్స్‌తో ఈ గణన చేసిందని, దానికి మరో మూడు జోడిస్తే

హైదరాబాద్: స్థానిక సంస్థల ఎన్నికలకు సంబంధించి ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్ల విధానంపై అధ్యయనం చేయాలని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అధికారులను ఆదేశించారు. బీసీ రిజర్వేషన్ల పెంపుపై కార్యాచరణ రూపొందించాలన్నారు. బీసీ రిజర్వేషన్ల పెంపుతో పాటు స్థానిక సంస్థలకు కేంద్రం నుంచి నిధులు నిలిచిపోకుండా త్వరగా ఎన్నికలు నిర్వహించేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. పంచాయతీ ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుపై సచివాలయంలో సీఎం సమీక్ష చేశారు. ఇతర రాష్ట్రాల్లో రిజర్వేషన్లపై నివేదిక తయారు చేస్తే అసెంబ్లీ సమావేశాలకు ముందు మరోసారి సమావేశమై తుది నిర్ణయం తీసుకుందామని చెప్పారు. గత పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానం... రానున్న స్థానిక సంస్థల ఎన్నికలకు సన్నద్ధతపై అధికారులు ముఖ్యమంత్రికి వివరించారు. కులగణన చేయడానికి ఎంత సమయం పడుతుందని అధికారుల నుంచి ఆయన ఆరా తీశారు. అయిదున్నర నెలల సమయం పట్టవచ్చునని అధికారులు సీఎంకు చెప్పారు. రిజర్వేషన్ల పెంపుపై సాధ్యాసాధ్యాలను పలువురు సీనియర్లు తమ అభిప్రాయాలను తెలిపారు. ఉమ్మడి రాష్ట్రం, తెలంగాణలో ఇప్పటి వరకు జరిగిన పంచాయతీ ఎన్నికల్లో అనుసరించిన విధానాలు, బీసీ రిజర్వేషన్లపై కోర్టు వివాదాలను ముఖ్యమంత్రికి మాజీ మంత్రి జానారెడ్డి వివరించారు.

## ఏపీలో నిరుద్యోగులకు కొత్త పథకం!!




అమరావతి: నిరుద్యోగ యువతకు ఆర్థిక సహాయం అందించడానికి ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబు యువ నేస్తం పథకాన్ని అందించబోతున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఈ పథకం కింద, అర్హత ఉన్న నిరుద్యోగ మిగతా..2లో

## రూ.7 లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

అప్పుల సాకును చూపి సంక్షేమంపై వెనుకడుగు వేసేది లేదని వ్యాఖ్య

2లో

హైదరాబాద్ : రూ.7 లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చిందని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి అన్నారు. అయినా, అప్పుల సాకును చూపి సంక్షేమంపై వెనుకడుగు వేసేది లేదన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లిలో



ఆయన మీడియాతో మాట్లాడుతూ... మిగతా..2లో

## తెలంగాణలో భారీ వర్షాలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

2



హైదరాబాద్: తెలంగాణలో ఆదివారం విస్తృతంగా వర్షాలు కురిసిన విషయం తెలిసిందే. సోమ వారం కూడా మళ్లీ భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. మిగతా..2లో

## పవన్ కల్యాణ్ టీమ్ అంటే అందరూ గొప్పగా చెప్పుకునేలా ఉండాలి

2



మంగళగిరిలో జనసేన ప్రజాప్రతినిధులకు సన్మానం

హాజరైన నాదెండ్ల మనోహర్

కూటమి ప్రభుత్వంలో ఉన్నాం కాబట్టి మిత్రపక్షాలను కలుపుకుని వెళ్లాలని పిలుపు

అమరావతి: జనసేన పార్టీ తరఫున ఎన్నికల్లో గెలిచిన ప్రజా ప్రతినిధులను సోమవారం మంగళగిరిలోని

## ఉద్యమ వేళలోనూ తగలని దెబ్బ
# కేసీఆర్ కు రెఢీగా ఉందా?

గులాబీ బాస్ కేసీఆర్ విషయాన్ని చూస్తే ఇదే నిజమనిపించకమానదు

తనకు మించిన తెలివి మరెవరికీ లేదన్నట్లుగా ఆయన తీరు ఉండేది

ప్రత్యర్థులు మొదలు కొని ప్రతి ఒక్కరిని పూచిక పుల్ల మాదిరిగా తీసి పారేసేవారు

హైదరాబాద్ : చేసుకున్నోడికి చేసుకున్న మహదేవ అన్న మాట ఊరికే అనలేదు. గులాబీ బాస్ కేసీఆర్ విషయాన్ని చూస్తే ఇదే నిజమనిపించకమానదు. చేతిలో అధికారం ఉన్న వేళ చెలరేగిపోయిన ఆయన.. తనకు తిరుగులేదని భావించారు. అందుకే.. లెక్కకు మిక్కిలి గీతలు దాటేశారు. నోటితో చెప్పే నీతులకు.. చేతలతో చేసే పనులకు సంబంధం లేకుండా వ్యవహరించే వారు. అదేమని అడిగే ప్రయత్నం చేస్తే కస్సుమనటమే కాదు.. తన చేతిలో ఉన్న 'పవర్' తో కంట్రోల్ చేసే వారు. రాజకీయ ప్రత్యర్థులు మొదలు కొని ప్రతి ఒక్కరిని పూచిక పుల్ల మాదిరిగా తీసి పారేసేవారు. తనకు మించిన తెలివి మరెవరికీ లేదన్నట్లుగా ఆయన తీరు ఉండేది. కాలం బాగున్నంత కాలం ఎన్ని పనులు చేసినా నడుస్తాయి. కానీ.. కట్ల పాము లాంటి కాలం కాటేసే వేళలో.. ఎంతటోడు ఉన్నప్పటికీ ఆగమాగం కావటం మినహా చేసేదేమీ లేదు. తనను తాను అపర మేధావిగా.. అంతకు మించిన



2లో

## కొత్త ఛానెల్ ప్రారంభిస్తా.. ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన ప్రకటన!

2



అమరావతి : ఏపీలో రాజ్యసభలో వైసీపీ ఎంపీ విజయసాయి రెడ్డిపై వివాహేతర సంబంధం ఆరోపణలు గట్టిగానే కాకరేపుతున్నాయి. దీనిపై ప్రెస్ మీట్ ఓ రేంజ్‌లో ఫైర్ అయిన ఆయన.. చివరకు కొత్త ఛానెల్ పెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఎప్పుడో తీసుకున్నారు. అప్పట్లో జగన్ బ్రేక్ వెయ్యడంతో, వెనక్కి తగ్గారు. ఇప్పుడు తగ్గేదే లేదు అంటున్నారు. అందువల్ల త్వరలోనే ఓ కొత్త వార్తా ఛానెల్ రాబోతోంది అని మనం అనుకోవచ్చు. మరి ఆయన ప్రెస్‌మీట్‌లో ఇంకా ఏం చెప్పారో చూద్దాం. "నేను లేని సమయంలో

# చంద్రబాబు విజన్ 2029

- చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎం గా మంచి వయసులో ఉన్నపుడు అధికారులను పరుగులు పెట్టించేవారు.
- ఏపీ 2020 నాటికి నంబర్ వన్ కావాలని ఆయన బలంగా కోరుకునేవారు
- ఏడున్నర పదుల వయసులో నాలుగవ సారి అధికారం చేపట్టిన చంద్రబాబు అపుడే 2029 అంటున్నారు
- ఏపీలో చూస్తే విపక్షంలో ఉన్న వైసీపీ బలహీనంగా ఉన్నా నలభై శాతం ఓటు బ్యాంక్ ఉంది
- ప్రతిపక్షంలో అయిదేళ్ళ పాటు పార్టీని నడిపించాలంటే దానికి సంబంధించిన ఆర్థిక వనరుల కూడా కావాలి



రానున్న ఎన్నికల్లో టీడీపీకి పూర్తిగా పాజిటివ్ రేటుని పెంచుతుందని కూడా అంటున్నారు. ఇక బాబు ఏమి చేసినా అధికారంలో ఉన్నాం కదా అని కాకుండా మళ్ళీ అధికారంలోకి రావాలి అని గుర్తు పెట్టుకుని మరీ చేస్తున్నారు. దాంతో బాబు మార్క్ విజన్ చూసిన వారు మరో అయిదేళ్ళకు ఇప్పటి నుంచే వడివడిగా అడుగులు వేస్తున్న బాబుతో పోటీగా ఎవరూ పరుగు పందెంలో సాగుతారు..

అమరావతి : చంద్రబాబు విజన్ 2029 చంద్రబాబు ఉమ్మడి ఏపీ సీఎం గా మంచి వయసులో ఉన్నపుడు అధికారులను పరుగులు పెట్టించేవారు. ఏపీ 2020 నాటికి నంబర్ వన్ కావాలని ఆయన బలంగా కోరుకునేవారు. ఇపుడు చూస్తే ఏడున్నర మిగతా..2లో

## రాజ్యసభలో తగ్గిన బీజేపీ సంఖ్యాబలం.. మెజారిటీకి 12 సీట్ల దూరంలో ఎన్డీయే



ఢిల్లీ: రాష్ట్రపతి నామినేట్ చేసిన నలుగురు రాజ్యసభ ఎంపీలు రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెఠ్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. దీంతో ఎగువ సభలో బీజేపీ సంఖ్యా బలం 86కి తగ్గింది. ఫలితంగా ఎన్డీయే మెజారిటీ కూడా తగ్గిపోయింది.

## జనసేన అధినేత వేరు... ఉప ముఖ్యమంత్రిగా వేరు

అమరావతి: ఉప ముఖ్య మంత్రిగా పవన్... వ్యూహాత్మకంగానే ! జనసేన అధినేత వేరు. ఉప ముఖ్య మంత్రిగా వేరు. ఇదే పవన్ లో కొట్టొచ్చినట్లుగా కనిపించే మార్పుగా అంతా చూస్తున్నారు. జనసేన అధినేత అంటే పూర్తిగా రాజకీయ పార్టీ నాయకుడిగా ఉంటారు. జనంలోకి వస్తే ఆవేశంగా పవన్ మాట్లాడేవారు. దాంతో పాటు కొన్ని సార్లు ఆ ఆవేశం అదుపు తప్పిన సందర్భాలు సైతం ఉన్నాయి. పవన్ ఆ విధంగా మిగతా..2లో



## నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఫొటో దిగాల్సిన అవసరం లేదు: పవన్ కల్యాణ్

మొదటి పేజి తరువాయి

"గత ప్రభుత్వ హయాంలో సామాజిక మాధ్యమంలో పోస్టు పెట్టాలంటే భయం. ఇంట్లో వాళ్లపై కూడా దుర్భాషలాడిన పరిస్థితిని చూశాం. పార్లమెంటు సభ్యుడిని బంధించి కొట్టించిన తీరు చూశాం. సుదీర్ఘ అనుభవం, సీఎంగా పనిచేసిన చంద్రబాబును కూడా జైలులో పెట్టారు. అడ్డగోలుగా ఇసుక దోపిడీ, భూ కుంభకోణాలు చేశారు. అందుకే ఐదు కోట్ల మంది ఒక్కటై అరాచక ప్రభుత్వానికి బుద్ధి చెప్పారు. నేను ప్రధాని మోదీ గుండెల్లో ఉన్నా.. ఆయన పక్కన నిల్చొని ఫొటో దిగాల్సిన అవసరం లేదు. అధికారం కోసం కాదు.. ప్రజల కోసం పోరాటం చేశాం. జనసేన తీసుకున్న మంత్రి పదవులు కూడా ప్రజలతో నిత్యం సంబంధం ఉన్నవి. మన పార్టీ ఎంపీలు ప్రజా సమస్యలపై పార్లమెంటులో మాట్లాడాలి. అన్ని అంశాలపై అవగాహన పెంచుకోవాలి. ఎంత సాధించినా తగ్గి ఉండటం అవసరం. ఎన్టీఆర్ పార్టీ పెట్టినప్పుడు కూడా ఇలాంటి మెజార్టీ రాలేదని స్పీకర్ అయ్యన్నపాత్రుడు నాతో అన్నారు. వైకాపా వాళ్లు మనకు ప్రత్యర్థులు మాత్రమే, శత్రువులు కాదు. చేతగాక కాదు.. కక్ష సాధింపు చర్యలు ఎవరికీ మంచిది కాదు. వైకాపా చేసిన తప్పులు మనం చేయకూడదు. అలాగని వాళ్లు చేసిన తప్పులు సహించేదిలేదు.. చట్టపరంగా చర్యలు ఉంటాయి. జనసేన తరఫున పోటీ చేసిన మొత్తం 21 మందిని గెలిపించారు. పించారుపోటీ చేసిన చోటే కాదు.. చేయని చోట్లా వీర మహిళలు, జనసైనికులు తీవ్రంగా పోరాడారు. బాధ్యతలు మోసే ప్రతిఒక్కరికీ నేను అండగా ఉంటా. జనసైనికులు, వీర మహిళలు నావైపు బలంగా నిలబడ్డారు. ఎలాంటి పదవి ఆశించకుండా పోరాడారు. ఊహించని మెజారిటీతో గెలవడం గొప్ప విషయం. పంచాయతీల్లో బ్లీచింగ్‌కు కూడా డబ్బులు లేవు. ఏడీబీ ద్వారా నిధులు తెచ్చేందుకు మాట్లాడుతున్నాం. సీఎం చంద్రబాబు అనుభవం రాష్ట్రానికి అవసరం. నేను ప్రధాని మోదీని ఇప్పటివరకూ ఏం అడగలేదు. ఇప్పుడు రాష్ట్రం కోసం అడుగుతా. స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ వద్దని చెబుతా. రైల్వే జోన్ ఏర్పాటు గురించి, 25 లక్షల ఉద్యోగాలు కావాలని అడుగుతా" అని పవన్ తెలిపారు.

## ఆన్ లైన్ లో ప్రారంభమైన సీఎం సహాయనిధి దరఖాస్తులు

మొదటి పేజి తరువాయి

నిధులు దుర్వినియోగం కాకుండా అర్హులకు చేరేలా ప్రభుత్వం చర్యలు చేపట్టింది. సోమవారం నుంచి ముఖ్యమంత్రి సహాయనిధి దరఖాస్తులను ఆన్లైన్లో స్వీకరణకు శ్రీకారం చుట్టారు. అల్ లైన్ లింక్ ను కూడా ఏర్పాటు చేశారు. ఇందుకోసం స్థానిక మంత్రి, ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీలకు లాగిన్ ఐడీ కేటాయించారు. వారి వద్దకు వెళితే సీఎంఆర్ఎఫ్ ఆన్లైన్ పోర్టల్లో పేషెంట్ల వివరాలు నమోదు చేయనున్నారు. బాధితులు సమర్పించిన సర్టిఫికెట్లు సరైనవేనా? కాదా అనే వివరాలను తెలుసుకోవడానికి పోర్టల్లో ప్రత్యేక విధానాన్ని ఏర్పాటు చేశారు. తాజాగా సీఎంఆర్ఎఫ్ను పారదర్శకంగా అమలు చేయాలని ముఖ్యమంత్రి రేవంత్రెడ్డి నిర్ణయించిన విషయం తెలిసిందే. ఇందుకోసం సెంటర్ ఫర్ గుడ్ గవర్నెన్స్ ఆధ్వర్యంలో వెబ్సైట్ను రూపొందించారు. గత ప్రభుత్వ హయాంలో సీఎంఆర్ఎఫ్ నిధుల మళ్లింపు నేపథ్యంలో ఈ విధానాన్ని రూపొందించారు. ఇక నుంచి ముఖ్యమంత్రి ప్రావిడెంట్ ఫండ్ దరఖాస్తులను ఈ వెబ్సైట్లో అప్లోడ్ చేయాల్సి ఉంటుంది. స్థానిక మంత్రి. ఎమ్మెల్యే, ఎంపీ, ఎమ్మెల్సీ సీఎంఆర్ఎఫ్ కోసం తమ వద్దకు వచ్చే వారి వివరాలను తీసుకుని వారి సిఫార్సు లేఖను అప్లోడ్ చేస్తారు. దరఖాస్తులో సంబంధిత దరఖాస్తుదారు బ్యాంకు ఖాతా నంబర్ తప్పనిసరిగా ఇవ్వాలని స్పష్టం చేశారు. అప్లికేషన్ ను అప్లోడ్ చేసిన తర్వాత సియంపిఆర్ఎఫ్ కి సంబంధించిన కోడ్ ఇవ్వబడుతుంది. ఆ కోడ్ ఆధారంగా ఒరిజినల్ మెడికల్ బిల్లులను సెక్రటేరియటు సమర్పించాలి. నిర్ధారణ కోసం ఆన్లైన్ దరఖాస్తు సంబంధిత ఆసుపత్రులకు పంపబడుతుంది. అన్ని వివరాలు సరిగ్గా ఉంటే, సియంపిఆర్ఎఫ్ దరఖాస్తు ఆమోదించబడుతుంది మరియు లబ్ధిదారునికి చెక్కు తయారు చేయబడుతుంది. దరఖాస్తుదారు ఖాతా నంబర్ చెక్కుపై ముద్రించబడుతుంది. దీంతో చెక్ పక్కదారి పట్టకుండా జాగ్రత్తలు తీసుకుంటున్నారు. ఆ తర్వాత ప్రజాప్రతినిధులు స్వయంగా దరఖాస్తుదారులకు చెక్కులను అందజేస్తారు.

## తెలంగాణలో భారీ వర్షాలు.. ఆరెంజ్ అలర్ట్ జారీ చేసిన ఐఎండీ

మొదటి పేజి తరువాయి

మళ్లీ భారీ వర్షాలు ముంచెత్తున్నాయి. తెలంగాణలో భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ ఆరెంజ్ అలర్ట్ జారీ చేసింది. తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మధ్యప్రదేశ్, ఒడియా, దక్షిణ చత్తీస్‌ఘఢ్‌లో భారీ వర్షాలు కురుస్తాయని చెప్పారు. రాగల నాలుగు రోజుల్లో పశ్చిమ తీరం అంతటా రెడ్ అలర్ట్ జారీ చేశామని తెలిపారు. ఈరోజు, రేపు గుజరాత్, కొంకణ్, గోవా, మధ్య మహారాష్ట్ర, కోస్తా కర్నాటక ప్రాంతాల్లో భారీ నుంచి అతి భారీ వర్షపాతం నమోదవుతుందని వెల్లడించింది. ఉత్తరాదిని ఇటీవల భారీ వర్షాలు ముంచెత్తగా ఇక తెలుగు రాష్ట్రాల్లోనూ భారీ వర్షాలు కురుస్తాయని ఐఎండీ అంచనా వేసింది. మరోవైపు ఉత్తరాఖండ్‌లో ఈరోజు, రేపు అతిభారీ వర్షాలు కరిసే అవకాశం ఉందని తెలిపింది. ఈశాన్య రాష్ట్రాల్లో తేలికపాటి నుంచి ఓ మోస్తరు వర్షాలు కురుస్తాయని ఐఎండీ సైంటిస్ట్ సోమా సేన్ తెలిపారు.

## పవన్ కల్యాణ్ టీమ్ అంటే అందరూ గొప్పగా చెప్పుకునేలా ఉండాలి

మొదటి పేజి తరువాయి

మంగళగిరిలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో అధినేత పవన్ కల్యాణ్ ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న మంత్రి నాదెండ్ల మనోహర్ మాట్లాడుతూ... ప్రస్తుతం తాము కూటమి ప్రభుత్వంలో ఉన్నందున మిత్రపక్షాలను కూడా కలుపుకుని వెళ్లాలని జనసేన ప్రజాప్రతినిధులకు సూచించారు. "ఇది మన ప్రభుత్వం... జనసేన పార్టీకి, పవన్ కల్యాణ్ కు మంచి పేరు తెచ్చేలా పనిచేయాలి. పవన్ కల్యాణ్ టీమ్ అంటే అందరూ గొప్పగా చెప్పుకునేలా ఉండాలి. మనం ప్రజాప్రతినిధులుగా ఎన్నికవడంతో మనకు పదవులు వచ్చాయి... కానీ మన విజయం కోసం పాటుపడిన జనసైనికులు, వీరమహిళలను మనం మర్చిపోకూడదు. ప్రతి జనసైనికుడు, వీరమహిళ కూడా ప్రభుత్వంలో భాగస్వామ్యమే. జనసేన పార్టీ ప్రజాప్రతినిధులు కూటమి ప్రభుత్వం తీసుకువచ్చిన పథకాలపై విషయ పరిజ్ఞానం కలిగి ఉండాలి... శ్వేతపత్రాలపై అవగాహన పెంచుకోవాలి. అన్నిటికంటే నిజాయతీగా పనిచేయడం ముఖ్యం" అని నాదెండ్ల మనోహర్ కర్తవ్య బోధ చేశారు.

## రూ.7 లక్షల కోట్ల అప్పుతో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చింది

మొదటి పేజి తరువాయి

అయినా, అప్పుల సాకును చూపి సంక్షేమంపై వెనుకడుగు వేసేది లేదన్నారు. ఖమ్మం జిల్లా తిరుమలాయపాలెం మండలం జల్లేపల్లిలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... పదేళ్లపాటు పాలించిన ప్రభుత్వం గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కల్పించలేదన్నారు. ఏ గ్రామానికి వెళ్లినా మౌలిక వసతులపై దరఖాస్తులు వెల్లువెత్తుతున్నాయన్నారు. పేదవారికి తమ ప్రభుత్వం అండగా ఉంటుందన్నారు. గ్రామాల్లో మౌలిక సదుపాయాల కోసం వీలైనంత తొందరగా నిధులు మంజూరు చేయిస్తామని హామీ ఇచ్చారు. ధనిక రాష్ట్రం అని చెప్పుకున్న గత ప్రభుత్వం మౌలిక సదుపాయాల కల్పనలో పూర్తిగా విఫలమైందని మండిపడ్డారు. గ్రామాలను తీర్చిదిద్దే బాధ్యతను తమ ప్రభుత్వం తీసుకుంటుందన్నారు. వర్షాకాలం కావడంతో సీజనల్ వ్యాధులు వస్తూ ఉంటాయని అప్రమత్తం చేశారు. గ్రామాల్లో ప్రజలు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. జ్వరాల విషయమై అధికారులు ఎప్పటికప్పుడు చర్యలు చేపడుతున్నారన్నారు. రైతు భరోసా వంటి పథకాలపై కేబినెట్ స్థాయిలో నిర్ణయాలు తీసుకోకుండా నేరుగా రైతుల అభిప్రాయాలను తెలుసుకుంటున్నామన్నారు. నిరుద్యోగులను రెచ్చగొట్టే కుట్రలు బీఆర్ఎస్ చేస్తోందని మండిపడ్డారు. వ్యవసాయం ఆదాయంపై ఆదాయపు పన్ను కట్టే పరిస్థితిలో రైతు లేడన్నారు.

## ఏపీ సీఎం చంద్రబాబును కలిసిన ప్రముఖ పారిశ్రామికవేత్త సజ్జన్ జిందాల్

**చంద్రబాబుతో సమావేశం అద్భుతంగా జరిగిందన్న సజ్జన్ జిందాల్**

**ఏపీ ప్రభుత్వంతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నామని వెల్లడి**

**మిమ్మల్ని కలవడం ఎంతో సంతోషంగా ఉందంటూ చంద్రబాబు రిప్లై**



అమరావతి: ప్రముఖ పారిశ్రామికవేత్త, జేఎస్ డబ్ల్యూ గ్రూప్ సీఎండీ సజ్జన్ జిందాల్ నేడు ఏపీ ముఖ్యమంత్రి చంద్రబాబును కలిశారు. ఈ ఉదయం చంద్రబాబుతో అద్భుతమైన సమావేశం జరిగిందని సజ్జన్ జిందాల్ వెల్లడించారు. ఏపీ శక్తిసామర్థ్యాలను లోకానికి చూపించేందుకు, ఏపీ ప్రజలకు అవకాశాలు సృష్టించేందుకు చంద్రబాబు కృషి చేస్తున్నారని కొనియాడారు. ఏపీ ఒక డైనమిక్ రాష్ట్రం అని, కలిసి పనిచేసేందుకు, రాష్ట్ర పురోభివృద్ధిలో పాలుపంచుకునేందుకు ఆసక్తిగా ఉన్నామని సజ్జన్ జిందాల్ వెల్లడించారు. ఈ మేరకు ఆయన ట్వీట్ చేశారు. దీనిపై సీఎం చంద్రబాబు స్పందించారు."మిమ్మల్ని కలవడం ఎంతో సంతోషదాయకం సజ్జన్ జిందాల్. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఉన్న అపారమైన సామర్థ్యాన్ని ఉపయోగించుకుని ఏపీ ప్రజలకు సరికొత్త అవకాశాలు అందుబాటులోకి తీసుకురావడానికి మీతో కలిసి పనిచేసేందుకు సిద్ధంగా ఉన్నాం" అంటూ చంద్రబాబు పేర్కొన్నారు.

# చంద్రబాబు విజన్ 2029

మొదటి పేజి తరువాయి

ఏపీ 2020 నాటికి నంబర్ వన్ కావాలని ఆయన బలంగా కోరుకునేవారు. ఇపుడు చూస్తే ఏడున్నర పదుల వయసులో నాలుగవ సారి అధికారం చేపట్టిన చంద్రబాబు అపుడే 2029 అంటున్నారు. / నిన్న కాక మొన్న ఎన్నికలు జరిగాయి. నిండా అయిదేళ్ళ పదవీ కాలం ఉంది కానీ బాబు మాత్రం అధికారం లోకి వచ్చిన మొదటి రోజు నుంచే వచ్చే ఎన్నికల గురించే తన ఆలోచనలు అన్నీ పెడుతున్నారు. ఈసారి అధికారంలోకి రావడం అద్భుతం అయితే మళ్ళీ ఆ అధికారాన్ని స్థిరపరచుకోవడం అన్నదే బాబు పొలిటికల్ విజన్ గా కనిపిస్తోంది. ఏపీలో చూస్తే విపక్షంలో ఉన్న వైసీపీ బలహీనంగా ఉన్నా నలభై శాతం ఓటు బ్యాంక్ ఉంది. ఎన్నికల్లో అటు నుంచి ఇటు ఒక పది శాతం కనుక టర్న్ అయితే కచ్చితంగా ఇబ్బందులు ఎదురవుతాయి. ఇది బాబు వంటి ఉద్ధండులకు తెలియనిది కాదు. అందుకే వైసీపీని వీక్ చేసే వ్యూహాలకు ఆయన పదును పెడుతున్నారు. ఈ క్రమంలో అవసరం అయితే ఏపీలో కాంగ్రెస్ బలపడినా తప్పులేదని కూడా భావిస్తున్నారు. కాంగ్రెస్ ఎంతలా బలపడితే అంతలా వైసీపీ వీక్ అవుతుందని ఆ పార్టీ ఓటు బ్యాంక్ బాగా తగ్గిపోతే అదే టీడీపీకి మరోసారి విజయాన్ని తెచ్చిపెడుతుందని బాబు భావిస్తున్నారు. అందుకోసం ఆయన తనదైన శైలిలో తెర వెనక పావులు కదుపుతున్నారు అని అంటున్నారు. ఇలా ఒక వైపు చేస్తూనే మరో వైపు వైసీపీలో అంగబలం అర్ధ బలం కలిగిన నేతలను తీసుకోవడానికి కూడా రెడీ అవుతున్నారని అంటున్నారు. తాజాగా జరిగిన ఎన్నికల్లో వైసీపీ ఇగోస్ కి పోయి బలమైన నేతలను తానే దూరం చేసుకుంది. వారందరినీ అక్కున చేర్చుకుని టీడీపీ భారీగా రాజకీయ లబ్దిని పొందింది. ఇపుడు వైసీపీ విపక్షంలో ఉంది. బలమైన నాయకులు కావాలి. ప్రతిపక్షంలో అయిదేళ్ళ పాటు పార్టీని నడిపించాలంటే దానికి సంబంధించిన ఆర్ధిక వనరుల కూడా కావాలి.



ఇలా ఖర్చుతో కూడున్న ఈ వ్యవహారంలో వైసీపీకి కీలక నాయకుండ అండ చాలా అవసరం. అలాంటి నేతలను పసుపు శిబిరం వైపుగా నడిపిస్తే వైసీపీకి ఊపిరి ఆడకుండా ఉంటుందని కూడా ఆలోచిస్తున్నారు అని అంటున్నారు. ఇక పోలవరం అమరావతి ప్రాజెక్టులను రెండింటినీ చంద్రబాబు ఈ టెర్మ్ లో పూర్తి చేసి జనాల ముందుకు వెళ్ళాలని చూస్తున్నారు. అలాగే వీలైనన్ని పెట్టుబడులను ఏపీకి తీసుకుని రావడం యువతకు ఉపాధిని కల్పించడం వంటివి చేయాలని చూస్తున్నారు. అదే విధంగా అన్ని సామాజిక వర్గాలు టీడీపీని ఈసారి నమ్మాయి. అలాగే ఉద్యోగ నిరుద్యోగ వర్గాలు యువత మహిళ వృద్ధులతో పాటు అంతా కూడా జై కొట్టారు. అలా వారందరి మద్దతుని పూర్తిగా ఉంచుకోవడానికి బాబు కష్టపడుతున్నారు. ఇంతటి భారీ విజయాన్ని అందించిన ప్రజల పట్ల అంతా కృతజ్ఞతగా ఉందాలని ఒకటికి పదిసార్లు పార్టీ నేతలకు చెబుతున్నారు. అలాగే మిత్రపక్షం జనసేనతో కూడా పూర్తిగా కలసి వెళ్ళడానికి చూస్తున్నారు. ఎక్కడా పొరపొచ్చాలు లేకుండా సాగాలన్నదే బాబు ఆలోచన. వచ్చే ఎన్నికల్లో కూడా వైసీపీకి ఏ మాత్రం చాన్స్ ఇవ్వకుండా కూటమిగా ముందుకు సాగితే వైసీపీ ఓటమి పాలు అవుతుందన్నదే బాబు మార్క్ వ్యూహంగా ఉంది అని అంటున్నారు. అలాగే అంది వచ్చిన అనేక అవకాశాలను సైతం వాడుకోవడం ద్వారా ఏ చిన్న అవకాశం కూడా వైసీపీ ఇవ్వకూడదని బాబు నిర్ణయించుకున్నారని అంటున్నారు. అందుకే పూర్తిగా మారిన బాబుని అంతా చూస్తున్నారు అని అంటున్నారు. బాబులో ఈ మార్పుని చూసిన వారు అంతా కూడా టీడీపీ పట్ల సానుకూలత వ్యక్తం చేస్తున్నారు. ఇదే రానున్న ఎన్నికల్లో టీడీపీకి పూర్తిగా పాజిటివ్ రేటుని పెంచుతుందని కూడా అంటున్నారు. ఇక బాబు ఏమి చేసినా అధికారంలో ఉన్నాం కదా అని కాకుండా మళ్ళీ అధికారంలోకి రావాలి అని గుర్తు పెట్టుకుని మరీ చేస్తున్నారు. దాంతో బాబు మార్క్ విజన్ చూసిన వారు మరో అయిదేళ్ళకు ఇప్పటి నుంచే వడివడిగా అడుగులు వేస్తున్న బాబుతో పోటీగా ఎవరూ పరుగు పందెంలో సాగలేరని అంటున్నారు.

## జనసేన అధినేత వేరు. ఉప ముఖ్యమంత్రిగా వేరు.

మొదటి పేజి తరువాయి

జనసేన అధినేత అంటే పూర్తిగా రాజకీయ పార్టీ నాయకుడిగా ఉంటారు. జనంలోకి వస్తే ఆవేశంగా పవన్ మాట్లాడేవారు. దాంతో పాటు కొన్ని సార్లు ఆ ఆవేశం అదుపు తప్పిన సందర్భాలు సైతం ఉన్నాయి. పవన్ ఆ విధంగా మాట్లాడకపోతే జనంలోనూ మార్పు రాదు, పార్టీ క్యాడర్ లోనూ ఊపు రాదు అన్నది కూడా అప్పట్లో ఒక భావన ఉంది. అదే ఆవేశం పవన్ ని యువతకు దగ్గర చేసింది. మిగిలిన వర్గాలను ఆలోచింపచేసింది. వైసీపీకి అప్పట్లో అది తలనొప్పిగా మారింది. మొత్తానికి ఏమైతేనేమి పవన్ తాను అనుకున్నట్లుగా కూటమిని కట్టించి అధికారంలోకి వచ్చారు. ఉప ముఖ్యమంత్రి స్థానాన్ని సొంతం చేసుకున్నారు. అలాగే తనకు నచ్చిన శాఖలను ఆయన తీసుకుని వాటి లోతుల్లోకి వెళ్తున్నారు. నిత్య విద్యార్ధిగా ఉంటూ అంతా నేర్చుకుంటున్నారు. ఏపీ టీడీపీ కూటమి ఏర్పాటు అయి నెల రోజులు పై దాటింది. పవన్ ఉప ముఖ్యమంత్రిగా ఎన్ని మార్కులు సాధించారు అంటే మంచి మార్కులే అన్నదే అందరి మాటగా ఉంది. అధికారంలో ఉన్నాం కదా అని ఒక్క మాట కూడా తూలడం లేదు. విపక్షంలో ఉన్న వైసీపీ నేతలను ఆయన ఇపుడు ఎన్ని అయినా అనవచ్చు. కానీ వారి ఊసు తలవడంలేదు. పైగా తనకు ఎన్నో పనులు ఉన్నాయని ప్రజలు ఇచ్చిన బాధ్యతలను సక్రమంగా నెరవేర్చడంతో ఫుల్ బిజీగా ఉన్నామని చెబుతున్నారు. ఆయన గత నెల రోజులుగా తన శాఖల మీద వరసబెట్టి సమీక్షలు చేస్తూ వస్తున్నారు వారంలో అన్ని రోజులూ ఆయన రోజంతా అధికారులతోనే ఉంటున్నారు. శాఖాపరమైన ఆదేశాలు జారీ చేస్తున్నారు. ప్రజా కోణంలో ప్రతీ అంశాన్ని చూస్తున్నారు. ప్రజలకు ఏది మేలు అన్నది ఆలోచించి మరీ అధికారులకు సలహాలు ఇస్తున్నారు. మరో వైపు పవన్ ఉప ముఖ్యమంత్రిగా ప్రభుత్వంలో ఉన్న నాయకుడిగా తనలోని మార్పుని జనాలకు స్పష్టంగా తెలియచేస్తున్నారు. ఈ అధికారం ప్రజలు ఇచ్చినది. దానిని పవిత్రంగానే నెరవేర్చాలి అని ఆయన చెప్పడమే కాదు ఆచరణలో చూపిస్తున్నారు. ఖజానాలో నిధులు లేవు అని తన నెల జీతాన్ని ఆయన పట్టుకోవడం లేదు. అలాగే తన క్యాంప్ ఆఫీసులో ఫర్నిచర్ ని కూడా ప్రభుత్వం ఖర్చుతో వద్దు అని తానే సమకూర్చుకున్నారు. మరోవైపు చూస్తే తక్కువ ఖర్చుతో పొదుపుగా పాలన చేద్దామని చెబుతూ ఆచరణలో దానిని పెడుతున్నారు. ఈ నెల రోజులలో పవన్ ఎక్కువగా కాషాయ వస్త్రాలలో కనిపించారు. అంతే కాదు ఆయన దీక్షలను చేపడుతూ తనలోని ఆధ్యాత్మిక భావనలతో ఒక వర్గానికి బాగా చేరువ అయ్యారు. పవన్ అధికారంలోకి వస్తే వైసీపీ నేతలను టార్గెట్ చేస్తారని నిత్యం మీడియాలో ఉంటూ వారిని చీల్చి చెందుతారని అంతా భావించారు. ఆయన ఆవేశాన్ని చూసిన వారు పవన్ పవర్ లోకి వస్తే కచ్చితంగా వైసీపీకి ఇబ్బంది అనుకునేవారు. పవన్ మాత్రం తప్పులు ఎవరు చేసినా శాఖాపరమైన చర్యలు ఉండాలి తప్ప వ్యక్తిగత కక్షలకు తావు లేదు అన్నట్లుగా వ్యవహరిస్తున్నారు. ఇవన్నీ కలసి పవన్ ని వైసీపీ కూడా ఏమీ అనలేని పరిస్థితిని తీసుకుని



వచ్చారు. ఇక న్యూట్రల్ వర్గాలలోనూ పవన్ మంచి నాయకుడిగా ఉన్నారు అన్న అభిప్రాయాన్ని కలిగిస్తున్నారు. రాజకీయాల్లో ఎపుడు ఏమి జరుగుతుందో ఎవరికీ తెలియదు. ఈ ఎన్నికల్లో కూటమిని కట్టి 21 ఎమ్మెల్యే సీట్లు తీసుకుంటే అన్నీ గెలిచిన పవన్ జనసేన 2029 నాటికి పొత్తులో అయినా ఇంతకు మూడింతలు సీట్లు తీసుకునే చాన్స్ ఉంది. అంతే కాదు ఒకవేళ ఒంటరిగా పోటీ చేసినా తన ఇమేజ్ పార్టీకి ఆయుధం కావాలని పవన్ భావిస్తున్నారు. అందుకే ఆయన చాలా జాగ్రత్తగా తన పదవీ బాధ్యతలను నిర్వహిస్తున్నారు అని అంటున్నారు. ఇది జనసేనకు ఎంతో ఉపయోగపడుతుందని అంటున్నారు. ఆ పార్టీకి రానున్న కాలంలో రాచబాట వేస్తుందని కూడా అంటున్నారు.

## ఉద్యమ వేళలోనూ తగలని దెబ్బ కేసీఆర్ కు రెఢీగా ఉందా?

మొదటి పేజి తరువాయి

చేతిలో అధికారం ఉన్న వేళ చెలరేగిపోయిన ఆయన.. తనకు తిరుగులేదని భావించారు. అందుకే.. లెక్కకు మిక్కిలి గీతలు దాటేశారు. నోటితో చెప్పే నీతులకు.. చేతలతో చేసే పనులకు సంబంధం లేకుండా వ్యవహరించే వారు. అదేమని అడిగే ప్రయత్నం చేస్తే కస్సుమనటమే కాదు.. తన చేతిలో ఉన్న 'పవర్' తో కంట్రోల్ చేసే వారు. రాజకీయ ప్రత్యర్థులు మొదలు కొని ప్రతి ఒక్కరిని పూచిక పుల్ల మాదిరిగా తీసి పారేసేవారు. తనకు మించిన తెలివి మరెవరికీ లేదన్నట్లుగా ఆయన తీరు ఉండేది. కాలం బాగున్నంత కాలం ఎన్ని పనులు చేసినా నడుస్తాయి. కానీ.. కట్ల పాము లాంటి కాలం కాటేసే వేళలో.. ఎంతటోడు ఉన్నప్పటికీ ఆగమాగం కావటం మినహా చేసేదేమీ లేదు. తనను తాను అపర మేధావిగా.. అంతకు మించిన రాజకీయ చాణుక్యుడిగా భావించే కేసీఆర్ కు మరో మహా దెబ్బ రెఢీగా ఉందంటున్నారు. దీనికి రంగం కూడా సిద్ధమైందని చెబుతున్నారు. ఈసారి తగిలే దెబ్బను చూసినోళ్లు ఎవరైనా.. ఎలాంటి కేసీఆర్ కు ఎలాంటి దుస్థితి అనుకోకుండా ఉండలేరని చెబుతున్నారు.తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ఉద్యమించిన నాటి నుంచి తెలంగాణ రాష్ట్ర సాధన వరకు ఎన్ని ఎదురుదెబ్బలు తగిలినా.. అటు లోక్ సభలోనూ.. ఇటు అసెంబ్లీలోనూ ఆయనకు అంతో ఇంతో ప్రాతినిధ్యం ఉండేది. తాజాగా మాత్రం అందుకు భిన్నమైన పరిస్థితులు రెఢీ అవుతున్నట్లు తెలుస్తోంది. మొన్న జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో ఒక్కటంటే ఒక్క లోక్ సభ స్థానం లోనూ విజయం సాధించని బీఆర్ఎస్ పుణ్యమా అని తెలంగాణ ఉద్యమం షురూ చేసిన తర్వాత మొదటిసారి లోక్ సభలోఆ పార్టీకి ప్రాతినిధ్యం లేకుండా పోయింది.ఇక.. రాజ్యసభలో నలుగురు గులాబీ ఎంపీలు ఉన్నారు. ఆ నలుగురు సైతం మరికొద్ది రోజుల్లో వేరే పార్టీలోకి వెళ్లి పోవటం ఖాయమంటున్నారు. ఇప్పటికే రాష్ట్రంలో తమ ఎమ్మెల్యేల్ని ఒకరి తర్వాత ఒకరు చొప్పున హస్తగతం చేసుకుంటున్న వేళ.. రాజ్యసభ ఎంపీలను మాత్రం అధికార బీజేపీలో కలిపేసుకుంటుందని చెబుతున్నారు. 2019 ఎన్నికల తర్వాత ఏ రీతిలో అయితే.. రాజ్యసభలో టీడీపీ ఎంపీలు బీజేపీలో విలీనం అయిపోయారో.. ఇప్పుడు అలాంటి సీన్ కు రంగం సిద్ధమైందని తెలుస్తోంది. మరోవైపు తెలంగాణ అసెంబ్లీలోనూ బీఆర్ఎస్ ను అధికార కాంగ్రెస్ లో విలీనం చేసుకునే ప్రయత్నాలు జోరందుకున్నాయి. అయితే అసెంబ్లీ సమావేశాలకు కాస్త ముందు కానీ లేదంటే ఈ నెలాఖరులోపు కానీ గులాబీ పార్టీని కాంగ్రెస్ లో కలిపేసుకోవటం ఖాయమంటున్నారు. ఇంచుమించు ఒకే టైంలో తగిలే ఈ భారీ షాకులు గులాబీ బాస్ కు దారుణ అనుభవాన్ని మిగులు స్తాయని చెబుతున్నారు. ఉద్యమ కాలంలోనూ ఎదురుకాని దెబ్బలు...పదేళ్లు తిరుగులేని రీతిలో పాలన చేసిన తర్వాత తగలటమే అసలు సిసలు అవమానంగా అభివర్ణిస్తున్నారు. మొత్తంగా కేసీఆర్ కు ఎవరో షాకులు ఇవ్వట్లేదని..కాలమే ఇస్తుందన్న మాట పలువురి నోటి నుంచి వస్తోంది.

## కొత్త ఛానెల్ ప్రారంభిస్తా.. ఎంపీ విజయసాయి రెడ్డి సంచలన ప్రకటన!

మొదటి పేజి తరువాయి

దీనిపై ప్రెస్ మీట్ ఓ రేంజ్‌లో ఫైర్ అయిన ఆయన.. చివరకు కొత్త ఛానెల్ పెట్టేందుకు రెడీ అవుతున్నారు. ఇది ఇప్పుడు తీసుకున్న నిర్ణయం కాదు. ఎప్పుడో తీసుకున్నారు. అప్పట్లో జగన్ బ్రేక్ వెయ్యడంతో, వెనక్కి తగ్గారు. ఇప్పుడు తగ్గేదే లేదు అంటున్నారు. అందువల్ల త్వరలోనే ఓ కొత్త వార్తా ఛానెల్ రాబోతోంది అని మనం అనుకోవచ్చు. మరి ఆయన ప్రెస్‌మీట్‌లో ఇంకా ఏం చెప్పారో చూద్దాం. "నేను లేని సమయంలో నా ఇంటికి వచ్చి ఎవరో బెదిరించారు. తాటాకు చప్పుళ్లకు భయపడే వ్యక్తి విజయసాయి రెడ్డి కాదు. ఏ ప్రభుత్వం అధికారంలో ఉన్నా భయపడే వ్యక్తిని కాను. నా పేరు ప్రతిష్టలను దెబ్బతీసేందుకు ప్రయత్నిస్తున్నారు. మళ్ళీ 5 ఏళ్ల తర్వాత వైఎస్ఆర్సీపీ అధికారంలోకి వస్తుంది. మధ్యంతర ఎన్నికలు వచ్చినా వైఎస్ఆర్సీపీ ప్రభుత్వం అధికారంలోకి వస్తుంది. ఎవరైతే ఇప్పుడు తొక ఆడిస్తున్నారో త్వరలోనే వాటిని కత్తిరిస్తా. వైసీపీకి సహకరించిన వారిని ఇబ్బందులు పెడుతున్నారు. వైసీపీకి మద్దతిచ్చిన కుటుంబాలు గ్రామాలు వదిలిపెట్టి పోతున్నాయి. నెలరోజుల పాలనను ప్రజలు గమనిస్తున్నారు" అని విజయసాయి రెడ్డి ప్రెస్‌మీట్‌లో అన్నారు. "వైసీపీ నేతలపై బురదజల్లుతున్నారు. చివరికి మా పార్టీ వాళ్ళు కూడా టీడీపీ వాళ్ళతో కుమ్మక్కై నాపై అనేక ఆరోపణలు చేశారు. నా వ్యక్తిత్వం ఏంటి అన్న విషయం నాకు తెలుసు. రామోజీ రావు లాంటి వ్యక్తులను సైతం ఎదురించాను. సోషల్ మీడియాలో కొన్ని గ్రూప్స్ క్రియేట్ చేసి నాపై అనేక ఆరోపణలు చేస్తున్నారు. వారిని వదిలిపెట్టను. చట్టరీత్యా చర్యలు తీసుకుంటాను" అని ఎంపీ హెచ్చరించారు. "త్వరలోనే నేను కొత్త ఛానెల్ ప్రారంభిస్తున్నా. గతంలో మా అధ్యక్షులు నిర్ణయం మేరకు ఛానెల్ ప్రారంభాన్ని వెన్నక్కి తీసుకున్నా. ఇప్పుడు ఎవ్వరు చెప్పినా తగ్గేది లేదు. కుల ఛానెల్స్, కుల పత్రికలను ఎండగడతాను. కులాలకు మతాలకు అతీతంగా ఈ ఛానెల్ ఉంటుంది. ఒక పార్టీకి మాత్రమే పనిచేయడం కాకుండా న్యూట్రల్‌గా ఉంటుంది" అని విజయసాయి రెడ్డి అన్నారు.

శాంతి విషయంలో..: : "పథకం ప్రకారమే నాపై కుట్ర జరుగుతోంది. సహాయం కోసం అధికారి శాంతి నన్ను కలిసినంత మాత్రాన అక్రమ సంబంధం అంటగడతారా? నిజనిజాలు తెలుసుకోకుండా కొంతమంది జర్నలిస్టులు నాపై వార్తలు రాస్తున్నారు. మా పార్టీకి చెందిన కొంతమంది నాపై తప్పుడు ప్రచారం చేస్తున్నారు" అంటూ.. విజయవాడ దేవాదాయ శాఖ అసిస్టెంట్ కమిషనర్ శాంతి ఇష్యూపై విజయసాయి రెడ్డి మాట్లాడారు. "మహిళకు ద్రోహం చేశానని దుష్ప్రచారం చేస్తున్నారు. నా పేరు, ప్రతిష్ఠను దెబ్బతీయాలని చూస్తున్నారు. దుష్ప్రచారం చేస్తున్నవారు ఎంతటివారైనా వదిలిపెట్టం. దుష్ప్రచారం చేస్తున్నవారు మా పార్టీవాళ్లైనా వదలను. చట్టపరంగా ముందుకువెళతాం. మహిళా కమిషన్ సహా అన్ని కమిషన్లకూ ఫిర్యాదు చేస్తాం. ఎవ్వరినీ వదిలే ప్రసక్తే లేదు" అని విజయసాయిరెడ్డి తెలిపారు.

## రాజ్యసభలో తగ్గిన బీజేపీ సంఖ్యాబలం..మెజారిటీకి 12 సీట్ల దూరంలో ఎన్డీయే

మొదటి పేజి తరువాయి

ఎంపీలు రాకేశ్ సిన్హా, రామ్ షకల్, సోనాల్ మాన్‌సింగ్, మహేశ్ జెత్మలానీల పదవీకాలం శనివారంతో పూర్తయింది. దీంతో ఎగువ సభలో బీజేపీ సంఖ్యా బలం 86కి తగ్గింది. ఫలితంగా ఎన్డీయే మెజారిటీ కూడా తగ్గిపోయింది. రాజ్యసభలో మొత్తం 245 స్థానాలు ఉండగా 20 ఖాళీలు ఉన్నాయి. దీంతో సభలో ప్రస్తుతం మేజిక్ ఫిగర్ 113 కంటే తక్కువగా ఎన్డీయే సంఖ్యాబలం 101గా ఉంది. మెజారిటీకి ఎన్డీయే కూటమికి ఇంకా 12 మంది సభ్యులు అవసరం అవుతారు. కాంగ్రెస్ నేతృత్వంలోని ఇండియా కూటమి వద్ద మొత్తం 87 మంది రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. పార్టీల వారీగా చూస్తే కాంగ్రెస్ పార్టీకి 26 మంది, తృణమూల్ కాంగ్రెస్‌కు 13 మంది, ఆమ్ ఆద్మీ పార్టీ, డీఎంకే పార్టీలకు చెరో 10 మంది చొప్పున రాజ్యసభ ఎంపీలు ఉన్నారు. ఇక ఎన్డీయే, ఇండియా కూటములలో లేని బీఆర్ఎస్ పార్టీకి నలుగురు ఎంపీలు ఉన్నారు. పలువురు స్వతంత్ర రాజ్యసభ ఎంపీలు కూడా ఉన్నారు.

### బిల్లుల ఆమోదానికి ఇతర పార్టీలే దిక్కు!

ఏదైనా బిల్లు చట్టంగా మారాలంటే లోక్‌సభతో పాటు రాజ్యసభలోనూ ఆమోదం పొందాల్సి ఉంటుంది. అయితే బిల్లుల ఆమోదం పొందేందుకు ఎన్డీయే కూటమికి రాజ్యసభలో తగినంత సంఖ్యాబలం లేదు. దీంతో ఇతర పార్టీలపై ఎన్డీయే కూటమి ఆధారపడాల్సిన పరిస్థితి నెలకొంది. గత దఫా ప్రభుత్వం మాదిరిగా ముమ్మందు కూడా బిల్లుల విషయంలో అన్నాడీఎంకే, వైఎస్సార్‌సీపీ పార్టీల మద్దతను ఎన్డీయే పొందాల్సి ఉంటుందని రాజకీయ



పరిశీలకులు చెబుతున్నారు.

### వైసీపీ, అన్నాడీఎంకే మద్దతు కీలకం?

మే నెలలో జరిగిన సార్వత్రిక ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీ పెద్దగా లోక్‌సభ స్థానాలను గెలవలేకపోయినప్పటికీ ఆ పార్టీ వద్ద 11 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నారు. దీంతో అసెంబ్లీ ఎన్నికల్లో టీడీపీ-జనసేనతో కలిసి బీజేపీ పోటీ చేసినప్పటికీ.. రాజ్యసభలో బిల్లుల ఆమోదం కోసం వైసీపీని ఆశ్రయించాల్సి రావొచ్చని రాజకీయ పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. ఇక తమిళనాడు పార్టీ అయిన అన్నాడీఎంకే వద్ద నలుగురు రాజ్యసభ సభ్యులు ఉన్నారు. ఇక ఒడిశా మాజీ సీఎం నవీన్ పట్నాయక్ సారధ్యంలోని బీజేడీ వద్ద 9 మంది రాజ్యసభ సభ్యులు ఉన్నాయి. అయితే ఈసారి ఆ పార్టీ బీజేపీకి మద్దతు ఇస్తుందా? లేదా? అనేది ఆసక్తికరంగా మారింది. ఎందుకంటే రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికల్లో బీజేపీ చేతిలోనే ఆ పార్టీ ఓటమి పాలైంది. కాబట్టి మద్దతు ఇవ్వడం అనుమానమేనని విశ్లేషణలు వినిపిస్తున్నాయి. ఇదిలావుంచితే రాజ్యసభలో ఖాళీగా ఉన్న 20 స్థానాలకు ఈ ఏడాదే ఎన్నికలు జరిగే అవకాశం ఉంది. ఇందులో 9 సీట్ల వరకు ఎన్డీయే కూటమి పార్టీలు గెలిచేందుకు అవకాశాలు ఉన్నాయి.

## ఏపీలో నిరుద్యోగులకు కొత్త పథకం!!

మొదటి పేజి తరువాయి

ఈ పథకం కింద, అర్హత ఉన్న నిరుద్యోగ యువతకు నిరుద్యోగ భృతి ఇవ్వనున్నారని, దీని ప్రకారం ప్రతీ నిరుద్యోగికి 3 వేల రూపాయలు నిరుద్యోగ భృతి ఇవ్వబడుతుందన్న వార్తలు ఇప్పుడు హల్చల్ చేస్తున్నాయి.

ఏపీలో నిరుద్యోగ భృతి... అభ్యర్థుల అర్హతలు : అయితే ఈ పథకం పొందాలంటే అర్హతలు ఏంటి? ఎలా అప్లై చేసుకోవాలి అనేది కూడా ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. యువనేస్తం పథకంలో నిరుద్యోగ భృతి పొందాలంటే వయస్సు 22 నుండి 35 సంవత్సరాల మధ్య ఉండాలి. కనీసం ఇంటర్ మీడియట్ లేదా డిప్లొమా లేదా ఎవరైనా గుర్తింపు పొందిన విశ్వవిద్యాలయం నుండి డిగ్రీ విద్యార్హతగా ఉండాలి. ఏపీ పౌరుడై ఉండాలి.

అలా అయితే నిరుద్యోగ భృతి రాదు : నిరుద్యోగ భృతి కావాలనుకునే అభ్యర్థికి ఇతర మార్గాల్లో నెలకు రూ. 10,000కన్నా తక్కువ ఆదాయం ఉండాలి. అభ్యర్థి కుటుంబం పట్టణ ప్రాంతంలో 1500చదరపు అడుగుల స్థలం లేదా గ్రామీణ ప్రాంతంలో 5ఎకరాల కంటే తక్కువ వ్యవసాయ భూమి కలిగి ఉండాలి.అంతేకాదు అభ్యర్థి లేదా కుటుంబ సభ్యులు ప్రభుత్వ ఉద్యోగం లేదా పెన్షన్ పొందేవారై ఉండరాదు. అభ్యర్థి మరే ఇతర ప్రభుత్వ నిరుద్యోగ భృతి పథకం నుండి లబ్ధి పొందకుండా ఉండాలి.

అర్హులు వీరే : ఆధార్ కార్డు, ఎడ్యుకేషన్ సర్టిఫికెట్స్, అడ్రస్ ప్రూఫ్, బ్యాంకు ఖాతా వివరాలు, దారిద్ర్య రేఖకు దిగువున ఉన్నామని తెలియజేసే కుటుంబ ఆదాయం సమాచారం, రేషన్ కార్డుతదితర పత్రాలతో ఆన్‌లైన్ రిజిస్ట్రేషన్ ప్రాసెస్ లో అప్లై చెయ్యాలి. [AP Yuva Nestham] (https://yuvanestham.ap.gov.in/) వెబ్‌సైట్ లోకి వెళ్లి అందులో ఉండే నమోదు ఫారం భర్తీ చెయ్యాలి. అవసరమైన డాక్యుమెంట్స్ ను అప్లోడ్ చేసి సబ్మిట్ చెయ్యాలి.

ఆన్ లైన్, ఆఫ్ లైన్ లో దరఖాస్తు : అప్లై చేసుకున్న తర్వాత రిప్లైగా వచ్చిన రిసిప్ట్, అప్లికేషన్ ఐడీ జాగ్రత్తగా ఉంచుకోవాలి. దీనికోసం గ్రామ, వార్డు సచివాలయాలలో ఆఫ్ లైన్ ప్రాసెస్ కూడా అందుబాటులో ఉంచింది ఏపీ ప్రభుత్వం. ఆన్ లైన్, ఆఫ్ లైన్ డాక్యుమెంట్స్ ను అధికారులు వెరిఫై చేసి, వెరిఫికేషన్ విజయవంతమైన తర్వాత, ప్రతీ నెల మీ బ్యాంక్ ఖాతాలో భృతి జమ చేస్తారు.

సోషల్ మీడియా ప్రచారం.. ప్రకటన చెయ్యని టీడీపీ కూటమి సర్కార్

ఏవైనా సమస్యలు లేదా సందేహాలు ఉన్నప్పుడు, మీ అప్లికేషన్ రిజెక్ట్ అయినా, ప్రభుత్వం అందించిన హెల్ప్‌లైన్ నంబర్ లేదా సపోర్ట్ ఈమెయిల్ ద్వారా సంప్రదించవచ్చు. అప్లికేషన్ రిజెక్ట్ అయితే, అప్లికెంట్ అందించిన డాక్యుమెంట్స్ మరియు సమాచారాన్ని పునః సమీక్షించవచ్చు. అయితే ఇదంతా సోషల్ మీడియాలో వైరల్ అవుతున్న పథకం వివరాలు. దీనిపై ఏపీ ప్రభుత్వం ఇంతవరకు ఎలాంటి ఉత్తర్వులు ఇవ్వలేదు. ప్రకటన చెయ్యలేదు. యువనేస్తం వెబ్ సైట్ కూడా ప్రారంభించలేదు. అయితే ఇది నిజమైతే బాగుండు అని నిరుద్యోగులు ఎదురుచూస్తున్నారు.

## ప్రపంచ పర్యావరణాన్ని కాపాడడం మనందరి బాధ్యత

### ప్రపంచ పర్యావరణ సంస్థ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర, జాతీయ ప్రధాన కార్యదర్శి కె.నిఖిల్ సాయి.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని పాల్వంచ మండలం హిల్ వ్యూ రిసార్ట్స్ నందు ప్రపంచ పర్యావరణ సంస్థ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సమావేశం జరిగింది, ఈ కార్యక్రమానికి డబ్ల్యూ ఈ ఓ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బరిగెల భూపేష్, రాష్ట్ర కార్యదర్శి ముత్యాల క్రాంతి నాయుడు అధ్యక్షత వహించగా ముఖ్య అతిథులుగా డబ్ల్యూ ఈ ఓ జాతీయ అధ్యక్షుడు డాక్టర్ సిహెచ్ భద్ర, ప్రధాన కార్యదర్శి కె నిఖిల్ సాయి, కోశాధికారి, భారత ప్రభుత్వ ఎఫ్ సి ఐ బోర్డు మెంబర్ రిజ్వాన్ మహమ్మద్ పాల్గొన్నారు. అనంతరం వారు మాట్లాడుతూ ప్రపంచ పర్యావరణాన్ని కాపాడటం మనందరి బాధ్యత అని అదేవిధంగా ప్రకృతిని మనం ప్రేమిస్తే తిరిగి ప్రేమిస్తుందని, కానీ కొంతమంది స్వార్థపరులు ప్రకృతిని ధ్వంసం చేస్తుంటే ఆ ప్రకృతి తిరిగి ప్రకృతి వైపరీత్యాలు సృష్టిస్తుందన్నారు, అందుకే ప్రతి ఒక్కరం "సేవ్ నేచర్ సేవ్ ఫ్యూచర్ "అనే నినాదంతో ముందుకు వెళ్లాలన్నారు.రాష్ట్ర కార్యవర్గం అనంతరం నూతన కమిటీ సభ్యులను ఎన్నుకోవడం జరిగింది. కొత్తగూడెం పట్టణ అధ్యక్షుడిగా పూదారి శ్యామ్ కుమార్, పాల్వంచ పట్టణ అధ్యక్షురాలిగా బోగిని శ్వేత శ్రీ నాయుడు, కొత్తగూడెం పట్టణ ఉపాధ్యక్షుడిగా అల్లూరి నాగరాజు ను నియమించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రపంచ పర్యావరణ సంస్థ జిల్లా నాయకులు కొట్టి నవీన్ కుమార్, ఉపేందర్ ,శివ, రాజు, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## పిల్లల వీక్షణ కోసం తల్లిదండ్రుల నిరీక్షణ

### రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా.




భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి (గౌతమ్ న్యూస్): భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రం రామవరం లోని గిరిజన గురుకుల బాలికల సంక్షేమ పాఠశాలకు విచ్చేసే తల్లిదండ్రులకు ఎండైనా వానైనా గేటు బయట నిలుచొని ఎదురు చూడాల్సిన పరిస్థితులు నెలకొని ఉన్నాయి. బాలికల పాఠశాల అయినందువల్ల అనుమతులు లేకుండా ఇతరులను ప్రవేశము ఉండదు ఇది మంచి నిర్ణయమే కానీ దూరం ప్రాంతాల నుండి తమ పిల్లలను పలకరింపు కొరకై విచ్చేస్తున్న తల్లిదండ్రులకు చాలా కష్టంగా మారింది దీనికి కారణం తల్లిదండ్రుల కొరకు విశ్రాంతి భావన లేక పోవడం వల్ల వారికి ఇలాంటి ఇబ్బందులు ఎదురవుతున్నాయి. గేటు ముందు గల కాళీ స్థలంలో విశ్రాంతి భవనం నిర్మిస్తే తల్లిదండ్రులకు సౌకర్యంగా ఉంటుంది ఆడపిల్లలు ఉన్న బడి కాబట్టి తల్లులు ఎక్కువ శాతం విచ్చేస్తారు స్త్రీల సమస్యలు అనేకం కాబట్టి వారిని దృష్టిలో పెట్టుకొని త్వరితగతిన వారి కొరకు ప్రభుత్వ ఉన్నత అధికారులు చొరవ తీసుకొని త్వరితగతిన విశ్రాంతి భవనం నిర్మించాలని రామవరం పరిరక్షణ కమిటీ అధ్యక్షుడు మహమ్మద్ ముస్తఫా విజ్ఞప్తి చేశారు.

## సింగరేణి జిఎం దామోదర్ పుట్టిన రోజు సందర్భంగా బొట్టు సింధూరం మొక్కను బహుకరించిన

### ప్రకృతి హత్య దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): కొత్తగూడెం : ప్రకృతి హరిత దీక్షలో భాగంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కేంద్రంలోని సింగరేణి కార్పొరేట్ సెంట్రల్ వర్క్ షాప్ జనరల్ మేనేజర్ దామోదర్ 59 వ పుట్టినరోజు సందర్భంగా బొట్టు సిందూరం మొక్క తో శుభాకాంక్షలు తెలిపి ప్రకృతి హరిత దీక్ష అధ్యక్షుడు మొక్కల రాజశేఖర్. ఈ కార్యక్రమంలో ఇంజనీర్లు భాస్కర్ రెడ్డి, నారాయణ, వెంకటరాజు, యాదగిరి మరియు సూపర్వైజర్స్ తాటిపాముల. రమణ, ధారా రమేష్, ప్రసాద్, రామ శంకర్, శ్రీనివాస్ రెడ్డి, మరియు ఉద్యోగులు డిఎల్ఆర్ కార్మికులు ఈ యొక్క వేడుకలో పాల్గొనీ జిఎం కి పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు.

## పులవర్తి వారి పుష్పాలంకరణ వేడుకలో శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య





నందిగామ (గౌతమ్ న్యూస్): నందిగామ టౌన్ శ్రీ అయ్యప్ప స్వామి దేవస్థానము నందు సోమవారం నాడు మధ్యాహ్నం పులవర్తి వెంకట్రావు కుమార్తె పుష్పాలంకరణ వేడుకకు హాజరైన శాసనసభ్యులు శ్రీమతి తంగిరాల సౌమ్య ఈ మేరకు చిరంజీవి తనూహ్య ను వారి కుటుంబసభ్యులతో కలిసి అక్షింతలు వేసి ఆశీర్వదించారు.ఈ కార్యక్రమంలో ఎన్డీఏ నేతలు పాల్గొన్నారు.

## బయ్యారం చెరువులో నీరు 16.5 అడుగులకు చేరి మత్తడి



బయ్యారం(గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ జిల్లా,బయ్యారంః మండలంలోని కాకతీయులు నాటి ఉమ్మడి ఖమ్మం జిల్లాలో పాలేరు వైరా తరువాత అంత ప్రాముఖ్యతను చాటుతున్న బయ్యారం పెద్ద చెరువు ప్రస్తుతం మహబూబాబాద్ జిల్లాలో అతి పెద్ద చెరువు బయ్యారం చెరువులో ఏజేన్సీ లో ఎగువ న ఆదివారం వచ్చిన వర్షాల కు వరద నీరు చేరి పూర్తిస్థాయి నీటిమట్టం 16.5 అడుగులకు నీరు చేరి సోమవారం అలుగు (మత్తడి) పారింది.గత వారం పది రోజులు గా బయ్యారం పెద్ద చెరువు ప్రధాన కాలువ లు పూడిక తీత ,గండ్ల పనులను ఇల్లందు శాసన సభ్యులు కోరం కనకయ్య చొరవతో నిదులు సుమారు గా 25 లక్షల రూపాయలు మంజూరి చేసి ఇరిగేషన్ అధికారులు సహకారం తో పనులు కొనసాగుతున్నాయి. చెరువు కింద ఈ ఖరీఫ్ పంట కాలంలో సుమారు గా 15 వేల



ఎకరాలు వరి సాగుకు కానున్నది.దీనితో మండలంలో సాగు రైతులు తమ వ్యవసాయ పనులలో నిమగ్నమైనారు.చెరువు మత్తడితో,రైతులు ,రైతుకూలీలు ఆనందం వ్యక్తం చేస్తున్నారు

# ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలి

### నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాల ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య



నందిగామ (గౌతమ్ న్యూస్): వర్షపు నీటి సంరక్షణ, భూగర్భ జలాల పెంపును ప్రతీ ఒక్కరు సామాజిక బాధ్యతగా గుర్తించాలని నందిగామ నియోజకవర్గ ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య స్పష్టం చేసారు. సోమవారం నందిగామ కాకానీ నగర్ కార్యాలయంలో "ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వండి భావితరాలకు నీరు అందించండి"



అను నినాదంతో ఎన్టీఆర్ జిల్లా పర్యావరణ పరిరక్షణ సమితి ముద్రించిన కరపత్రాలను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, వర్షపు నీటిని ఒడిసిపట్టేందుకు నందిగామ పట్టణంలో ఇంకుడు గుంతలను ఉద్యమస్ఫూర్తితో ఏర్పాటు చేయాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. ప్రతి ఇళ్లు, అపార్ట్ మెంట్స్, కార్యాలయాలు, పరిశ్రమ ఆవరణలో వీటిని ఏర్పాటు చేయాలని సూచించారు. లేని పక్షంలో తదనుగుణంగా శాఖపరమైన చర్యలుంటాయని సూచించారు. సొంత ఇల్లు ఉన్నప్పటికీ కేవలం కాలకృత్యాలు తీర్చుకోవడానికి మరియు స్నానం చేయడం కోసం ఇతర ప్రాంతాల్లో అద్దెకి తీసుకోవాల్సిన పరిస్థితి వచ్చిందని, ఇటువంటి పరిస్తుతులలో ఇంకుడు గుంత ఇంట్లో ఉండవలసిన అవసరం ఎంతో ఉందని, దీనికి అయ్యే ఖర్చు చాలా తక్కువని, నో వాటర్ నో ఫ్యూచర్ వాటర్ లేకుండా మనిషి గంట కూడా గడపలేడని, మన కోసం మన పిల్లల కోసం వాటర్ ఏర్పాటు చేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని ఎన్టీఆర్ అమరావతి పరిరక్షణ సమితి అధ్యక్షులు రామిరెడ్డి శ్రీధర్ అన్నారు. అమరావతి పరిరక్షణ సమితి ఆధ్వర్యంలో ముద్రించిన పదివేల కరపత్రాలను అందరికీ అందజేసారు. ప్రతి ఇంటికీ వీటిని సిబ్బందితో అందజేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ హేమామాలినీ, ఎఈ శ్రీనివాస్, కాకతీయ అపోలో సంస్థల అధినేత కాపా రవీంద్రనాథ్, ఆసరా ఫౌండేషన్ అధినేత వాసిరెడ్డి వంశీ, పట్టణ టీడీపీ కౌన్సిలర్లు, పార్టీ నాయకులు, స్వచ్ఛంధ సంస్థ ప్రతినిధిలు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణి కార్యక్రమంలో వచ్చిన దరఖాస్తుల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలి

### స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విద్యాచందన ఆదేశించారు.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(గౌతమ్ న్యూస్): సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో కలెక్టరేట్ పరిపాలన అధికారి గన్యాతో కలిసి అన్ని శాఖల అధికారులతో ప్రజావాణి నిర్వహించి, జిల్లాలో వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల సమస్యల పరిష్కారానికి సంబంధిత అధికారులకు ఎండార్స్ చేశారు. ఈ సందర్భంగా ఆమె దరఖాస్తు చేసిన అభ్యర్థులను వివరాలు అడిగి తెలుసుకుని పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.

### ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులు కొన్ని :

పాయం పోతురాజు తండ్రి ముత్యాలు( లేటు) దురదపాడు గ్రామం అశ్వారావుపేట మండలంలోని 2.18 గుంటల భూమి తనకు వారసత్వంలో వచ్చిందని అట్టి భూమిలో తాము తాతల కాలం నుండి వ్యవసాయం చేసుకుంటున్నామని, తమ భూమి ఆన్లైన్ రికార్డుల్లో నమోదు కాలేదని తనకు ధరణి పాస్ బుక్కులు కూడా ఇవ్వలేదని, దయతో తమ వద్ద ఉన్న భూమికి సంబంధించిన పేపర్లు పరిశీలించి ఆన్లైన్లో నమోదు మరియు పట్టాదారు పాసుపుస్తకాలు మంజూరు చేయగలరని కోరిన దరఖాస్తును %జ%2 ధరణి సెక్షన్ వారికి పంపనైనది. కొసగాని శంకర్ తండ్రి రంగయ్య 104 డ్రైవర్ కామేపల్లి గ్రామం మరియు మండలం తాను 16 సంవత్సరాల నుండి ఎటువంటి రిమార్కులు లేకుండా విధులు నిర్వహిస్తున్నానని, 2022లో 1. 80 కోట్ల బడ్జెట్ ఉంచుకొని జీతం వేయనందుకు అప్పటి ఉన్నత అధికారులకు ఫిర్యాదు చేసినందుకు తనను అకారణంగా 2023 జనవరి ఫిబ్రవరి జీతం ఇవ్వకుండా మార్చి 4వ తారీఖున ఉద్యోగం నుండి తొలగించినారని, ఆనాడు నుండి ఈరోజు వరకు ప్రతి ఒక్క ఉన్నతాధికారికి తన సమస్యను వివరిస్తున్నానని, తాను జీవన ఉపాధి కోల్పోయి ఆకలితో అలమటిస్తున్నామని, మానవతా దృక్పథంతో తన ఉద్యోగం తిరిగి ఇప్పించ గలరని కోరిన దరఖాస్తును, జిల్లా వైద్య శాఖ అధికారికి పంపనైనది. ఎస్కే కాసింబి భర్త ఎస్కే మస్తాన్ ( లేటు ). సఫాయి బస్తి కొత్తగూడెం నివాసురాలు. తన భర్త కూలీ పని చేసి కుటుంబాన్ని పోషించే వారిని, తనకు నలుగురు కుమారులు అని, అనారోగ్యకారణం వల్ల భర్త మరియు ఇద్దరు కుమారులు మరణించినారని,తన ఇద్దరు కుమారులు కార్ డ్రైవింగ్ మరియు పెయింటింగ్ వర్క్ చేస్తూ జీవనం సాగిస్తున్నారని తన భర్త మరణాంతరం తన కొడుకు ఎస్కే మహబూబ్ తన ఆస్తులని లాక్కొని తన బాగోగు లు చూడకుండా తనకు యాచ క వృత్తి వైపు పంపారని, తన భర్త నుండి వచ్చిన ఐదు లక్షల రూపాయలు, ఇంటి స్థలము కూడా అమ్ముకున్నారని, ప్రస్తుతం ఉంటున్న ఇంటిలో నన్ను ఉండనివ్వకుండా వెళ్ళగొట్టాలని చూస్తున్నారు అని, తన బంగారు మరియు వెండి నగలను తన కోడలు ఎస్ కే బీబీ తీసుకుందని, తనను మానసికంగా శారీరకంగా హింసిస్తున్నారని, దయతో తన కొడుకుల నుండి రక్షణ కల్పించాలని కూలిన దరఖాస్తును ఆర్డీవో కొత్తగూడెంకు తగు చర్య నిమిత్తం పంపనైనది. తాళ్ళ గుమ్మూరు పంచాయతీ బూర్గంపాడు మండలం గ్రామ పెద్దలు మరియు ఒకటో వార్డు కుటుంబాలు తమ గ్రామ పరిధిలో 15 అడుగుల వెడల్పు 76 అడుగుల పొడవు గల దారిని గ్రామానికి చెందిన రాజాని నాగేశ్వరరావు ఆక్రమించుకున్నాడని, దానివల్ల గ్రామంలో 30 కుటుంబాల వారికి రాకపోకలకు ఇబ్బందిగా మారిందని, ఆ దారికి శాసనసభ్యుల నిధుల నుండి రోడ్డు మంజూరు అయిందని,అట్టి రోడ్డు వేయకుండా రాజాని నాగేశ్వరరావు అడ్డుపడుతున్నాడని, తాను ఎస్టి కులానికి చెందిన వాడినని, తమపై ఎస్సీ ఆక్ట్ కింద కేసులు నమోదు చేస్తానని బెదిరిస్తున్నాడని, తమకు న్యాయం కలిగించి గ్రామానికి అవసరమైన రోడ్డు వేసే చర్యలు చేయాలని కోరిన దరఖాస్తును సహాయ పంచాయతీ అధికారి మరియు రెవెన్యూ అధికారులను తనిఖీ చేసి తగు చర్యలు తీసుకోవాల్సిందని పంపినారు. శీలం లక్ష్మయ్య తండ్రి బుచ్చయ్య జూలూరుపాడు మండలం కొమ్ముగూడెం గ్రామం శ్రీమతి బుక్య భారతి భర్త పేరు మనీ వారి వద్ద నుండి నాలుగు గదుల ఆర్సీసీ స్లాబ్ గృహము 38 లక్షలకు కొనుగోలు చేసినానని, గ్రామస్తులు సాక్షులు ఉన్నారని, వారి సమక్షంలో భార్యాభర్తలకు డబ్బులు ఇవ్వడం జరిగిందని, రెవెన్యూ రికార్డులలో మా పేరు మార్చుకునేందుకు ఎటువంటి అభ్యంతరం లేదని తెలిపినారు. మేము గ్రామపంచాయతీ రికార్డులు ఇంటి పేరు మార్పిడికి దరఖాస్తు చేయగా మా దరఖాస్తును తిరస్కరించినారు. ఆ ఇల్లు గోడవలలో ఉందని అభ్యంతరం తెలిపారు. తమకు న్యాయం చేయగలరని కోరిన దరఖాస్తును జిల్లా పంచాయతీ అధికారికి పంపనది. షేక్ మహబూబ్ సుభాని తండ్రి అబ్దుల్ రహీం భద్రాచలం నివాసి. తాము భద్రాచలం అశోక్ నగర్ యొక్క అభివృద్ధి నిమిత్తమై జమాత్ అహలె హదీస్ అను ధార్మిక సంస్థ ద్వారా మసీదు నిర్మించామని, మసీదు రెండు అంతస్తుల నిర్మాణం పూర్తి చేసామని, ఈ మసీదు యొక్క చివర దశ కట్టుబడి లో ఉన్నదని, ఈ మసీదులో మేము ఐదు పూటల నమాజ్ చేస్తున్నామని, అశోక్ నగర్ కాలనీ వాలుసులు కాని వారు అబ్దుల్ ఖయ్యూం, సాదిక్ పాషా, అబ్దుల్ రహీం,ఎస్కే మస్తాన్,, ఎస్కే ఆసిఫ్, ఎస్కే వలి పాషా, మరియు వారి మద్దతుదారు లు మసీదు యొక్క యాజమాన్యం తమకు అప్పగించాలని తమపై దౌర్జన్యం చేస్తున్నారని తమకు న్యాయం చేయగలరని దరఖాస్తును మైనారిటీ శాఖకు పంపినది. కే మధురమ్మ భద్రాచలం గ్రామపంచాయతీ నిరుపేద గిరిజనురాలు, భద్రాచలం గ్రామపంచాయతీ పరిధిలోని ఎస్టి కోయ కులం చెందినవారు గతంలో డబుల్ బెడ్ రూమ్ ఇల్లు దరఖాస్తు చేసుకొనగా, మంజూరు అయినవని, వాటి యొక్క జాబితాను గత సంవత్సరం ఫిబ్రవరి నెలలో గ్రామసభ నిర్వహించి మా యొక్క పేదను జాబితాలో భద్రాచలం ఎమ్మార్వో గారు వివరిస్తుండగా, గ్రామ సభలో కొందరు వేరే కులాల వారు మహిళలు పురుషులు అడ్డుకున్నారు గ్రామసభ వాయిదా వేయడం జరిగింది అప్పటినుండి ఈరోజు వరకు మాకు ఎటువంటి సమాచారం ఇవ్వలేదు. ఈ విషయమై గతంలో కలెక్టర్ గారికి పలుపర్యాలు విన్నవించడం జరిగింది. నేటి వరకు న్యాయం జరగలేదు లేదు తమకు బెడ్ రూమ్ ఇల్లు ఇప్పించవలసిందిగా కోరిన దరఖాస్తులను భద్రాచలం తాసిల్దార్ కు ఎండార్స్ చేశారు. కర్ణ రవి బాలాజీ నగర్ మణుగూరు మండలం ఆధార్ సెంటర్లో నడవక చుట్టుపక్కలగా గ్రామం. గత నాలుగు నెలలుగా మణుగూరు మండలంలో మణుగూరు మండలంలో ఆధార్ సెంటర్లు పూర్తిగా నిలిచిపోయినవి. పింఛన్లు రేషన్ కార్డులు మరియు ప్రభుత్వ పథకాలు, వంటి అనేక ముఖ్య సేవలు ఆధార్ తో అనుసంధావించబడ్డాయి. బ్యాంకుల్లో ఖాతా నిర్వాహన, నూతనంగా పాఠశాల చేరే విద్యార్థులకు ఆధార్ లేక పోవడం వల్ల, పాఠశాలలో చేరే అవకాశం లేకుండా పోయింది కావున వెంటనే మణుగూరు లో ఆధార్ సెంటర్లో తిరిగి ప్రారంభించడానికి తగిన చర్యలు తీసుకోవాలని కోరిన దరఖాస్తును ఈ డి ఎం కు పంపనై నది. దేగల రాజ్యలక్ష్మి, గడ్డమీద శోభ, పరాల విజయ మణుగూరు ఓసీ నిర్వాసిత పద్మ గూడెం గ్రామస్తులు వారి భూములు ఇల్లు సింగరేణి కాలనీ కంపెనీ వారు ఓపెన్ కాస్ట్ కోసం సేకరించినారని, నేటి వరకు ఉపాధి కల్పించలేదని సింగరేణి యాజమాన్యంతో మాట్లాడి తమకు ఉపాధి కల్పించ గలరని కోరిన దరఖాస్తును సింగరేణి మేనేజర్ కు పంపనైనది.ఈ కార్యక్రమంలో అన్ని జిల్లాల అధికారులు పాల్గొన్నారు.

## సీతారామ ప్రాజెక్టు నీటిని ఏజెన్సీ మండలాలకు సాధించుకునేందుకై పోరాడుదాం

### రోళ్లపాడు,బయ్యారం బ్యాలన్సింగ్ రిజర్వాయర్ల కోసం ఉద్యమిద్దాం. మోకాళ్ళ మురళీకృష్ణ




బయ్యారం(గౌతమ్ న్యూస్): సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కోరుతూ సోమవారం బయ్యారం గడ్డం వెంకట్రామయ్య విజ్ఞాన కేంద్రం ముందు జరిగిన కార్యక్రమంలో సీపీఐ(ఎం ఎల్) న్యూడెమోక్రసీ జిల్లా నాయకులు మోకాళ్ళ మురళీకృష్ణ పాల్గొన్నారు. అనంతరం మురళీ కృష్ణ మాట్లాడుతూ నాటి ముఖ్యమంత్రి కేసీఆర్ 2016 ఫిబ్రవరి 16న శిలాఫలకం వేసి హామీ ఇచ్చిన ప్రకారం రోళ్ళపాడు రిజర్వాయర్ నిర్మాణం పనులు యుద్ధప్రాతిపదికన పూర్తిచేసి ఇల్లందు, కొత్తగూడెం,మణుగూరు, డోర్నకల్,ములుగు అసెంబ్లీ నియోజకవర్గాల పరిధిలో ఏజెన్సీ మండలాలన్నింటికీ మొట్ట మొదటగా సాగునీరు అందించేందుకు, ఆదివాసుల భూములను మూడు పంటలు పండే విధంగా సస్యశ్యామ లం చేస్తామని ఇచ్చిన




హామి అమలు కోసం ఉద్యమం చేయాల్సిన అవసరం ఉందని,ఏజెన్సీ మండలాలలకు సీతారామ ప్రాజెక్టు జలాల సాధన కోసం 16-7-2024న రెండు న్యూడెమోక్రసీల ఆధ్వర్యంలో ఇల్లందులో జరుగు సదస్సును జయప్రదం చేయాలని కోరుతూ, తన పదేళ్ల కాలంలో కేసీఆర్ ప్రభుత్వం ఈప్రాజక్టును విస్మరించిందని,బిఆర్ఎస్ ప్రభుత్వం డిజైన్ మార్చివేయడం,డీపీఆర్ లో ఉన్న రోళ్ళపాడు రిజర్వాయర్, బయ్యారం బ్యాలెన్సింగ్ రిజర్వాయర్ లను విస్మరించి నాగార్జున సాగర్ పాత ఆయకట్టు స్థిరీకరణ కోసమే సీతారామ ప్రాజెక్టును నిర్మిస్తున్నారని,ఆదివాసి మండలా లకు జరుగుతున్న అన్యాయం ఎడల ఏజెన్సీ ప్రాంత ఎమ్మెల్యేలు చోద్యం చూస్తున్నారని,బిఆర్ఎస్ ప్రభుత్వం అనుసరించిన ఆదివాసి, గిరిజన, ప్రజావ్యతిరేక విధానాల వల్లే కేసీఆర్ ప్రభుత్వాన్ని ఓడించి కాంగ్రేస్ ప్రభుత్వాన్ని అధికారంలోకి తెచ్చారని,రైతులకు కాంగ్రేసు పార్టీ ఇచ్చిన హామీని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నెరవేర్చాలని, కాంగ్రెసు పార్టీ తమ ఎన్నికల ప్రణాళికలో పేర్కొన్నట్టుగా సీతారాం ప్రాజెక్టు నీళ్లను మొట్ట మొదటగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అశ్వాపురం, మణుగూరు, పినపాక,భద్రాచలం, బూర్గంపాడు,పాల్వంచ,లక్ష్మీదేవిపల్లి,టేకులపల్లి,గుండాల,ఆళ్లపల్లి, ఇల్లందు,గార్ల,బయ్యారంతో పాటు మహబూబాబాద్ జిల్లాలోని గంగారం,కొత్తగూడెం,గార్ల,బయ్యారం తదితర ప్రాంతాలకు సాగునీరు అందించే విధంగా తక్షణమే అవసరమైన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.జిల్లాకు అన్యాయం జరుగుతున్న తీరుకు వ్యతిరేకంగా సీతారాం ప్రాజెక్టు నీళ్లను మన భూములకు అందించాలని కోరుతూ భద్రాద్రి కొత్తగూడెం, మహబూబాబాద్ జిల్లాల ఏజెన్సీ మండలాల రైతు కూలీలందరూ ఉద్యమించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈకార్య క్రమంలో పార్టీ గ్రామ నాయకులు కొదుమూరి నాగేశ్వరరావు, కోనూరి యుగందర్,పొన్నం రమేష్, వీరబోయిన ఐలయ్య, నిడికొండ మహేష్,నేతకాని రాకేష్,ఊకె శేషు, కసనబోయిన స్వామి తదితరులు పాల్గొన్నారు..

## గీతా కార్మికులను గౌరవిస్తున్న ముఖ్యమంత్రికి ధన్యవాదాలు!!

### వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం నాయకుడు శ్రీనివాస్ గౌడ్!!



నాగర్ కర్నూల్, వనపర్తి బ్యూరో(**గౌతమ్ న్యూస్**): తెలంగాణ రాష్ట్రంలో గీత కార్మికులు చెట్టు ఎక్కి ప్రాణాలను అరిచేతిలో పెట్టుకొని పనిచేస్తున్న కార్మికుల సంక్షేమం కోసం తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం కట్టుబడి పని చేస్తుందని ఇందుకు నిదర్శనమే ఇటీవల హైదరాబాద్ లష్కర్ గూడ లో గౌడ సంఘానికి కాటమయ్య సేఫ్టీ కిట్లు పంపిణీ చేసే కార్యక్రమం ఈ రాష్ట్రంలోని గౌడ కులస్తులు గీత కార్మికులు ఎప్పటికీ మర్చిపోలేని విషయం అని వనపర్తి మార్కెట్ కమిటీ చైర్మన్ గౌడ సంఘం నాయకుడు బందారు శ్రీనివాస్ గౌడ్ అన్నారు, గతంలో ఏ ప్రభుత్వం చేయని గౌడ కులస్తులకు గీత కార్మికుల కోసం తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ ఇద్దరు కూడా కులస్తులను గౌరవిస్తూ పలు మంత్రి పదవులే కాక మరియు ఇతర క్యాబినెట్ పదవులే కాకుండా కార్పొరేషన్ పదవులు కూడా ఇస్తున్నామని చెప్పడం గౌడ కులస్తులకు గర్వకారణమని, శ్రీనివాస్ గౌడ్ అన్నారు, అంతేకాకుండా రియల్ ఎస్టేట్ వల్ల ఈత చెట్లు, తాటి చెట్లు పోవడంతో గౌడ కులస్తులకు చేతి వృత్తి పని నిలిచిపోయిందని, దానికి ప్రత్యామ్నాయంగా ప్రభుత్వ భూములలో, మరియు గుట్టలలో శిఖం భూములలో ఇనాం భూముల లో వివిధ రకాల ప్రభుత్వ భూములలో ఈత చెట్లు వేయాలని ప్రభుత్వాన్ని ఆదేశించడం హర్షించదగ్గ విషయం అని, వారికి జిల్లా గౌడ సంఘం తరపున కృతజ్ఞతలు తెలుపుతున్నామని ఆయన ఈ సందర్భంగా అన్నారు, వారి చలువ వలన వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘ రెడ్డి సహకారంతో తనకు వనపర్తి మార్కెట్ యార్డ్ చైర్మన్ పదవి ఇచ్చినందుకు ప్రత్యేక ధన్యవాదాలు తెలుపుతున్నట్లు ఆయన పేర్కొన్నారు, అంతేగాక గౌడ సంఘానికి ఇంత సహాయం చేస్తున్నందుకు వారి సేవలకు మేమంతా వారికి రుణపడి ఉంటామని ఆయన హామీ ఇచ్చారు,

## సిపిఐ జిల్లా నిర్మాణ కౌన్సిల్ ను జయ ప్రదం చేయండి

### రాష్ట్ర సమితి సభ్యులు కట్టెభోయిన శ్రీవాస్



బయ్యారం(**గౌతమ్ న్యూస్**): సిపిఐ బయ్యారం మండల నిర్మాణ కౌన్సిల్ సమావేశం సోమవారం గంగరబోయిన రాజు అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రంలో సిపిఐ రాష్ట్ర సమితి సభ్యులు కట్టెబోయిన శ్రీనివాస్ ముక్యతిదిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ కేంద్ర బీజేపీ ప్రభుత్వం మతతత్వ విధానాలతో, ప్రజాస్వామ్యాన్ని అపహాస్యం చేస్తూ పాలన కొనసాగిస్తుందని, ప్రజా సమస్యలను గాలికి వదిలేసి కార్పొరేట్ శక్తులకు ఊడిగం చేస్తుందని, ప్రభుత్వ రంగ సంస్థలను ప్రైవేటుపరం చేస్తూ, దేశ సంపదను దోచుకుంటుందని,కార్మిక చట్టాలను సవరిస్తూ పెట్టుబడిదారులు కార్మికుల శ్రమను దోచే విధంగా చట్టాలను తయారు చేస్తుందని, రాష్ట్ర విభజన హామీలు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ ఏర్పాటు చేయకుండా దాట వేస్తూ,జిల్లా సమగ్ర అభివృద్ధికి, ప్రజా సమస్యల పరిష్కారానికి జిల్లా నిర్మాణ కౌన్సిల్లో భవిష్యత్ కార్యక్రమం రూపొందిస్తామని తెలిపారు. కౌన్సిల్ నిర్మాణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సీపీఐ రాష్ట్ర కార్యదర్శి, కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబ శివరావు, రాష్ట్ర కార్యదర్శివర్గ సభ్యులు తక్కెల్లపల్లి శ్రీనివాసరావు హాజరవుతారని తెలిపారు. వివిధ మండలాల కౌన్సిల్ సభ్యులు సకాలంలో హాజరై జయప్రదం చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సీపీఐ మండల కార్యదర్శి సారిక శ్రీను, మహిళా సంఘం జిల్లా అద్యక్షురాలు నాదెండ్ల పద్మ, మందనపు రాజు, బోడ కాంతి,స్వామి,తదితరులు పాల్గొన్నారు.

## 10 వ వార్డ్ లో అమ్మ మాట- అంగన్వాడి బాట

### కార్యక్రమాన్ని ప్రారంభించిన పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ.



భద్రాద్రి కొత్తగూడెం ఆర్సి(**గౌతమ్ న్యూస్**): కొత్తగూడెం (మున్సిపాలిటీ): మహిళా అభివృద్ధి -శిశు సంక్షేమ శాఖ తెలంగాణ ఆధ్వర్యంలో జరుగుతున్న అమ్మ మాట- అంగన్వాడి బాట ర్యాలీని పదో వార్డ్ కౌన్సిలర్ మునిగడప పద్మ ప్రారంభించారు. సోమవారం 10వ వార్డులో జరిగిన అంగన్వాడీల బడిబాట కార్యక్రమాన్ని ఉద్దేశించి ఆమె మాట్లాడుతూ మూడు సంవత్సరాలు దాటిన పిల్లల్ని అంగన్వాడి ప్రీ ప్రైమరీ స్కూళ్లలో చేర్పించి మానసిక ఒత్తిడి లేదు విద్యను అందించాలని కోరారు. పూర్వ పాఠశాల విద్యా కార్యక్రమాలలో భాగంగా రూపొందించిన పాఠ్య ప్రణాళిక అంశాలు ,బోధనా అంశాలు, పిల్లలకు మంచి అలవాట్లు, జ్ఞానంతో కూడిన విద్యా బోధన జరుగుతుందని అన్నారు. వీటన్నింటిని ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకి అందించడంలో ప్రోత్సహించాలని ఆమె తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. ఆటపాటలతో ఆనందంగా పిల్లలు ఇష్టపూర్వకంగా చదువులు నేర్చుకుంటారని ఆమె పేర్కొన్నారు. ఈ బడిబాట కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్స్ ఎన్ సరోజ ,డి నీలవేణి ,షహనాజ్ బేగం ఆయాలు వెంకట లక్ష్మి, కౌసల్య, మరియు చిన్నారులు తల్లులు తదితరులు పాల్గొన్నారు.

## గేట్ పరీక్షలో అల్ ఇండియా ర్యాంక్ సాధించిన విద్యార్థిని ని సన్మంచిన మంత్రి సీతక్క



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాపర్: సోమవారం ఇంచర్ లలో గేట్ పరీక్షలో ఆల్ ఇండియా 104 ర్యాంకు సాధించిన తాడ్వాయి మండలం నార్లాపూర్ గ్రామానికి చెందిన సంకే పల్లవకి రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క, జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తొ కలసి శాలువాతో సత్కరించి లాప్ టాప్ ను అందచేసి అభినందించారు .ఈ సందర్భంగా కుమారి సంకే పల్లవి మాట్లాడుతూ మంత్రి, కలెక్టర్ గార్ల తో ఈ రోజు వేదిక పై నిలబడి సన్మనించుకోవడం చాల సంతోషంగా ఉందని అన్నారు. విద్యార్థులను ఉద్దేశిస్తూ మాట్లాడుతూ విద్యార్థులు పాఠశాల దశనుంచే జీవిత ఆశయం కోసం అహర్నిశలు కృషి చేయాలని, చదువుకు ఏది ఆటంకం రాదని , తాను కూడా ప్రభుత్వ పాఠశాలలోనే విద్యను అభ్యసించి గేట్ పరీక్షలో ఆల్ ఇండియా ర్యాంక్ సాధించాలని నాన్న మరణించినప్పటికీ కుటుంబ సభ్యులప్రోత్సాహం, దాతల సహాయం తొ చదివి ర్యాంకు సాధించానని మరెన్నో విజయాలను సాధించాలని జీవిత ఆశయం పట్టుదలతో ముందుకు వెళుతున్నానని ప్రతి విద్యార్థి, విద్యార్థి దశలోనే జీవిత ఆశలను ఎంచుకోవాలని సాధనకు కృషి చేయాలని తెలిపారు.

## వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలి

### అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాపర్: వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ తెలిపారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తొ కలసి వరదలపై ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం, సంబంధిత అధికారులతొ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ వరదల సమయంలో అందరూ అప్రమత్తంగా ఉండాలని ఎన్డిఆర్ఎఫ్ బృందాలు సూచించిన జాగ్రత్తలు నియమాలు నిబంధనలు తప్పకుండా పాటించాలని సూచించారు. వరదల నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలలో బోట్స్, లైఫ్ జాకెట్స్ సిద్ధంగా చేశామని అధికారులు అందుబాటులో ఉండాలని, వైద్య సిబ్బంది పాము కాటు కు యాంటి వినం అందుబాటులో ఉంచుకోవాలని , స్థానికంగా ఉండే ఆశ వర్కర్స్ లకు వేస్ట్ మేనేజ్మెంట్ పై అవగాహన కల్పించాలనివైద్యాధికారులను ఆదేశించారు. ఈ సమావేశం లో ఎన్ డి ఆర్ ఎఫ్ బృందం ప్రతినిధి (ఐ ఎన్ ఎస్ పి) భూపెంద్ర కుమార్ మండల ప్రత్యేక అధికారులు, తహసీల్దార్లు, ఎం పి ఓ లు, ఎం పి డి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.



## మానవాళి మనుగడకు చెట్లు చాలా అవసరం.మంత్రి సీతక్క

### వన మహోత్సవం లక్ష్యాలను 100 శాతం పూర్తి చేయాలి. వన మహోత్సవంలో నాటిన ప్రతి మొక్కను సంరక్షించాలి.



ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాపర్: వనమహోత్సవంకార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా 13 లక్షల 45 వేల మొక్కలు నాటే లక్ష్యం నిర్ణయించారని, ప్రజాప్రతినిధులు, అధికారులు సమన్వయంతో ప్రజలను భాగస్వామ్యులను చేసి లక్ష్యాన్ని సాధించాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క తెలిపారు. సోమవారం ములుగు మండలం లోని ఇంచర్ల ఎర్ర గట్టమ్మ వద్ద 63 హెక్టార్ల విస్తీర్ణంలో ఉన్న గట్టమ్మ ఏకో పార్క్ లో రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ



మంత్రి దనసరి అనసూయ సీతక్క 75 వ వన మహోత్సవం కార్యక్రమములో భాగంగా జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్ పి షభరిష్, సీసీఎఫ్ ప్రభాకర్ ఐ ఎఫ్ ఎస్ లతో కలిసి మొక్కలను నాటారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన 75 వ వన మహోత్సవం కార్యక్రమంలో అందరం మన వంతుగా ప్రతి ఒక్కరూ చెట్లు నాటాలని, ప్రభుత్వ ఖాళీ స్థలాలలో అధికారులు ప్రజాప్రనిధులు కలిసి చెట్లు నాటే కార్యక్రమాలను దిగ్విజయం చేయాలని అన్నారు. వన మహోత్సవంలో విరివిరిగా మొక్కలు నాటి పూర్తిస్థాయిలో లక్ష్యాన్ని సాధించాలని అధికారులకు సూచించారు. నాటిన మొక్కలకు ట్రీ గార్డ్ ఏర్పాటు చేసి రక్షణ చర్యలు తీసుకోని మొక్కలను సంరక్షించాలని పేర్కొన్నారు. ప్రజల కోసం ఇంచర్ల గ్రామ సమీపంలోని ఎర్ర గట్టమ్మ వద్ద అర్బన్ పార్క్ ఏర్పాటు చేయడం చాలా సంతోషంగా ఉందని తెలిపారు. అడవి చాలామందికి ఆకలి తీర్చే ఆదాయ కేంద్రమని అన్నారు. సగటు మానవ జీవితం అటవీ పై ఆధారపడుతుందని , పిల్లల మనసు ఎంత స్వచ్ఛంగా ఉంటుందో అంతటి స్వచ్ఛమైన ఆహారాన్ని అటవీ నుంచి పొందవచ్చని తెలిపారు. మానవ సమాజం అటవీ ప్రాంతాలలో జీవనం కొనసాగించి నాగరికత వైపు అడుగులు వేసిందని, అడవులను కాపాడుకోవడం ద్వారా మానవాళి మనుగడను అనేక సంవత్సరాలు పెంపొందించుకోవచ్చని అన్నారు. కొన్ని దశాబ్దాల క్రితం ఈ ప్రాంతంలో ఎంత అటవీ ప్రాంతం ఉంది వాటి ద్వారా స్థానిక ప్రజలు ఎలాంటి ప్రయోజనాలు పొందారు అనే అంశాలపై అక్కడి నివసించే వృద్ధులతో వివరాలు సేకరించి కథల రూపంలో పాఠశాల విద్యార్థులకు అందిస్తే వారికి అడవుల వల్ల ఇలాంటి ప్రయోజనాలు చేకూరుతాయో సులభంగా అర్థమవుతుందని ఇలాంటి నూతన ప్రణాళికలను రూపొందించాలని అటవీ శాఖ అధికారులకు సూచించారు. " మొక్కతో - మొక్కులు చెల్లిస్తాం " అనే నూతన విధానాన్ని అమలు తీసుకురావాలని ముఖ్యంగా మేడారం ప్రాంతంలో వనదేవత దర్శనం కోసం అనేకమంది భక్తులు వస్తున్నారని కానీ అటవీ ప్రాంతంలో కొలువైన వనదేవతలుగా ప్రసిద్ధి చెందిన ఇక్కడి ప్రాంతం మాత్రం అటవీ విస్తీర్ణాన్ని కోల్పోయే ప్రమాదం ఉంది కాబట్టి ఇక్కడికి వచ్చే భక్తులతో" మొక్కతో మొక్కులు చెల్లిస్తాం అంటూ వారితో మొక్కలు నాటించే ప్రయత్నం చేయాలని తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ మా చిన్నతనంలో వన మహోత్సవం గురించి పుస్తకాలలో ప్రత్యేకంగా చదువుకున్నామని కానీ నేడు ప్రభుత్వం ఆధ్వర్యంలో జరుగుతున్న వనమోత్సవం కార్యక్రమంలో భాగస్వాములు అవడం చాలా సంతోషంగా ఉందని కలెక్టర్ తెలిపారు. ములుగు జిల్లా ఎక్కువ అటవీ విస్తీర్ణం కలిగి ఉందని, జిల్లాలో వనదేవతలు కొలువై ఉన్నారని పేర్కొన్నారు. జిల్లా లో అన్ని వసతులతో కూడిన అద్భుతమైన పార్కును రూపొందించాలని అటవీ శాఖ అధికారులను కోరారు. ముఖ్యంగా విద్యార్థులు పాఠశాల స్థాయిలోనే సామాజిక విలువలు, అడవుల వల్ల కలిగే లాభాలు, ఉపయోగాలు గురించి తెలుసుకోవాలని అన్నారు.

జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ఈ సంవత్సరంలో వేసవికాలంలో ఉష్ణోగ్రతలు గరిష్ట స్థాయిలో నమోదయాయని , ఉష్ణోగ్రతలు తగ్గించడానికి అడువుల పెంపకం ఒకటే మార్గమని ప్రతి ఒక్కరు అడవుల సంరక్షణను బాధ్యతగా తీసుకోవాలని, మొక్కలను



పెంచడంతో పాటు సంరక్షణ కూడా చూసుకోవాలని అన్నారు. సీసీఎఫ్ ప్రభాకర్ ఐ ఎఫ్ ఎస్ మాట్లాడుతూ అడవుల శాతాన్ని పెంచడమే లక్ష్యంగా వన మహోత్సవం కార్యక్రమాన్ని చేపట్టడం జరుగుతుందని అడవులను నరికిన, ఆక్రమించడానికి ప్రయత్నించిన కఠిన చర్యలు తప్పవని ప్రతి ఒక్కరూ బాధ్యతగా అడవుల సంరక్షణకు పాటుపడాలని కోరారు. అనంతరం జిల్లాలో వనమహోత్సవం సందర్భంగా నిర్వహించిన వ్యాస రచన పోటీలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు ప్రశంసాపత్రాలను, షీల్డ్ లను మంత్రి అందచేశారు. ఈ కార్యక్రమంలో ఓ ఎస్ డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డిఎఫ్.ఓ రాహుల్ కిషన్ జాదవ్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యం. మంత్రి సీతక్క

### అంగన్వాడీ లో పిల్లలను నమోదు చేయండి. పిల్లల భవిత కు పునాది వేయండి.

ఏటూరునాగారం(ములుగు)(**గౌతమ్ న్యూస్**): ములుగు జిల్లా స్టాపర్: ఒత్తిడి లేని విద్యను అందించడమే ప్రభుత్వ లక్ష్యమని, అంగన్వాడీ లో పిల్లలను నమోదు చేయంచి వారి భవిత కు పునాది వేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క పేర్కొన్నారు. సోమవారం జిల్లాలోని మహ్మద్ గౌస్ పల్లి అంగన్వాడి కేంద్రం లో తెలంగాణా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా ప్రతిష్టాత్మకంగా తీసుకువస్తున్న అమ్మ మాట - అంగన్వాడీ బాట కార్యక్రమాన్ని రాష్ట్ర పంచాయతీ రాజ్, గ్రామీణ అభివృద్ధి, స్త్రీ - శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ సీతక్క జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.తొ కలసి





ప్రారంభించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ సామాన్యుడికి విద్య అందని ద్రాక్ష లా మిగలరాదని రాష్ట్రం లో 3 సం.లు నిండిన ప్రతీ బిడ్డ పూర్వ ప్రాథమిక విద్యను అభ్యసించాలనే గొప్ప లక్ష్యం తో రాష్ట్ర ముఖ్యమంత్రి తేది.15-07-2024 నుండి 20-07-2024 వరకు రాష్ట్ర వ్యాప్తంగా నిర్వహించనున్న అమ్మ మాట - అగన్వాడి బాట "" అంగన్వాడి లో పిల్లలను నమోదు చేయండి వారి భవితకు పునాది వేయండి"""" అనే ముందుమాటతో కార్యక్రమాన్ని ప్రారంభించడం జరుగుతుందని తెలిపారు. పిల్లలకు తొలి ఒడి అమ్మ అయితే మలిఒడి అంగన్వాడీ కేంద్రాలేనని ఆన్నారు. పేద పిల్లలకు పౌష్టికాహారం, విద్య, భద్రత అందేలా చూడాలన్నారు. అమ్మ స్థానంలో ఉన్న అంగన్వాడీ సిబ్బంది, పిల్లలకు అమ్మ ప్రేమను పంచేలా చూడాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో ప్రభుత్వం నూతన విధానాన్ని అమలులోకి తీసుకువచ్చిందని అందులో భాగంగానే అంగన్వాడీలోని పిల్లలకు పౌష్టిక ఆహారం అందించడంతోపాటు విద్యను కూడా అందించాలని ఉద్దేశంతో ఇంగ్లీష్ మీడియం నర్సరీ విద్యను అందించడం జరుగుతుందని పేర్కొన్నారు. పుట్టిన ప్రతి బిడ్డకు "తొలి గురువు అమ్మ ఒడి - మలి గురువ్వు అంగన్వాడి" అని అన్నారు. గతం లో ఎప్పుడు లేనటువంటి విధంగా అంగన్వాడీ పిల్లలకు ఏకరూప దుస్తులను ప్రభుత్వం అందిస్తుందని , ఆట వస్తువులు , పౌష్టిక ఆహారం అందిస్తున్నామని ప్రతి బిడ్డ తల్లి తమ బిడ్డలను అంగన్వాడి కేంద్రాలకు పంపించాలని అక్కడ మంచి ఆహారం మంచి బడి అన్ని వసతులు ఉన్నాయని చెప్పాలని అన్నారు. చదువంటే బరువులు మోసే యంత్రం లా పిల్లలను మార్చడం కాదని, బాధ్యత కల్గిన పౌరులుగా ఎదిగేలా వారిని తీర్చిదిద్దడమని అన్నారు. నేటి సమాజంలో చదువుల పేరు మీద పిల్లలపై ఎన్నో విధాలుగా ఒత్తిడి పెరుగుతుందని, దాని కారణం గా వారు ఎన్నో ప్రమాదకరమైన పరిస్థితులను ఎదుర్కోవాల్సి వస్తుందని అన్నారు. ఇలాంటి ఇబ్బందులకు దూరంగా పిల్లకు ఆహ్లాదకరం గా ఆట పాటలతో కూడిన పూర్వ ప్రాథమిక విద్యను అందించడం కోసమే ఈ కార్యక్రమాన్ని చేపట్టినట్లు వివరించారు. తల్లి ఒడిలో నుండి అంగన్వాడీ బడి లోకి వస్తున్న పిల్లలందరికీ అదే తల్లి ప్రేమతో వారికి సరైన విద్యా బుద్ధులు నేర్పేలా అంగన్వాడీ టీచర్లకు ముందస్తు శిక్షణ ఇవ్వడం జరిగిందని, నేటి నుండి రాష్ట్రం లోని అంగన్వాడీ కేంద్రాలన్నీ ప్రీ స్కూల్స్ గా పని చేస్తాయని, ఈ ప్రీ స్కూల్స్ లలో పిల్లలకు ఎలాంటి మానసిక ఒత్తిడి లేని ఆట పాటలతో కూడిన విద్యాభ్యాసం మరియు నాణ్యమైన పౌష్టికాహారం అందించడం జరుగుతుందని, తద్వారా పిల్లలు శారీరకంగా, మానసికంగా ఎలాంటి ఒత్తిడి లేకుండా ఆరోగ్యంగా, బాధ్యతాయుతంగా ఎదుగుతారని ఆశా భావం వ్యక్తం చేశారు. ఈ అమ్మ మాట అంగన్వాడీ బాట కార్యక్రమం లో భాగంగా డ్వాక్రా మహిళలతో, గ్రామం లోని తల్లి తండ్రులతో సమావేశమై అంగన్వాడీ కేంద్రాల్లో అందిస్తున్న ప్రీ స్కూల్ సేవల గురించి వివరించడం జరుగుతుందని, తరువాత అంగన్వాడీ కేంద్రం పరిసరాలను పరిశుభ్రం చేసే కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని వివరించారు. ఈ సందర్భంగా తల్లితండ్రులు 3 నుండి 5 సం.లోపు వయస్సున్న తమ పిల్లలను అంగన్వాడీ కేంద్రం లో చేర్పించి వారు పూర్వ ప్రాథమిక విద్యను పొందేలా చూడాలని రాష్ట్రంలోని తల్లి తండ్రులకు పిలుపునిచ్చారు. అంగన్వాడీ నాణ్యమైన సరుకులు పొందడం మన హక్కు కావున లబ్ధిదారులు తీసుకుంటున్న సరుకుల్లో ఏమైనా నాణ్యత లోపిస్తే వెంటనే వెనక్కు ఇచ్చి నాణ్యమైన సరుకులను మాత్రమే పొందాలని, వాటినే లబ్ధిదారులకు అందించాలని సూచించారు. ప్రభుత్వం తొందరలోనే అర్హులైన వారికి కొత్త రేషన్ కార్డులు , 5 లక్షల రూపాయల తో నూతన గృహాలను నిర్మించడానికి కావాల్సిన ప్రణాళికలు సిద్ధం చేస్తుందని, ప్రతి నియోజక వర్గానికి ప్రభుత్వం 3,000 గృహాలను మంజూరు చేస్తుందని , రైతు భరోసా పై అభిప్రాయాలను సేకరించి విధివిధానాలు రూపొందిస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం అంగన్వాడీ కేంద్రం లో కొత్తగా ప్రీస్కూల్ (పూర్వ ప్రాథమిక విద్య) లో చేరిన చిన్నారులకు జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్, డిడబ్లుఓ తో కలిసి అక్షరాభ్యాసం మంత్రి చేయించారు. అదేవిధంగా 5 సం.లు వయస్సు నిండి ప్రాథమిక పాఠశాలకు ప్రమోట్ అయిన పిల్లలు ప్రత్యేక వస్త్రధారణలో రాగా వారికి మంత్రి సర్టిఫికెట్లు ప్రధానం చేసి "గ్రాడ్యుయేషన్ డే" నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.,ఓ ఎస్ డి మహేష్ బి గీతే, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి.శ్రీజ, డి డబ్లు ఓ స్వర్ణలత లెనినా సీడీపీవో లు కె.స్వాతి, వి. హేమలత, జి. మల్లీశ్వరి, కె. శిరీష, ఈపి ప్రేమలత, ములుగు ఎంపిడివో ,ఎంఇఓ డిసిపివో జె. ఓంకార్, ప్రీ స్కూల్ లో చేరిన పిల్లలు, సంబంధిత అధికారులు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలను ఆర్థికంగా బలోపేతం చెయ్యడమే మహిళా శక్తి పధకం ముఖ్య ఉద్దేశం

### జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్.

భద్రాద్రి కొత్తగూడెం ఆర్ సి(**గౌతమ్ న్యూస్**): సోమవారం ఐ డి ఓ సి కార్యాలయంలోని సమావేశ మందిరంలో జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి పథకంపై అవగాహన సదస్సులో భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ పాల్గొన్నారు. ఈ అవగాహన సదస్సులో అన్ని మండలాల ఎంపీడీవోలు, ఎపీఎంలు, మరియు మహిళా సంఘసభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్ సభ్యులు మరియు ఆఫీస్ బేరర్ లకు మహిళా శక్తి పథకం పై అవగాహన శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.మహిళలకు జీవనోపాధి కల్పించాలని, వారిని ఆర్థికంగా కోటీశ్వరులని చెయ్యాలి అనే ఉద్దేశంతో ప్రభుత్వం ఈ మహిళా శక్తి పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. ఈ పథకాన్ని జిల్లాల్లో విజయవంతంగా అమలుపరచాలని తెలిపారు. స్వయం సహకారక సంఘాల ద్వారా పలు రకాల పరిశ్రమలను ఏర్పాటు చేసి మహిళలు అభ్యున్నతికి ఈ పథకం తోడ్పడుతుందని ఆయన తెలిపారు. మహిళా సంఘాలు వారు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ పైన అవగాహన మరియు ధైర్యం ఉంటేనే వారు విజయం సాధిస్తారని తెలిపారు. మహిళా సంఘాలు ఏర్పాటు చేసే చిన్న పరిశ్రమలు వాటి ద్వారా తయారయ్యే వస్తువుల మార్కెట్ మరియు ప్రజల అవసరమైన వస్తువులు చేయడం ద్వారా విజయం సాధించవచ్చని సూచించారు. సంఘాలు స్థాపించే చిన్న పరిశ్రమలు పూర్తి నాణ్యత పాటిస్తూ, ఆకర్షణీయమైన ముద్ర రూపొందించుకోవాలని సూచించారు. మహిళా సంఘాలు చిన్న పరిశ్రమలైన పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, ఆ జోల పెంపకం, చేపల పెంపకం, పాడి పరిశ్రమ, కుట్టు మిషన్ కేంద్రాలు, మీసేవ కేంద్రాలు, ఆహార పదార్థాల తయారీ కేంద్రాలు మరియు డబ్బా వాలా కేంద్రాలు తదితర చిన్న పరిశ్రమలు స్థాపించడం ద్వారా మహిళలు ఆర్థికంగా అభివృద్ధి సాధించవచ్చని తెలిపారు. మహిళా



సంఘంలోని గ్రూప్ సభ్యులందరూ సమన్వయంతో కృషిచేసి అభివృద్ధి సాధించాలని తెలిపారు. సంఘాలు ఏర్పాటు చేసే ప్రతి పరిశ్రమ లో ఎంత ఆదాయం వస్తుంది అనే అంచనా వేసుకోవాలని ఆయన తెలిపారు. మహిళా సంఘాలకు ఏదైనా చిన్న పరిశ్రమల స్థాపనకు కావలసిన శిక్షణ కూడా అందిస్తామని కలెక్టర్ తెలిపారు. అన్ని మండలాల ఎంపీడీవోలు,ఏ పి ఎం లు వారి లక్ష్యాల కోసం మహిళా సంఘాలపై ఒత్తిడి తేవద్దని వారికి అవగాహన ఉన్న పరిశ్రమల ఏర్పాటుపై ప్రోత్సహించాలని సూచించారు. రానున్న సంవత్సర కాలంలో జిల్లా లక్ష్యం వ్యవసాయం,చేపల పెంపకం, పాడి పరిశ్రమ మరియు కోల్డ్ స్టోరేజ్ ప్రయోగాత్మకమైన పద్ధతుల ద్వారా అభివృద్ధి సాధించడమే లక్ష్యమని జిల్లా కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో

డిఆర్డిఓ విద్యాచందన, జడ్పీ సీఈవో చంద్రశేఖర్, జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబురావు, ఉద్యానవన శాఖ అధికారి సూర్యనారాయణ, పశుసంవర్ధక శాఖ అధికారి పురందరేశ్వర్ మరియు అన్ని మండలాల ఎంపీడీవోలు,ఏపీఎం, మహిళా సంఘ సభ్యులు, కమ్యూనిటీ కోఆర్డినేటర్లు, ఆఫీస్ బేరర్లు తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణి ఫిర్యాదులను వెంట వెంటనే పరిష్కరించాలి

## అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ



ఏటూరునాగారం(ములుగు)(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ప్రజావాణి ఫిర్యాదులను అధికారులు వెంట వెంటనే పరిష్కరించాలని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ ఆదేశించారు. ఎంతో దూరం నుంచి సమస్యలు పరిష్కారం అవుతాయని భావిస్తూ వస్తున్న బాధితులకు భరోసా కల్పించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరం లో అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు పి. శ్రీజ, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి తో కలిసి ప్రజావాణి ఫిర్యాదులను ప్రజల నుంచి స్వీకరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజావాణి లో వచ్చిన ప్రతి ఫిర్యాదును అధికారులు పరిష్కరించాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ వాటిని పెండింగ్లో పెట్టవద్దని, వారం వారం ఫిర్యాదులు పరిష్కరించుకుంటూ ముందుకు సాగాలని పేర్కొన్నారు. సంబంధిత అధికారులు. ఫిర్యాదులపై ఎప్పటికప్పుడు పరిష్కరించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ప్రజావాణిలో రెవిన్యూ శాఖకు సంబంధించినవి 34, పింఛన్లకు సంబంధించినవి 6, 2 బి హెచ్ కే సంబంధించినవి 8,



ఇతర శాఖలకు సంబంధించినవి 27 మొత్తం 75 ఫిర్యాదులు వచ్చాయి. వీటి పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమాల్లో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డి ఎం అండ్ హెచ్ ఓ అప్పయ్య, డీసీ ఎస్ ఓ రాంపతి, డిసిఓ సర్దార్ సింగ్, ఎల్ డి ఎం రాజ్ కుమార్, సి పి ఓ ప్రకాష్, ఎస్సీ కార్పొరేషన్ ఈ డి తుల రవి, ఇతర అధికారులు, తహసీల్దార్లు, ఎం పి డి ఓ లు, ఎంపి ఓ లు, తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గా అల్ముల రాంబాబు ముదిరాజ్



మల్లపూర్ (గౌతమ్ న్యూస్): జగిత్యాల జిల్లా మెట్పల్లి కి చెందిన సీనియర్ న్యాయవాది అల్మాల రాంబాబు మాజీ ఎమ్మెల్యే స్వర్గీయ శ్రీ కొమిరెడ్డి రాములు గారి శిష్యులు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు సుప్రీంకోర్టు అడ్వకేట్స్ శ్రీ కొమిరెడ్డి కారమ్ చెందు శ్రీ కొమిరెడ్డి విజయ్ ఆజాద్ గర్లకు కృతజ్ఞతలు తెలిపారు కాంగ్రెస్ పార్టీ నాయకులకు కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలకు న్యాయపరంగా లీగల్ గా సూచనలు సలహాలు ఇస్తూ ఏండ్ల తరబడి కాంగ్రెస్ పార్టీ కోసం కష్టపడుతున్నారు వీరికి రాష్ట్ర స్థాయిలో కాంగ్రెస్ పార్టీ లీగల్ సెల్ కన్వీనర్ గా పదవి రావడం కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు




# పట్టణ కేంద్రంలో పలు హాస్పిటల్స్

## డయాగ్నోస్టిక్ సెంటర్ లను తనిఖీ చేసి, నోటీసులు ఇచ్చిన

### జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): సోమవారం జిల్లా వైద్య మరియు ఆరోగ్య శాఖ అధికారి డాక్టర్ బి.కళావతి భాయి మరియు డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష ఆధ్వర్యంలో మహబూబాబాద్ పట్టణంలోని సురక్ష హాస్పిటల్, డాక్టర్ వీరూస్ ఏ.వి డయాగ్నోస్టిక్ సెంటర్, మరియు ధరణి హాస్పిటల్లను తనిఖీ చేయడం జరిగింది. సురక్ష హాస్పిటల్ ను తనికి చేయగా బయో మెడికల్ వేస్ట్ మేనేజ్మెంట్ సర్టిఫికేట్ గడువు ముగిసిందిగా గుర్తిచండం,



మరియు ఆసుపత్రి పరిసరాలు అపరిశుభ్రంగా వుండడం హాస్పిటల్ మేనేజ్మెంట్ మరియు సిబ్బందికి హెచ్చరికలు జారీ చేసి నోటిస్ జారీ చేసి 3 రోజులలో జవాబు ఇవ్వని యెడల క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారంగా చర్యలు తీసుకోబడునని తెలియజేయడం జరిగింది. అదే విధంగా డాక్టర్ వీరూస్ ఏ.వి డయాగ్నోస్టిక్ సెంటర్ ను తనికి చేసి పిసిపిఎన్డిటి ఆక్ట్ ప్రకారంగా నోటిస్ లు జారీ చేయడం జరిగింది. ఈ సందర్భంగా డిఎంహెచ్ఓ మాట్లాడుతూ ప్రతి హాస్పిటల్ మేనేజ్మెంట్ వారు దరల పట్టికను ప్రదర్శించాలని, ఫైర్ సేఫ్టీ మెసర్స్ కు సంభందించిన పరికరాలను అమర్చుకోవాలని జిల్లాలో క్రమం తప్పకుండ తనికీలు చేపట్టడం జరుగుతుందని, ఎవరైనా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ ఆక్ట్ ప్రకారంగా జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యలయంలో నమోధు చేయించుకోవాలని తనికీలలో గుర్తిస్తే చర్యలు తీసుకుంటుమని పేరుకొన్నారు. ఈ తనికీ కార్యక్రమంలో డిప్యూటీ డిఎంహెచ్ఓ డాక్టర్ అంబరీష, డిప్యూటీ మాస్ మీడియా అధికారి కొప్పు ప్రసాద్, సిహెచ్ఓ కృష్ణార్జున్ రావు, ఇన్ చార్జ్ డి.పి.హెచ్.ఎన్.ఓ మంగమ్మ, ఎస్యూఓ శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# నిర్బంధాలు అక్రమ అరెస్టులతో ఉద్యమాన్ని అణిచివేస్తున్న పోలీసులు



అడ్డగూడూరు మండలం(గౌతమ్ న్యూస్): తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న 8 వేల కోట్ల స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని,ఈ ప్రజా పాలనలో ప్రభుత్వం విద్యార్థుల సమస్యలను పరిష్కరించి వారికి సరైన న్యాయం చేయాలని అఖిల భారత విద్యార్థి సమాఖ్య ఏఐఎస్ఎఫ్ తెలంగాణ రాష్ట్ర కౌన్సిల్ ఆధ్వర్యంలో రాష్ట్ర సచివాలయం ముట్టడికి పిలుపు ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా ఉదయం 6 గంటలకు హైదరాబాద్ కు బయలుదేరిన ఏఐఎస్ఎఫ్ జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతి కుమార్,చెరుకు శివరాజ్ ముందస్తుగా అరెస్టు చేసి అడ్డగూడూరు పోలీస్ స్టేషన్ కు తరలించడం జరిగింది. ఈ సందర్భంగా ఏఐఎస్ఎఫ్ యాదాద్రి భువనగిరి జిల్లా కార్యదర్శి ఉప్పుల శాంతికుమార్ మాట్లాడుతూ..రాష్ట్రవ్యాప్తంగా పెండింగ్లో ఉన్న 8 వేల కోట్ల ఫీజు రియంబర్స్మెంట్ స్కాలర్షిప్ లను వెంటనే విడుదల చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఫీజు రీయింబర్స్మెంట్ , స్కాలర్షిప్ లు పెయింటింగ్ లో ఉండడం వలన ప్రైవేట్ కళాశాలల యాజమాన్యాలు పేద విద్యార్థులకు సర్టిఫికెట్స్ ఇవ్వకుండా ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.కాబట్టి సమస్య పరిష్కారం కోసం నూతన కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తిస్థాయిలో పెయింటింగ్స్ స్కాలర్షిప్ల ఫీజు రియంబర్స్మెంట్స్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు

# గిరిజన దర్బార్ లో సమర్పించిన దరఖాస్తులకు సత్వరమే పరిష్కరించాలి

## ప్రాజెక్ట్ ఆఫీసర్ ఐటీడీఏ.

ఏటూర్ నాగారం(గౌతమ్ న్యూస్): ములుగు జిల్లా స్టాపర్: ఐటిడిఎ సమావేశ మందిరంలో నిర్వహించిన గిరిజన దర్బార్ లో గిరిజనుల నుండి వచ్చిన వినతులను స్వయంగా స్వీకరించి సమస్యలను త్వరితగతిన పరిష్కారం చూపాలని సంబంధిత సెక్టార్ అధికారులకు ప్రాజెక్ట్ అధికారి చిత్ర మిశ్ర ఐ.ఏ.ఎస్. ఐటిడిఏ ఏటూరునాగారం ఆదేశించినారు. ఈ గిరిజన దర్బార్ లో వివిధ మండలాల నుండి వచ్చిన గిరిజనులు (42) దరఖాస్తులను చిత్రా మిశ్రా, ఐటీడీఏ ఏటూర్ నాగారం కి స్వయంగా గిరిజనులు సమర్పించడం జరిగింది. 1. అన్నం పెల్లి గ్రామం ములుగు జిల్లా కి చెందినా పోరిక రాహుల్ ,మోతి లాల్ నాయక్ ఐఐటీ హైదరాబాద్ లో సీటు వచ్చింది కావున ఆర్థిక సహాయం మరియు ల్యాప్ ట్యాప్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు, 2. పంకెన గ్రామం పలిమెల మండలం బుపలపల్లి జిల్లా కి చెందినా కే.సుధాకర్, సమ్మయ్య భూపాలపల్లి జిల్లా లో ని మహాదేవపురం ఐటిడిఏ ప్రాంతం లో



అత్యదికం గా నివసిస్తున్న గిరిజనుల ను గిరిజన ఇసుక సొసైటి ల ద్వార సామాజికం గ ఆర్థికం గా అభివృద్ధి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 3. మంగళ వారి పేట గ్రామం ఖానా పుర మండలం వరంగల్ జిల్లా కి చెందినా బుక్య లకుపతి తండ్రి తేజ పోదు పట్టా ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 4. పసర గ్రామం గోవిందరావ్ పేట మండలం ములుగు జిల్లా కి చెంది నా బ్రమకుల సురేష్ తండ్రి లక్ష్మయ్యా డిడి తిరిగి ఇప్పించుట గూర్చి గూర్చి దరకాస్తు చేసినారు 5. ఎడపల్లి గ్రామం మహాదేవపూర్ మండల్ జయశంకర్ భూపాల్ పల్లి జిల్లా కి చెందినా బాడిశ రాజ బాబు తండ్రి రోశయ్య బామర్ రాజేందర్ తండ్రి శంకర్ సింగ్ కు కుల నిర్ధారణ చేయుట గూర్చి దరకాస్తు దరకాస్తు చేసినారు. 6. ముచెర్ల గ్రామం గూడూర్ మండల మహాబుబబాబాద్ జిల్లా కి చెందినా అల్లెం వెంకటయ్య తండ్రి లచ్చయ్య ముచ్చెర్ల గ్రామము సర్వే నెం 114 విస్తీర్ణం 1.00 పట్టా పాస్ పుస్తకం రద్దు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 7. ముచ్చెర్ల గ్రామం గూడూరు మండలం మహబూబాబాద్ జిల్లా కి చెందినా అల్లెం వెంకటయ్య తండ్రి లచయ్య ముచ్చెర్ల గ్రామం సర్వే నెం 120 విస్తీర్ణం 0.20 గుంతల బూమి నమోదు చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 8. గుర్రాల బావి గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా సోలం దేవయ్య తండ్రి గంగయ్య కరెంటు ఇప్పించుట గూర్చి



దరకాస్తు చేసినారు. 9. మల్లూరు గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా యాలం రాజశేకర్ తండ్రి కేశవా రావు మల్లూరు అఆలయం లో ధర్మ కర్తలు గా గిరిజనులను నియమించుట గూర్చి దరకాస్తు చేసినారు. 10. వాగొడ్డు గూడెం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా కొమురం ఈశ్వరమ్మ తండ్రి పేరు రాజయ్యా వాగొడ్డు గూడెం గ్రామం లో సోలం బాబు ఇంటి నుండి కొమురం జగ్గయ్య ఇంటి వరకు సిసి రోడ్ నిర్మాణం గూర్చి దరకాస్తు చేసినారు. 11. బ్రాహ్మణపల్లి గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా సున్నం ఆనందం తండ్రి నర్సయ్య బ్రాహ్మణపల్లి గ్రామానికి సిసి రోడ్డు మంజూరి చేయుట గూర్చి దరకాస్తు చేసినారు. 12. ఆకులవారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు పీవో కోర్ట్ లో విచారణ లో ఉన్న ఎల్టీఆర్ కేసు లు కేసు నెం.ఏ/30/2021 మరియు కేసు నెం 42/2001 లకు తుది తీర్పు వెల్లడించుట గూర్చి దరకాస్తు చేసినారు. 13. ఆకుల వారి ఘనపురం గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా ఈసం రాజు శివాపురం గ్రామ పంచాయితి ఏటూర్ నాగరం మండలం ములుగు జిల్లా లో ని ఆర్వో ఎఫ్ ఆర్ లబ్ది దారుల ఎంపిక దృశ్యం లో జరిగిన అవకతవకల గురించి గూర్చి దరకాస్తు చేసినారు. 14. పుసురు గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా డబ్బకట్ల రాగుపతి తండ్రి పేరు రామ కృష్ణయ్య నా యొక్క వ్యవసాయ సాగు భూమి కి కరెంటు లైను ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 15. ఎక్కెల గ్రామం ఏటూర్ నాగారం మండలం ములుగు జిల్లా కి చెందినా కాకతీయ మహిళా పొదుపు సంగం మహిళలు వైటిసి ఏటూర్ నాగారం నందు నిరుద్యోగ యువతీ యువకులకు శిక్షణ కాలం లో బోజనాలు సమకూర్చిన వాటికి బిల్లు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 16. రామ్ నగర్ గ్రామం ఎటుర్నగరం మండలం ములుగు జిల్లా కి చెందినా ఇరప రమేష్ తండ్రి లింగయ్య నా కూతురైన ఇరుప వాసంతి కి ట్రీట్మెంట్ ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 17. అకినపల్లి మల్లారం గ్రామం మంగపేట మండలం ములుగు జిల్లా కి చెందినా డబ్బుల ముత్యాల్ రావు ములుగు జిల్లా మంగపట మండలం అకేనపల్లి మల్లారం రెవెన్యు గ్రామా పంచాయతి పరిది లో ని సర్వే నెం 53 లో ని 22.17 గుంటల ప్రభుత్వ భూమి ఆక్రమణకు గురి అవుతుంది కాబట్టి ప్రబుత్వ భూమికి హద్దులు గుర్తించి కబ్జా జరగకుండా కాపాదవలసింది గా కోరనైనది. 18. రాగవ పట్టణం గ్రామం గివిన్దరావు పేట మండలం ములుగు జిల్లా కు చెందినా డబ్బకట్ల వైష్ణవి తండ్రి పేరు రంగారావు హార్దిక సహాయం గూర్చి దరకాస్తు చేసినారు. 19. గంగారం గ్రామం తాడ్వాయి మండలం ములుగు జిల్లా కి చెందినా గడ్డం రాదిక తండ్రి పేరు సారయ్య కోర్సు పూర్తి చేసి యున్నాను నాకు ఆశ్రమ పాటశాల లో అవుట్ సోర్సింగ్ ఉద్యోగం ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 20. కొంగాల గ్రామం వాజేడు మండలం ములుగు జిల్లా కి చెందినా తాటి దేవిక తండ్రి అప్ప రావు ఏ ఎన్ ఎమ్ పోస్టు ఇప్పించుట గూర్చి దరకాస్తు చేసినారు. 21. సారంగాపల్లి గ్రామం ములుగు మండలం ములుగు జిల్లా కి చెందినా అజ్మీర లక్ష్మి భర్త బిక్కు ట్రాన్స్ఫర్ గూర్చి దరకాస్తు చేసినారు. ఈ కార్యక్రమంలో జె.వసంత రావ్ అసిస్టెంట్ ప్రాజెక్ట్ ఆఫీసర్ ఏపీవో ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం. శ్రీ.వై.పోచం డిప్యూటి డైరెక్టర్ డిడి టీడబ్లు ఏటూర్ నాగారం శ్రీవీఆర్ దామోదర స్వామి ఏవో ఐ.టి.డి.ఏ ఏటూర్ నాగారం గారు ఎం.రాజ్ కుమార్ ఎస్వో ఐటిడిఏ ఏటూరునాగారం. ప్రతాప్ రెడ్డి డిఎం జిసిసి శ్రీమతి ఏ. వి . రాజ్య లక్ష్మి, ఆర్ సి ఓ గురుకులం క్రాంతి కుమార్ డిప్యూటీ డిఎం హెచ్ఓ ఏటూరునాగారం. మరియు వివిధ భాగాల అధికారులు గ్రీవెన్స్ సెల్ లో పాల్గొన్నారు.

# తల్లి పాలు తాగి తల్లి రోమాల కు మోసం!!


## మంట కలిసినా రక్త సంబంధం మానవత్వం!? పార్టీ ఫిరాయిపు దారులకు బుద్ధి రావాలి!!

నాగర్ కర్నూల్ వనపర్తి బ్యూరో(గౌతమ్ న్యూస్): నేటి సమాజంలో మానవత్వ విలువలు రక్తసంబంధం పేగు బంధం



తెగిపోయింది, ఇందుకు ప్రధాన కారణం నవ మాసాలు మోసి కడుపులో కన్న బిడ్డను దాచిపెట్టుకొని పురిటి నొప్పులతో బాధపడుతూ తల్లి కనుక్కున్న సొంత రక్త సంబంధికులు తల్లికి మోసం చేస్తున్న










సందర్భాలు ఉన్నాయి, అయినప్పటికీ తమ తమ రక్తసంబంధాలకు పేగు బంధానికి మోసం మోసం చేస్తున్నప్పటికీ అది జీర్ణించుకోలేని సమస్య అయినా ఈ మధ్యకాలంలో ఒక పార్టీ నుంచి ఒక పార్టీలో జంపు జిలాని అంటూ కత్తర్ చుక్కలు ధరించి ఏ పార్టీ అధికారంలోకి వస్తే ఆ పార్టీలో కండువా కప్పుకుని కాలం గడుపుకుంటున్నాను జీవన విధానం గురించి ప్రజలు పలు రకాలుగా చర్చించుకుంటున్నారు, గత తొమ్మిది సంవత్సరాల కాలంలో ఈ తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీలో ఉన్న నాయకులు బిజెపి పార్టీలో ఉన్న నాయకులు టిఆర్ఎస్ పార్టీలో కండువాలు కనుక్కొని ఖద్దర్ చొక్కాలు ధరించి నాయంత గొప్పవాడు లేడని చలామణి అయ్యారు, గ్రామాలలో ఏమి తెలియని కార్యకర్తలు కూడా నాయకులుగా పార్టీలు మార్చుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని విమర్శలు వస్తున్నాయి, ఈ మధ్యకాలంలో టిఆర్ఎస్ పార్టీ పరిస్థితి




అగమ్యగోచరంగా మారింది, తెలంగాణ రాష్ట్రంలో టిఆర్ఎస్ పార్టీ పూర్తిగా కన్ మార్జై పోతుందని చెప్పాడానికి సందేశం లేదు,కాంగ్రెస్ పార్టీ తెలంగాణలో అధికారంలోకి వచ్చినంత మాత్రాన టిఆర్ఎస్ పార్టీ చెందిన ఎమ్మెల్యేలు ఎంపీలు మండల స్థాయి నాయకులు కింది సాయి కార్యకర్తలతో సహా కాంగ్రెస్ పార్టీలో వెంటపడి పోటీపడి చేరడం పట్ల తెలంగాణ రాష్ట్రంలో విమర్శల వర్షం కురుస్తుంది, ఎంత కాలం పాటు తల్లిపాలు తాగి తల్లి రోమాలను తట్టిన నాయకులు ఈ సమాజంలో ఇంకా ఉన్నారా అంటూ ప్రజలు ప్రశ్నిస్తున్నారు, గతంలో కూడా టిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు కాంగ్రెస్ పార్టీ నుంచి టిఆర్ఎస్ పార్టీలో చేరిన మాజీ ఎమ్మెల్యేలు మంత్రులు మండల స్థాయి నాయకులు గ్రామస్థాయి నాయకులు, తిరిగి మళ్లీ కాంగ్రెస్ పార్టీ వైపు రావడం పట్ల రాష్ట్రంలో చర్చనీయాంశంగా మారింది, విలువలో విశ్వాసం లేని నాయకులు రాజకీయాల కోసం జూదం లాగా వ్యాపారం లాగా ఈ రాజకీయాలను వాడుకుంటున్నారని ప్రజలు విమర్శిస్తున్నారు, ఎక్కడ చూసినా గ్రామాలలో అభం శుభం తెలియని అమాయక నాయకులు రాజకీయ అవతారం ఎత్తి రాజకీయ నాయకులుగా చలమనవుతూ ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీ వైపు మొగ్గుచూపడం ఎంతవరకు సమంజసం అని ప్రజలు ప్రశ్నిస్తున్నారు, ఇలాంటి దుర్మార్గులు సొంత రక్త సంబందిక్కులకు పేగు బంధాన్ని దూరం చేస్తూ తల్లిపాలు తాగిన నాయకులు కూడా ఈ సమాజంలో మోసాలకు పాల్పడుతూ అక్రమ సంపాదన కోసం దేనికైనా బరితెగిస్తున్నారని విమర్శలు వస్తున్నాయి, ఏ పార్టీ అయినా కూడా సిద్ధాంత పరంగా విలువలతో విశ్వాసంతో చాలామంది ఇప్పటికీ ఒకే పార్టీలో ఉంటూ పని చేస్తూ చివరకు చనిపోయే వరకు తమ పార్టీ సిద్ధాంతాలను అధికారంలో లేకపోయినా కూడా కొనసాగుతున్న సందర్భాలు కూడా ఉన్నాయి, కొంతమంది చేస్తున్న తప్పుడు రాజకీయాలు పార్టీ ఫిరాయింపులు స్వార్ధ రాజకీయాలు వల్ల ఈ దేశంలో రాష్ట్రంలో రాజకీయాలు వ్యాపార కీయాలుగా మారిపోతున్నాయని ప్రజలు అంటున్నారు, ఎప్పటి వరకు ఈ బుద్ధి మారుతుందో అప్పుడే ఈ దేశం రాష్ట్రం బాగుపడుతుందని ప్రజలు అంటున్నారు, పార్టీ ఫిరాయింపు దారులను ఏ పార్టీ కూడా సహించకుండా బహిష్కరించాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు ,అయినా టిఆర్ఎస్ కాంగ్రెస్, బిజెపి ,పార్టీలకు ఏ రోజు కూడా బుద్ధి రాదని ప్రజలే చైతన్యవంతులు కావాలని మరో ఝాన్సీ లక్ష్మీబాయి లాగా తిరుగుబాటు చేయాలని కొంతమంది మేధావులు రాజకీయ విశ్లేష టు అంటున్నారు, పార్టీ ఫిరాయింపులను అన్ని పార్టీలు ప్రోత్సహిస్తున్నాయని మధ్యలో ప్రజలు బలైపోతున్నారని ఆరోపణలు పదేపదే వస్తున్నాయి, అయినా బుద్ధి రావడం లేదు, ఏ పూటకు ఆ గొడుగు ఏ కాలానికి ఆ మాట వర్షాకాలం వస్తే గొడుగు పట్టడం, ఎండాకాలం వస్తే టోపి పెట్టుకోవడం, చలికాలం వస్తే షట్టర్ వేసుకోవడం, ఇది రాజకీయ నాయకులలో ఉన్న దుస్థితి, ఈ పద్ధతి మానుకోకపోతే ప్రజలు ప్రజాక్షేత్రంలో గ్రామాలలో తిరుగుబాటు చేసి గ్రామాలను నివాసం లేకుండా తమ్మి కొట్టడానికి సిద్ధంగా ఉన్నట్లు వివిధ గ్రామాల ప్రజలు



హెచ్చరిస్తున్నారు, ఇప్పటికైనా అన్ని రాజకీయ పార్టీల నాయకులు పార్టీ ఫిరాయింపు దారులను పార్టీలో చేర్చుకోకుండా బహిష్కరించాలని డిమాండ్ వస్తున్నాయి, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్వయంగా చెప్పిన మాట ప్రకారం కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల వల్లనే నేను ముఖ్యమంత్రిని అయ్యాను, ఇతర పార్టీల చేర్చుకున్న వ్యక్తులకు అవకాశం లేదు, పార్టీ కోసం కష్టపడ్డారు నాయకులకు గుర్తింపు ఉంటుంది అన్నాడు, తొందరలోనే స్థానిక సంస్థ ఎన్నికల్లో ముఖ్యమంత్రి మాటల లో నిజ నిజాలు బయటపడతాయి,ఏది ఏమైనా కూడా రాబోయే రోజుల్లో రాజకీయ పార్టీలను నాయకుల దొంద దొందు మాటలు మానుకోవాలని లేకపోతే గత ప్రభుత్వానికి పట్టిన గతి పట్టదని ఏ పార్టీ అధికారంలోకి వచ్చినా కూడా విలువలతోనా విశ్వాసంతో నా నమ్మకంతో నా పని చేయాలని మాయమాటలు చెప్పినంత మాత్రాన ప్రజలు నమ్మరు ఎప్పుడూ ఒకరోజు మూల్యం చెల్లించుకోక తప్పదని ప్రజలు హెచ్చరిస్తున్నారు,

## 2వ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిఎమ్హెచ్ఓ కళావతి భాయ్ కి వినతి పత్రం

ఏ.ఎన్.ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, అశ్విని



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): ఏఐటీయూసీ ఆధ్వర్యంలో 2వ ఏఎన్ఎం లను రెగ్యులర్ చేయాలని డిఎమ్హెచ్ఓ కళావతి భాయ్ కి వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఏ.ఐ.టీ.యూ.సీ ఆధ్వర్యంలో డి.ఎం.డి.హెచ్ ఓ కళావతి బాయ్ కి వినతి పత్రం ఇచ్చి ఏ.ఎన్.ఎం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు జ్యోతి, అశ్విని, ఏ.ఐ.టీ.యూ.సీ జిల్లా ప్రధాన కార్యదర్శి రేషపల్లి నవీన్ లు. మాట్లాడుతూ2 ఏఎన్ఎంలలను తక్షణమే జీవో నెంబర్16. ప్రకారం రెగ్యులర్ చేయాలన్నారు. గత 17 సంవత్సరాలుగా చాలీచాలని జీతాలతోటి కుటుంబ పోషణ భారమైన కానీ ప్రాణాలను సైతం లెక్కచేయకుండా ప్రభుత్వాలు చెప్పిన విధంగా వైద్య సేవలు అందిస్తూ ప్రజలకు ప్రభుత్వానికి వారధిగా ఉంటూ ప్రజలకు సేవలు అందించడంలో ముందు వరుసలో ఉంటున్నటువంటి రెండవ ఏఎన్ఎం ల సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వాలు ఒకసారి ఆలోచించాలి అన్నారు. గత ప్రభుత్వం రెండవ సమస్యలు పరిష్కరించడంలో విఫలమైన సందర్భంలో రాష్ట్రవ్యాప్తంగా రెండవ ఏ.ఎన్.ఎంలు రోడ్ల మీదికి వచ్చి ధర్నాలు సమ్మెలు చేస్తున్న సందర్భంలో కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు కానీ కాంగ్రెస్ పార్టీ నాయకత్వం కానీ మేము చేస్తున్నటువంటి సమ్మెల కాడికి వచ్చి, రెండోవ ఏఎన్ఎంలు కోరుకుంటున్నా అటువంటి కోరికలు గొంతెమ్మ కోరికలు కావని వారిని రెగ్యులర్ చేసి వారి యొక్క సమస్యలు పరిష్కరించాలన్నారు. 16 అమలు చేసి రెండవ ఏ.ఎన్.ఎమ్ లను రెగ్యులర్ చేయాలన్నారు. ఏరియర్స్ బకాయిలు చెల్లించాలన్నారు పని భారాన్ని కూడా తగ్గించాలన్నారు. శ్రమదోపిడికి గురవుతున్న రెండవ యొక్క సమస్యలు పరిష్కరించి తక్షణమే రెగ్యులర్ చేయాలన్నారు జులై 18వ తారీకు నాడు చలో కమిషనరేట్ ముట్టడి, కార్యక్రమంలో రెండవ అధిక సంఖ్యలో పాల్గొని మన యొక్క హక్కులను కాపాడుకోవడంలో ముందు వరుసలో ఉండాలన్నారు. రెండవ ఏ.ఎన్.ఎం ల యొక్క సమస్యలను తక్షణమే పరిష్కరించకపోతే రారునటువంటి రోజుల్లో ఏఐటీయూసీ ఆధ్వర్యంలో గతంలో చేసినటువంటి ఉద్యమాల మాదిరిగానే ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సుమ, దిలీప్ పాల్గొన్నారు.

## రిటైర్డ్ సూపర్డెంట్ పొల్లూరి దూడయ్య గౌడ్ ని పరామర్శించిన

చీకటి వేలాద్రి గౌడ్, గోపా డివిజన్ అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్




మానుకోట జిల్లా /కేసముద్రం(గౌతమ్ న్యూస్): కేసముద్రం మండలం పట్టణ కేంద్రంలోని చంద్రమౌళి తోటలో సోమవారం మండల ప్రజా పరిషత్ రిటైర్డ్ సూపర్డెంట్ కౌండిన్య గౌడ సంక్షేమ సంఘంలో, ఫౌండర్స్ లో ఒకరైన పొల్లూరు దూడయ్య ప్రమాదవశాత్తు కాలుజారి పడటంతో నడుముతొంటి విరిగిన విషయం తెలియగానే గోపా డివిజన్ అధ్యక్షులు, సమ్మి గౌడ్ ఫౌండేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు చిలువేరు సమ్మయ్య గౌడ్ వారి ఇంటికి వెళ్లి వారిని పరామర్శించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బండారు రాజు గౌడ్, ఫౌండేషన్ సభ్యులు గండి వీరేందర్ గౌడ్, గోపాల శ్రీనివాస్ రెడ్డి తదితరులు.

## గోవధ పశువుల అక్రమ రవాణా ని అరికట్టాలి

మానుకోట హిందూ సమాజ్






మానుకోట జిల్లా(గౌతమ్ న్యూస్): గోవధ పశువుల అక్రమ రవాణాపై నిషేధచట్టాలు ఉన్నా అధికారుల అండ, దండలతో మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని రహదారుల వెంబడి తిరిగే ఆవులను అక్రమంగా కబేళాల నిర్వాహకులు రహదారిపై రాజమార్గంగా తరలించుకు పోవడాన్ని నిరసిస్తూ మానుకోట హిందూ సమాజ్, మహబూబాబాద్ జిల్లా కేంద్రం లోని కలెక్టరేట్ ఎదుట నిరసన చేపట్టారు. కబేలా నిర్వాహకులు అధికారులపై చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ సందర్భంగా ఇందుభారతి మాట్లాడుతూ పట్టణంలోని పలు వీధులలో తిరిగే ఆవులను కబేలాలకు తరలించడం దుర్మార్గమని, దీనిపై ప్రశ్నించగా మున్సిపల్ ఉద్యోగి ఈ ఆవులను తరలించమంటనే తీసుకుపోతున్నామని కబేలా నిర్వాహకులే చెప్పారని ఆవేదన వ్యక్తం చేశారు. వీధుల వెంబడి తిరిగే మూగజీవాలను మున్సిపల్ ఉద్యోగి అధికారుల కళ్ళు గప్పి అక్రమార్జనకు కొత్తపుంతలు తొక్కుతూ గుట్టు చప్పుడు కాకుండా రాత్రి వేల కబేలాలకు తరలించుకపోతుంటే ఆవులను అడ్డుకొని పోలీసులకు ఫిర్యాదు చేశామన్నారు. రాత్రి వేళ గుట్టు చప్పుడు గాకుండా పెద్ద ఎత్తున పశువులను అక్రమంగా తరలించుకు పోతున్న కబేలాల నిర్వాహకుల పైన వీధులలో తిరిగే ఆవులను కబేళాలకు తరలించుకుపొమ్మని చెప్పిన మున్సిపల్ ఉద్యోగి పై చర్యలు తీసుకోవాలని ఆమె డిమాండ్ చేశారు. ఇప్పటికైనా రహదారుల వెంబడి తిరిగే పశువులను బందేలా దొడ్డి కి అప్పజెప్పాలి కాని, కబేలాలకు తరలించకుండా ఉన్నతాధికారులు చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మురళి, సాయి, ప్రశాంత్, బద్రి, ప్రేంసాగర్, వినయ్, శ్రీను, భారత్, మానుకోట హిందూ సమాజ్ సభ్యులు పాల్గొన్నారు.

## సిగ్నల్ కాలనీలో ఇంటింటికి పండ్లు పూల మొక్కలను పంపిణీ చేసిన

మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి,



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): వన మహోత్సవం కార్యక్రమంలో భాగంగా సోమవారం మహబూబాబాద్ పట్టణంలోని 26.వ వార్డు సిగ్నల్ కాలనీలో ఇంటింటికి పండ్లు, పూల మొక్కలను పంపిణీ చేసిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ పాల్వాయి రాంమోహన్ రెడ్డి, మున్సిపల్ కమీషనర్ నోముల రవీందర్, వైస్ చైర్మన్ మార్నేని వెంకన్న, స్థానిక వార్డు కౌన్సిలర్ డౌలాగర్ స్వాతి శంకర్ ఐ, హెల్త్ అసిస్టెంట్ లత, ఎన్విరాన్మెంట్ ఇంజనీర్ క్రాంతి మరియు మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# హెడ్మాస్టర్లు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఆశ్రమ పాఠశాలలో చదువుకుని అమ్ముకుంటున్న గిరిజన శాఖ అధికారులు

- జిల్లా గిరిజన సంక్షేమ శాఖ డి.డి, ఎ.టి.డి.ఓ లతో పాటు అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న ఉద్యోగులను సస్పెండ్ చేయాలి
- ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి
- ఐ.టి.డి.ఎ పి.ఓ చిత్ర మిత్రా ను కోరిన
- తేజావత్ వాసు నాయక్
- ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి
- బోడ రమేష్ నాయక్ లంబాడి హక్కుల పోరాట సమితి జిల్లా అధ్యక్షుడు



మానుకోట పార్లమెంట్ / ఏటూరు నాగారం/(గౌతమ్ న్యూస్): సోమవారం ఏటూరునాగారం ఐటీడీఎ కార్యాలయంలో పి.ఓ చిత్రమిశ్రా ను కలిసి మహబూబాబాద్ జిల్లాలో గిరిజన అభివృద్ధి సంక్షేమ శాఖలో ఉన్నటువంటి సమస్యలు పి.ఓ దృష్టికి తీసుకెళ్లి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్నా డి.డి, ఐ.టి.డి.ఓ లతో పాటు ఉద్యోగులను సస్పెండ్ చేయాలని కోరిన వాసు నాయక్. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహబూబాబాద్ అతిపెద్ద గిరిజన జిల్లా. గిరిజన జిల్లాలో ఉన్నటువంటి గిరిజన సంక్షేమ జిల్లా కార్యాలయంలో జిల్లా అధికారి 2సంవత్సరాల నుండి హాస్టల్ వర్కర్ ను తన కార్ డ్రైవర్ గా వాడుకుని ప్రజా ధనాన్ని దుర్వినియోగం చేశాడు. గూడూరు మండలం ఊట్ల మట్టేవాడ హాస్టల్ లో పిల్లలకు పెట్టే బియాన్ని అమ్ముకుంటే స్థానిక గ్రామస్తులు పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేస్తే దారం శ్రీను అనే డిప్యూటీ వార్డెన్ పై కేసు అయి జైలుకు వెళ్తే అతని పై చర్యలు తీసుకోకుండా అతని వద్ద మాములు తీసుకున్నాడు. పొగళ్ల పల్లి హెడ్మాస్టర్ ఈసం నారాయణ తప్ప తాగి పాఠశాలకు వస్తే స్థానికులు అతనిపై డి.డి కు కంప్లైంట్ ఇస్తే అతనిపై చర్యలు తీసుకోకుండా అతను మామూలు ఇస్తే వదిలి వేశాడు. జిల్లాలో ఉన్నటువంటి అన్ని హాస్టల్లో కొంతమంది ఏజెంట్లను నియమించుకుని వారి వద్ద నుండి డైట్ బిల్లు వచ్చే ముందు 20 శాతం డబ్బులు కమిషన్ల రూపంలో తీసుకుంటున్నాడు. హాస్టల్లపై ఎటువంటి పర్యవేక్షణ చేయకుండా హాస్టల్ వార్డెన్ హెడ్మాస్టర్లు పడేసే ఎంగిలి మెతుకులకు ఆశపడి ఆశ్రమ పాఠశాలలో చదువుకుని పేద పిల్లల నోరు కొట్టి తన కడుపులు నింపుకుంటున్నారు. అదేవిధంగా దాదాపు పది సంవత్సరాల పాటు ఎటువంటి స్థాన చలనం లేకుండా మర్రిచెట్టుల పాతుకుపోయిన అవినీతి ఉద్యోగి అయిన సోమని గత సంవత్సరం దసరా పండుగ సెలవు రోజు స్పెషల్ హాస్టల్లో వస్తువులను గ్యాస్ ను వాడుకొని విందు భోజనాలు చేసుకుని ఆ సాంఘిక కార్య కలాపాలకు పాల్పడితే అతనిపై చర్యలు తీసుకోకుండా తన అనుచరుడు కాబట్టి వదిలేశాడు మరియు ఎస్టీలకు వచ్చే కార్పొరేషన్ నిధులు గాని అదేవిధంగా ఈ ఎస్.ఎస్ స్కీం సీఎం.ఎస్.టి.ఈ.ఐ స్కీం వాటిలో కూడా అర్హత లేని వారికి లోన్లు ఇవ్వడం జరిగింది వారిచే డబ్బులకు కక్కుతి పడి తన ఆదాయానికి మించిన ఆస్తిని సంపాదించుకోవడం జరిగింది. మాడ డిపార్ట్మెంట్ నుండి వచ్చిన ఉద్యోగి ఎటువంటి ఇంక్రిమెంట్ లేకుండా పది సంవత్సరాలపాటు మహబూబాబాద్ జిల్లా కార్యాలయంలో పనిచేస్తూ మిగతా ఉద్యోగులపై హుకుం జారీ చేస్తున్నాడు. ఇతనికి జిల్లా అధికారి అన్ని రకాలుగా సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఈ విధంగా ప్రభుత్వ సొమ్మును దుర్వినియోగం చేస్తున్నాడు. అటువంటి వారిపై చర్యలు తీసుకోవాలని అప్పటి జిల్లా కలెక్టర్ జిల్లా అధికారులను కోరిన కూడా ఫలితం లేకపోయింది. ఈ సోమాని అనే ఉద్యోగిపై హైకోర్టులో కేసు పెండింగ్లో ఉండి కూడా జిల్లా అధికారి అతనికి సర్వ అధికారాలు ఇచ్చి అవినీతి అక్రమాలకు పాల్పడటానికి సహాయ సహకారాలు అందిస్తున్నాడు. ఇకనైనా పి.ఓ దీనిపై స్పందించి అవినీతి అక్రమాలకు పాల్పడుతున్న అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని కోరారు. ఐటీడీఏ ద్వారా వచ్చిన భూములను గిరిజనులకు కేటాయించాలి. మహబూబాబాద్ మండలం వీ.ఎస్ లక్ష్మీపురం గ్రామం హజారియా తండాకు చెందిన లంబాడి కుటుంబాలకు 2008వ సంవత్సరంలో అప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూమి కొనుగోలు పథకం కింద వి.ఎస్ లక్ష్మీపురం రెవిన్యూ పరిధిలో సర్వేనెంబర్ 260 లో ఎ 3.22 గుంటలు, 345/ఎ లో 6 ఎకరాల భూమిని ఎకరం 60,000 చొప్పున మొత్తం తొమ్మిది 9.22 ఎకరాలకు, ఐదు లక్షల 73 వేల రూపాయలు చెల్లించి పేద గిరిజన రైతులకు రిజిస్ట్రేషన్ చేయించడం జరిగింది. కానీ భూమి అమ్మిన రైతులు తన అంగ బలం రాజకీయ బలం ఆర్థిక బలాన్ని ఉపయోగించి మాజీ ప్రజా ప్రతినిధుల అండదండలతోటి ఆ భూమిని గిరిజన పేద లంబాడి రైతులకు అప్ప చెప్పకుండా అతనే సాగు చేసుకుంటున్నాడు. ఈ విషయంపై గత పది సంవత్సరాల పాటు జిల్లా కార్యాలయం, ఐటీడీఏ కార్యాలయం చుట్టూ తిరుగుతున్న కూడా అధికారులు పట్టించుకోవడం లేదు. అధికారులు అవినీతికి పాల్పడి వారిచే డబ్బులు తీసుకుంటూ మమ్ములను మోసం చేస్తున్నారు మా భూముల పై మేము పోతే మాపైన క్రిమినల్ కేసులు నమోదు చేపిస్తున్నారు. మమ్ములను భయభ్రాంతులకు గురి చేస్తున్నారు. కావున పి.ఓ దీనిపై స్పందించి వెంటనే ఐటీడీఏ ద్వారా గిరిజన కుటుంబాలకు కేటాయించిన భూములను గిరిజన లంబాడి కుటుంబాలకు స్వాధీన పరచాలని కోరగా పి.ఓ సానుకూలంగా స్పందించారు ఈ కార్యక్రమంలో హాథిరాం నాయక్, భూ బాధితులు పాల్గొన్నారు.

# చీకటి మయంగా సెంట్రల్ లైటింగ్ రోడ్లు

ఎల్ఈడి వీధి దీపాలు (స్ట్రీట్ లైట్స్) నాణ్యత లోపం, నిర్వహణ, నిర్లక్ష్యం వహిస్తున్న

ఎల్ఈడి కాంట్రాక్టు సంస్థపై చర్యలు తీసుకోకుండా తీవ్ర జాప్యం చేస్తున్న మున్సిపాలిటీ అధికారులు

ఎల్ఈడి లను పరిశీలించిన సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి.అజయ్ సారధి రెడ్డి



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): మహబూబాబాద్ మున్సిపాలిటీ పరిధిలోని కోర్టు నుండి మూడు కోట్ల జంక్షన్ వరకు, జంక్షన్ నుండి ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ వరకు, జంక్షన్ నుండి ముదుపుగల్లు రోడ్డు వరకు, పట్టణంలోని వివిధ వార్డులలో వీధిలైట్లు వెలగక ప్రజలు వాహనదారులు ఇబ్బందులు పడుతున్నారని మూడు కోట్ల జంక్షన్ లో చీకటి మయంగా ఉన్న రోడ్ల దుస్థితిని సిపిఐ మున్సిపల్ ఫ్లోర్ లీడర్ బి అజయ్ సార్ధిరెడ్డి పరిశీలించారు. ఈ సందర్భంగా బి.అజయ్ సారధి రెడ్డి మాట్లాడుతూ మహబూబాబాద్ జిల్లా కేంద్రంలో ప్రధాన రోడ్డు అయినా గత 15 రోజులుగా సెంట్రల్ లైటింగ్ సిస్టం లైట్లు వెలగక వాహన దారులు ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అన్నారు. అదేవిధంగా పట్టణంలోని వార్డుల్లో వర్షాకాలంలో సరిగా లైట్లు వెలగక పాములు, తేళ్లు ఇండ్లలోకి వచ్చి ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని బ్రతుకుతున్నారని, ముఖ్యంగా వాహనదారులు లైట్లు లేక యాక్సిడెంట్లు అయి ప్రమాదాల బారిన పడుతున్నారని 15 రోజుల నుండి ఒక ప్రధానమైన రోడ్డు లైట్లు వెలగడం లేకున్నా ఎల్ఈడి సంస్థపై మున్సిపాలిటీ చర్యలు ఎందుకు తీసుకోవడం లేదని అన్నారు. పట్టణంలో ఎల్ఈడి లైట్లపై స్పెషల్ డ్రైవ్ నిర్వహించి పట్టణంలో ప్రధాన రోడ్లు వార్డుల్లో లైట్లు వెంటనే అమర్చి ప్రజలను ప్రమాదాల బారిన పడకుండా విషకీటకాలు నుండి ప్రజలను రక్షించాలని బి.అజయ్ సారధి రెడ్డి మున్సిపాలిటీ అధికారులను కోరారు. వెంటనే చర్యలు తీసుకోకపోతే లైట్లపై ఆందోళన చేపడతామని హెచ్చరించారు. సెంట్రల్ లైటింగ్ లను చింతకుంట్ల వెంకన్న, మంద శంకర్, నక్క నాగార్జున, తండా శ్రీనాథ్ లు పరిశీలించారు.

# గత ప్రభుత్వంలో కేసీఆర్ ఇచ్చిన హామీలు అమలు చేయాలి

అంగన్వాడీల రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలి

ఎమ్మెల్యే క్యాంప్ ఆఫీస్ ముట్టడి, ధర్నా

డిమాండ్ పరిష్కరించకపోతే 19న కమిషనరేట్ ముట్టడి

సిఐటియు నాయకులు ఆకుల రాజు, దారా స్నేహబిందు



మానుకోట జిల్లా (గౌతమ్ న్యూస్): అంగన్వాడీలకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని టీచర్లకు రెండు లక్షలు, ఆయాలకు లక్ష రూపాయలు ఇవ్వాలని కోరుతూ సోమవారం తెలంగాణ అంగన్వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ సిఐటియు ఆధ్వర్యంలో ఎమ్మెల్యే మురళి నాయక్ క్యాంపు కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా యూనియన్ జిల్లా కార్యదర్శి స్నేహ బిందు, సిఐటియు జిల్లా అధ్యక్షులు ఆకుల రాజు మాట్లాడుతూ అంగన్వాడీలకు తక్షణమే రిటైర్మెంట్ బెనిఫిట్ రెండు లక్షలు, హెల్పర్ల కు లక్ష రూపాయలు ఇవ్వాలని విఆర్ఎస్ సౌకర్యం కల్పించాలని వారు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం అంగన్వాడీ ఉద్యోగుల సమ్మె సందర్భంగా 2 లక్షలు, హెల్పర్స్ కు లక్ష, పెన్షన్స్ సౌకర్యం, విఆర్ఎస్ సౌకర్యం కల్పిస్తామని హామీ ఇచ్చింది. అనంతరం ప్రభుత్వం మారి రేవంత్ రెడ్డి ముఖ్యమంత్రి అయి ఏడు నెలలు గడుస్తున్న అంగన్వాడీల పట్ల కక్షపూరితంగా పాత జీవో 10 నీ తీసుకు వచ్చి అతి తక్కువ డబ్బులు ఇచ్చి 65 సంవత్సరాలు దాటిన వారందరిని నిర్దాక్షణ్యంగా జులై 1 నుంచి ఇంటికి పంపాలని నిర్ణయించడం దుర్మార్గం అన్నారు. అంగన్వాడీలు గత 49 సంవత్సరాల నుంచి సేవలందిస్తున్నారని వారిని ఉట్టి చేతులతో ఇంటికి పంపే కుట్రలు పన్నుతున్నారని ఇది సబ్బబు కాదని వారు తెలిపారు. అంగన్వాడీలకు గత ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం రిటైర్మెంట్ బెనిఫిట్స్ పెంచాలని, జీతములో సగం పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిచో ఈనెల 19న శిశు సంక్షేమ కమిషనరేట్ కార్యాలయం ముట్టడి చేపడతామని హెచ్చరించారు. ఎమ్మెల్యే మురళి నాయక్ అందుబాటులో లేకపోవడంతో వారి ఆదేశానుసారం మండల తాసిల్దారు భగవాన్ రెడ్డి కి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు కుమ్మరి కుంట నాగన్న జిల్లా కమిటీ సభ్యులు వాసం దుర్గారావు, యూనియన్ జిల్లా నాయకులు తిరుపతమ్మ, మంగమ్మ, మల్లికాంబ, ఆండాలు, సలీమా, వీరలక్ష్మి, మంగ, ధనలక్ష్మి, సరస్వతి మంజుల తదితరులు పాల్గొన్నారు.

## బదిలీపై వెళ్తున్న శైలజ టీచర్ కు సన్మానం..



మహబూబాబాద్ జిల్లా,(గౌతమ్ న్యూస్): కురవి మండలం, కొత్తూరు(జి) శివారులోని తాట్యాతండా గ్రామ పంచాయతీలో ఉన్న మండల ప్రజా పరిషత్ పాఠశాల ఖాసీం తండా (తాట్యాతండా)లో సుదీర్ఘ కాలంగా ఉపాధ్యారాలుగా జి శైలజ పని చేసారు. ఇటీవల జరిగిన బదిలీల్లో భాగంగా శైలజా టీచర్ వేరే పాఠశాలకు వెళ్తున్న సందర్భంగా పాఠశాల హెచ్.ఎం పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పూల మాల వేసి శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న సామాజిక కార్యకర్త బోడ వినోద్ కుమార్ ఒక జ్ఞాపికను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయురాలు మంజుల, సిబ్బంది కౌసల్య, అంగన్వాడీ ఆయా బుజ్జి, గ్రామస్థులు పూరి, లచ్చు, శోట్టి, నీల, విద్యార్థులు పాల్గొన్నారు.

## అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థుల తో ర్యాలీ



మెట్ పల్లి (గౌతమ్ న్యూస్): అమ్మ మాట అంగన్ వాడి బాట కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు సోమవారం ర్యాలీ తీశారు. మెట్ పల్లి అర్బన్ వారి ఆధ్వర్యంలో అంగన్వాడి టీచర్లతో జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల విద్యార్థినీ విద్యార్థులతో సూపర్వైజర్ శోభ రాణి మరియు పాఠశాల ఉపాధ్యాయులు అంగన్వాడి టీచర్లు ర్యాలీగా పలు వాడలలో తిరిగి తల్లిదండ్రులకు అవగాహన చేశారు. ఈ సందర్భంగా సూపర్ వైజర్ శోభారాణి మాట్లాడుతూ, ఈ రోజు నుండి వచ్చే నెల ఐదో తారీకు వరకు ఈ కార్యక్రమంలో భాగంగా ర్యాలీలు జరుగుతాయని, అలాగే ఇంటింటికి వెళ్లి తల్లిదండ్రులకు మూడు నుంచి ఐదు సంవత్సరాలలో పిల్లలను అంగన్వాడి స్కూళ్లకు పంపాలని కోరుతమన్నారు. ప్రవేటు పాఠశాలలకు దీటుగా అంగన్వాడి బడులు విద్యలో ప్రాముఖ్యత ఇవ్వనున్నాయాని, అవగాహన చేసి అంగడి వాడి బడులకు పిల్లల్ని అధిక సంఖ్యలో తీసుకువస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అంగడి వాడి టీచర్లు మాధస్తుపద్మ, సుమలత,నజీమా,శ్రీదేవి,అనురాధ,సంగీత,అన్నపూర్ణ,గంగలక్ష్మి,సునీత,రజిని.రాజమణితదితరులుపాల్గొన్నారు

## రేవంత్‌రెడ్డికి అజ్ఞానం, అహంకారం నెత్తికెక్కాయి: తెలంగాణ విఠల్ సెన్సేషనల్ కామెంట్స్



డీఎస్సీ, గ్రూప్స్ పరీక్షలు వాయిదా వేయబోమని, షెడ్యూల్ ప్రకారం యధావిధిగా పరీక్షలు నిర్వహించి తీరుతామని సీఎం రేవంత్‌రెడ్డి తాజాగా చేసిన వ్యాఖ్యలపై నిరుద్యోగులు భగ్గుమన్నారు. హైదరాబాద్ అశోక్ నగర్‌లో నిరుద్యోగులు సీఎం డౌన్.. డౌన్ అంటూ నినాదాలు చేశారు. గ్రూప్-2, 3 పోస్టుల సంఖ్య పెంచడంతో పాటు, డీఎస్సీ పరీక్షలను వాయిదా వేయాలని డిమాండ్ చేశారు. అయితే, ఉద్యమకారుడు తెలంగాణ విఠల్ నిరుద్యోగుల నిరసనకు సంఘీభావం తెలిపేందుకు అక్కడి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన మాట్లడుతూ.. రేవంత్‌రెడ్డికి అజ్ఞానం, అహంకారం నెత్తికెక్కాయంటూ ఫైర్ అయ్యారు. 'మార్పు రావాలి.. కాంగ్రెస్ రావాలి' అన్న నినాదానికి 30 లక్షల నిరుద్యోగులు ఓట్లు వేసి రేవంత్‌ను సీఎం పీఠం మీద కూర్చోబెట్టారని తెలిపారు. ప్రజాపాలనలో నిరుద్యోగులు అర్ధరాత్రి నిరసన చేస్తుంటే వాళ్లు అడ్డా కూలీలు, కోచింగ్ సెంటర్ల మాఫీయా అంటూ వ్యాఖ్యలు చేయడం సరికాదన్నారు. నిరసనకు నిరుద్యోగులు ఎవరూ డబ్బులిస్తే రాలేదని, తమ జీవితాలను తీర్చిదిద్దుకునేందుకే ప్రభుత్వంపై ఒత్తిడి తెచ్చేందుకు స్వచ్ఛందంగా వచ్చారని అన్నారు. ఇకనైనా ముఖ్యమంత్రి అహంకారంకి పోకుండా నిరుద్యోగులతో చర్చలు జరిపి వారి బంగారు భవిష్యత్తుకు బాటలు వేయాలని తెలంగాణ విఠల్ విజ్ఞప్తి చేశారు.

# రైతు ఆత్మహత్యలపై కేటీఆర్ సంచలన ట్వీట్.. అదే బీఆర్ఎస్ 'హ్యూమన్ గవర్నెన్స్' అంటూ నిర్వచనం



తెలంగాణలో రైతు ఆత్మహత్యలపై రగడ మళ్లీ మొదలయ్యేలా ఉంది. రాష్ట్రంలో కొత్త ప్రభుత్వం ఏర్పడటంతోనే సాగునీటి రంగం కుదేలైందని ప్రతిపక్ష బీఆర్ఎస్ ప్రభుత్వంపై గతంలో విమర్శలకు దిగింది. తమ ప్రభుత్వ హయంలో ప్రతి ఎకరాకు నీరందించామంటూ ఆ పార్టీ నాయకులు కాంగ్రెస్‌కు ఓ రేంజ్‌లో కౌంటర్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక ఒక్క రైతు కూడా ఆత్మహత్య చేసుకోలేదని ఆ పార్టీ నేతలు చెప్పడం హాస్యాస్పదంగా ఉందంటూ ఎద్దేవా చేశారు. ఆ గొడవ అక్కడికి సద్దుమణినప్పటికీ.. తాజాగా మాజీ మంత్రి కేటీఆర్ ట్విటర్ ఓ యూజర్ షేర్ చేసిన ట్వీట్‌ను రీ ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా ఆయన బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో 2015 నుంచి 2022 వరకు రైతు ఆత్మహత్యలలో తెలంగాణకు సంబంధించి గణాంకాలను రీ ట్వీట్ చేశారు. కేటీఆర్ ఆ పోస్ట్‌ను ట్యాగ్ చేస్తూ.. 'తెలంగాణ ప్రాంతం అత్యంత కరువు పీడిత, శుష్క ప్రాంతాలలో ఒకటి. ఇక్కడ నీటి పారుదల వనరుల కొరత, గత ప్రభుత్వాల ఉద్దేశపూర్వక నిర్లక్ష్యం ఫలితంగా వ్యవసాయం కష్టాలు మరియు 2014కి ముందు భారీ సంఖ్యలో రైతులు ఆత్మహత్యలు చేసుకున్నారు. దిగువ గణాంకాల నుంచి మీరు చూడగలిగినట్లుగా, కేసీఆర్ ప్రభుత్వ కార్యక్రమాలు, సమిష్టి ప్రయత్నాలు వ్యవసాయ నాణ్యతను, రైతుల జీవితాలను సమగ్రంగా మెరుగుపరిచాయి. దీనినే హ్యూమన్ గవర్నెన్స్ అంటారు.' అని రీట్వీట్ చేశారు. ప్రస్తుతం ఆయన చేసిన ట్వీట్‌కు బదులుగా అధికార కాంగ్రెస్ ఏమని బదులిస్తుందో వేచి చూడాల్సిందే మరి.

## ట్రంప్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని గుర్తించిన



అమెరికా మాజీ అధ్యక్షుడు డోనాల్డ్ ట్రంప్‌పై కాల్పులు జరిపిన దుండగుడిని ఎఫ్‌బీఐ గుర్తించింది. ఫైరింగ్ చేసిన షూటర్‌ను 20 ఏళ్ల థామస్ మాథ్యూ క్రూక్స్‌గా అధికారులు గుర్తించారు. థామస్ మాథ్యూ క్రూక్స్ పెన్సిల్వేనియాలోని బెథెల్ పార్క్‌కు చెందిన వ్యక్తని వెల్లడించారు. ఏఆర్ 15 సెమీ ఆటోమేటిక్ గన్‌తో కాల్పులు జరిపినట్లు నిర్ధారించారు. క్రూక్స్ దగ్గర ఎలాంటి ఐటీ కార్డులు లేకపోవడంతో డీఎన్ఏ, బయోమెట్రిక్ ద్వారా నిందితుడి ఆధారాల నిర్ధారణకు అధికారులు యత్నిస్తున్నారు. కాగా, ఆదివారం పెన్సిల్వేనియాలోని బట్లర్ నగరంలో ట్రంప్ ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈ క్రమంలో నిందితుడు ట్రంప్‌పై కాల్పులు జరిపాడు. ఈ ఘటనలో బుల్లెట్ ట్రంప్ చెవికి తగిలి గాయమైంది. వెంటనే అప్రమత్తమైన అమెరికా సీక్రెట్ సర్వీసెస్ ఏజెంట్స్ ట్రంప్‌పై కాల్పులు జరిపిన నిందితుడిని స్పాట్‌లోనే కాల్చి చంపారు. తాజాగా నిందితుడిని థామస్ మాథ్యూ క్రూక్స్‌గా గుర్తించారు. అమెరికా అధ్యక్ష రేసులో ముందంజలో ఉన్న ట్రంప్‌పై కాల్పులు జరగడంతో అగ్రరాజ్యం అమెరికా ఒక్కసారిగా ఉలిక్కిపడింది.

# అనంతరం గ్రామంలో ఘనంగా పీర్ల పండగ ను నిర్వహించిన ఆలయ ప్రధాన పూజారి బానోత్ మంగ్య నాయక్



మానుకోట జిల్లా **(గౌతమ్ న్యూస్):** మానుకోట జిల్లా అనంతరం గ్రామంలో గత 120 సంవత్సరాల నుంచి పీలపడగానే ఘనంగా నిర్వహిస్తున్న గ్రామస్తులు. పీర్ల ఆలయ ప్రధాన పూజారి బానోత్ మంగ్య నాయక్ మాట్లాడుతూ మా తాత ఖండియ్య నాయక్ అనంతరం గ్రామంలో పీర్ల పండుగను 130 సంవత్సరాలుగా చేస్తుంటే మాజీ ఎమ్మెల్యే జన్నారెడ్డి జనార్ధన్ రెడ్డి ఎమ్మెల్యే గా ఉన్నప్పుడు మాకు కొన్ని నిధులు సాయం చేసేవారు. అప్పుడు మా ఊళ్ళే పటేల్ ఉండే వారు. వారుకూడా సాయం చేసిన్నారు, ఇప్పుడు పండుగ చేస్తానంటే మాకు మా తాత, మా తాత కొడుకులు కాషా, శక్రు దేవుల మాన్య, సంధ్య మాంసం, అలా పండుగ చేసుకుంటాం. కాని కాలం గడుచుకుంటూ వస్తాన్నాము, మాకు ఏ దాతలు కూడా పట్టించుకుంటా లేదు. అయ్యా మీరు ముఖ్యమంత్రి ఇప్పటికైనా మీరు ఈ అనంతరం గ్రామంలో జనార్ధన్ రెడ్డి గడి ఎదురుంగా ఒక రూము కట్టుకున్నం. మాకు ఎమ్మెల్యే మురళి నాయక్ సహకారంతో మాకు



ఉన్న రెండు గంటల భూమిలో ఒక దేవాలయం ఏర్పాటు చేయాలని కోరుకుంటున్నాం. కాంగ్రెస్ ప్రభుత్వంలో మీరు ఇందిరమ్మ ఇల్లు పథకం కింద వచ్చే ఒక ఇంటిని మా దేవాలయానికి కేటాయిస్తే, మా దేవునికి పూజలు చేసుకుంటూ బతికేస్తాం. మేము లంబాడా బిడ్డలం మాకు ఏమీ లేదు, మీరు ప్రభుత్వం తరుపున సాయం చేస్తే కొద్దిగా కట్టుకొని ఉంటాము. మాది బలగం పెద్దది 120 మంది మేము మాకు దయచేసి మీరు ఈ పండగ చేసుకుంటా, అంటే ఇయ్యాల నేలపకు కానాలని మేము పెట్టే కదిలించుకుంటా పండుగ చేసుకుంటా పన్నెండు రోజులు పని చేసుకుంటాను. మా ఊరి కౌన్సిలర్ కూడా మమ్మల్ని పట్టించుకోవడం లేదు. మా పీర్ల దేవాలయం చుట్టూ చెట్లు, పొదలు ఉంటే తొలగించమని ఎన్నిసార్లు వేడుకున్నా, ఆనే చెవికి వినబడడం లేదు. ముఖ్యమంత్రి అయిన రేవంత్ రెడ్డి కి మా ఘోష వినబడాలి. ఎమ్మెల్యే మురళి నాయక్ స్పందించి మాకు న్యాయం చేయాలి. ఈ అనంతరం గ్రామంలో యాదవ్స్, గొల్ల కురుమలు, లంబాడీలు, మిగతా కులాల వారు పీర్ల పండుగని అందరం కలిసి ఘనంగా నిర్వహిస్తాము. మా ఊరిలో అన్ని కులాల వారు కలిసి చేసుకునే పండగని ప్రభుత్వం కూడా ప్రోత్సహించాలి. ఈ పీర్ల కార్యక్రమంలో ఆలయ పూజారి బానోత్ మంగ్య నాయక్, బానోత్ ఖండియా, ఖాసీం, బానోత్ శక్రు, కాస్నాబోయిన రవి, బానోత్ రాములు, బానోత్ హచ్చు, బానోత్ హరి నాయక్, షైక్ నిజాం, షైక్ హుస్సేన్, మాన్క శీను, పాంతంగి మహేష్, గ్రామస్తులు పాల్గొన్నారు.

## రెచ్చగొట్టేలా మాట్లాడొద్దు.. రేవంత్ రెడ్డి కామెంట్స్ పై హరీశ్ రావు



నిరుద్యోగులు చేస్తున్న ఆందోళనపై అధికార పక్షం వర్సెస్ ప్రతిపక్షాల మధ్య మాటల యుద్ధం నడుస్తున్నది. ఏ పరీక్షలూ రాయనివాళ్లే పోటీ పరీక్షలను వాయిదా వేయాలని దీక్షలు చేస్తున్నారంటూ ముఖ్యమంత్రి చేసిన వ్యాఖ్యలకు మాజీ మంత్రి, బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీశ్ రావు కౌంటర్ ఇచ్చారు. నిరుద్యోగులకు ఎక్స్ వేదికగా మద్దతు తెలిపిన హరీశ్ రావు..'గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగులను చర్చలకు పిలుచుకొని వారి బాధను, డిమాండ్లను అర్థం చేసుకునే ప్రయత్నం చేయండి. అంతేగాని వారిని రెచ్చగొట్టే విధంగా, కించపరిచే విధంగా మాట్లాడి అబాసుపాలు కాకండి. వారు ధైర్యం కోల్పోయే విధంగా వ్యవహరించకండి' అంటూ ట్వీట్ చేశారు. గ్రూప్స్ అభ్యర్థులు, నిరుద్యోగుల మొర ఆలకించాలని సీఎంకు విజ్ఞప్తి చేశారు. భేషజాలకు పోకుండా వారి జీవితాలను, భవిష్యత్తును దృష్టిలో ఉంచుకుని సమస్యకు పరిష్కారం చూపాలన్నారు. పోలీసు బలగాలు, లాఠీలు, ఇనుప కంచెలు, బారికేడ్లతో విద్యార్థుల పోరాటాన్ని అణిచివేసే ప్రయత్నం చేస్తే అది ఫలించకపోగా మరింత ఉధృతం అవుతుందని హెచ్చరించారు. నిరుద్యోగులపై భౌతిక దాడులకు పాల్పడుతూ ఇబ్బందుల పాలు చేస్తే మేము చూస్తూ ఊరుకోబోమని ప్రభుత్వాన్ని హెచ్చరించారు.

# అసెంబ్లీ సెషన్‌కు మరోసారి దూరం ఈ సారి కూడా 'ప్రళయ గర్జన' మిస్..!

అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారా..? లేదా..?.. అనే చర్చ ఇప్పుడు బీఆర్ఎస్‌లో మొదలైంది. ప్రధాన ప్రతిపక్ష హోదా అనుమానమే అనే ఊహాగానాలు వస్తుండడంతో ఆయన రాకపోవచ్చనే అభిప్రాయం మాజీ ఎమ్మెల్యేల్లో వ్యక్తమవుతోంది. అసెంబ్లీకి హాజరవుతానని.. 'ప్రళయ గర్జన'ను చూస్తారుగా.. అంటూ ఇటీవలే కేసీఆర్ ఓపెన్‌గా చెప్పారు. కానీ సభకు హాజరై అవమానాన్ని మూటగట్టుకోవాల్సి వస్తుందనే ఉద్దేశంతో కేటీఆర్, హరీశ్‌రావులకే బాధ్యతలు అప్పజెప్పే అవకాశముందన్న వార్తలూ ఆ పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. ఆ పార్టీ నుంచి వరుసగా ఎమ్మెల్యేలు కాంగ్రెస్‌లో చేరిపోతుండడంతో చివరకు సింగిల్ డిజిట్‌కు పరిమితమవుతుందనే ఆందోళన కూడా ఒక కారణమని ఉదహరించారు.

**కేటీఆర్, హరీశ్ రావులపైనే బాధ్యత**

గతంలో కాంగ్రెస్, తెలుగుదేశం పార్టీల నుంచి ఎమ్మెల్యేలను చేర్చుకున్న ఇదే సభలో ఇప్పుడు సొంత పార్టీ ఎమ్మెల్యేలను కాపాడుకోలేని నిస్సహాయత కారణంగా సభా సమావేశాలకు హాజరు కాకపోవచ్చనేది గులాబీ మాజీ ఎమ్మెల్యేల అభిప్రాయం. బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా పార్టీని వీడి కాంగ్రెస్‌లో చేరుతుండడంతో చివరకు ఎందరు మిగులుతారనే సందేహం ఉండనే ఉన్నది. కనీసం అరడజను మందైనా ఉంటారా..? అనే చర్చ జరుగుతున్న సమయంలో కేసీఆర్ ఈ సభకు హాజరుకావడం ద్వారా తన స్థాయిని తానే తగ్గించుకున్నట్లవుతుందనే వాదన ఒకవైపు, కాంగ్రెస్ సభ్యుల నుంచి విమర్శల రూపంలో అవమానాన్ని భరించాల్సి వస్తుందనే అనుమానం మరోవైపు ఆ పార్టీ నేతల నుంచి వినిపిస్తున్నాయి. దీంతో అధికార పార్టీని నిలదీసే బాధ్యత కేటీఆర్, హరీశ్‌రావులపై పడనున్నది.

**భయపెడుతున్న గత అనుభవాలు**

అధికారంలోకి వచ్చిన ఆరు నెలల్లోనే కాంగ్రెస్ పట్ల ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వ్యక్తమవుతున్నదని, జనం నిలదీసే రోజులు ఎంతో దూరంలో లేవంటూ బీఆర్ఎస్ నేతలు తరచూ మీడియా సమావేశాల్లో వ్యాఖ్యానిస్తున్నారు. కేసీఆర్ సైతం పలు సందర్భాల్లో ఇదే కామెంట్ చేశారు. అంశాల వారీగా కాంగ్రెస్‌ను కార్నర్ చేయడానికి అసెంబ్లీని వాడుకోవాల్సి ఉన్నప్పటికీ ఆ ప్రయత్నాలు ఫలించకపోవచ్చని, నిన్నమొన్నటివరకూ తమతోనే ఉన్న ఎమ్మెల్యేలు ఇప్పుడు కాంగ్రెస్‌లో చేరడంతో వారి నుంచి కూడా విమర్శలను ఎదుర్కోవాల్సి వస్తుందనే ఆందోళన ఆ పార్టీ నేతల్లో వ్యక్తమవుతున్నది. ఇక నిరుద్యోగుల విషయంలో గతంలో ప్రశ్నాపత్రాల లీకేజీ, నోటిఫికేషన్ల రద్దు, హైకోర్టు ఘాటు వ్యాఖ్యలు, ఇటీవల పట్టభద్రుల ఎమ్మెల్సీ ఉప ఎన్నికలో వచ్చిన ఫలితం.. ఇలాంటివన్నీ గులాబీ పార్టీని భయపెడుతున్నాయి.

**పార్టీ నేతల్లో గుబులు..**

ఇక ఫోన్ ట్యాపింగ్ అంశం, మూడు బ్యారేజీలపై విజిలెన్స్ ఎంక్వయిరీ ఇంటెరిమ్ రిపోర్టు, కాళేశ్వరం ప్రాజెక్టు కరప్షన్‌పై జస్టిస్ పినాకి చంద్రఘోష్ విచారణ, ఛత్తీస్‌గఢ్ విద్యుత్ కొనుగోలుపై జస్టిస్



నర్సింహారెడ్డి కమిషన్ విచారణ, కేసీఆర్ దాఖలు చేసిన పిటిషన్‌పై ఇటీవల హైకోర్టు చేసిన వ్యాఖ్యలు.. ఇవన్నీ కూడా వ్యక్తిగతంగా కేసీఆర్‌ను, పార్టీగా బీఆర్ఎస్‌ను ఇరుకున పెడతాయన్న గుబులు కూడా లేకపోలేదు. గత సమావేశాల్లో 39 మంది ఎమ్మెల్యేలతో బలమైన ప్రతిపక్షంగా కనిపించిన బీఆర్ఎస్.. ఈ సమావేశాల్లో సింగిల్ డిజిట్‌కే పరిమితమవుతుందేమోననే సందేహం కూడా ఆ పార్టీని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నది. బడ్జెట్ సమావేశాలకు కేసీఆర్ హాజరవుతారంటూ ఆ పార్టీకి చెందిన మాజీ ఎంపీ బోయిన్‌పల్లి వినోద్ కుమార్ మీడియాతో వ్యాఖ్యానించినా రానున్న రోజుల్లో ఊహాగానాలకు తెర పడనున్నది.

## 30 లక్షల మంది నిరుద్యోగులతోఉద్యమం చేస్తాం హైదరాబాద్‌ను కదలనివ్వం: అశోక్



సీఎం రేవంత్ రెడ్డిపై అశోక్ సార్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఢిల్లీలో రైతులు ఆందోళన చేసిన తరహాలో తెలంగాణలో 30 లక్షల మంది నిరుద్యోగులతో ఉద్యమం చేసి రేవంత్ రెడ్డిని సీఎం సీటు నుండి దింపుతామన్నారు. మైక్ పట్టుకుని మాట్లా డటం తప్ప ఆయనకు ఏమి రాదని, పాలన చేతకాదని, పరిపాలనకు రేవంత్ రెడ్డి పనికిరారని విమర్శించారు. రాష్ట్రానికి మరో ముఖ్యమంత్రి కావాలని.. రేపటి నుండి సీఎం రాజీనామా చేయాలని డిమాండ్ నిరుద్యోగుల నుండి రాబోతుందన్నారు. ఢిల్లీని రైతులు మూకుమ్మడిగా ముట్టడించినట్లే హైదరాబాద్‌ను కదలనివ్వమని హెచ్చరించారు. అసలు నువ్వు విద్యాశాఖ మంత్రి ఎలా అవుతావని.. ఏం తెలుసని విద్యాశాఖను మీ దగ్గర పెట్టుకున్నారని రేవంత్ రెడ్డిని నిలదీశారు. నిరుద్యోగులు ఇకనైనా సామాజిక అవగాహన పెంచుకోవాలని.. ఎవరు ఎటుపోతే నాకేంటి అనుకుంటే ఇలాంటి పనికిమాలిన ముఖ్యమంత్రులు సీట్లలో కూర్చొంటారని అన్నారు. కాంగ్రెస్‌ను గెలిపించి తప్పు చేశామని భావన కలుగుతోందన్నారు. తెలంగాణకు ఇంత పనికిమాలిన ముఖ్యమంత్రి వస్తాడని అనుకోలేదని.. వచ్చిన ఇంత దారుణంగా పాలన చేస్తాడనుకోలేదని ఘాటు వ్యాఖ్యలు చేశారు.

## ఎస్సై కుటుంబానికి ఆర్థిక సహాయం అందజేత...



నల్లబెల్లి **(గౌతమ్ న్యూస్):** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట పోలీస్ స్టేషన్లో ఎస్సైగా విధులు నిర్వహిస్తూ ఇటీవల పురుగుల మందు తాగి ఆత్మహత్య చేసుకున్న నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామానికి చెందిన ఎస్సై శ్రీనివాస్ కుటుంబానికి 2014 బ్యాచ్ ఏపీ టీఎస్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో 25 లక్షల రూపాయలు ఆర్థిక సాయం అందించారు నారక్క పేట గ్రామానికి చెందిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ 2014 బ్యాచ్ లో ఎస్సైగా ఎంపికయ్యారు 2014 బ్యాచ్ సంబంధించిన ఎస్సైలు వెల్ఫేర్ సొసైటీని ఏర్పాటు చేశారు కష్టాల్లో ఇబ్బందుల్లో ఉన్నటువంటి వారికి చేయూతనందించేందుకు కొంత నిధిని సమకూర్చుకున్నారు ఆ నిధి నుంచి ఎస్ఐ శ్రీనివాస్ కుటుంబానికి 25 లక్షల రూపాయల చెక్కును వెల్ఫేర్ సొసైటీ అధ్యక్షుడు శ్రీధర్ తో పాటు ఏపీ తెలంగాణకు చెందిన ఎస్ఐలు అందజేశారు ఈ సందర్భంగా శ్రీధర్ మాట్లాడుతూ వాళ్లంతా సమాజ శ్రేయస్సై నిత్యం నిమగ్నమయ్యే నౌకరి వారిది పండుగ లేదు పబ్బంలేదు ఫంక్షన్ అనే మాట అసలే లేదు క్షణం తీరిక లేకుండా ఎల్లవేళలా అందుబాటులో ఉండే విధినిర్వాహన వారిది అలాంటి వారిని విధి వెక్కిరించి అనుకోని ఆపద సంభవించి ఆదుకునే ఆపన్న హస్తం కోసం ఎవరి కోసం ఎదురు చూడకుండా వారికి వారే వాళ్ల కుటుంబాల కోసం జట్టు కట్టారు 2015 నుండి నేటి వరకు వారి సహకారం సాగుతూనే ఉంది ప్రమాదం జరిగి ప్రాణాలు పోయినా ఒత్తిడి ఉద్వేగం లో నేలరాలిన పరిస్థితి ఏదైనా ఆ నష్టం వారి కుటుంబం పిల్లలు రోడ్డు మీద పడకూడదనే సంకల్పంతో పురుడు పోసుకున్న సంక్షేమ సొసైటీ వారిది. అదే 2014 సివిల్ ఎస్ఐల బ్యాచ్ ఇరు రాష్ట్రాల నుండి సభ్యత్వం కలిగి ఐకమత్యంతో ఆపద వస్తే అండగా నిలుస్తూ తోటి వారికి ఆదర్శంగా నిలుస్తున్నారు ఈ కార్యక్రమంలో 2014 బ్యాచ్ ఎస్సైలు రామకృష్ణ, రవికుమార్ ,శ్రీనివాస్ ,రామారావు, పరమేష్ తో పాటు మొత్తం 40 మంది ఎస్సైలు పాల్గొన్నారు.

# ప్రభుత్వానికి సమస్యగా మారిన 'కౌలు' గుర్తింపు ప్రాసెస్.. ఇక గ్రామ సభలే ఫైనల్..?



కౌలు రైతుల గుర్తింపు, వారికి అందే రైతుభరోసా విషయంలో ఇప్పటికీ ఓ క్లారిటీ రాలేదు. ప్రభుత్వం సైతం స్పష్టమైన విధానం రూపొందించలేదు. వారిని ఏ ప్రాసెస్ ప్రకారం.. ఎంపిక చేస్తారు.. సాయం అందేందుకు ఎలాంటి మార్గదర్శకాలు అమల్లో ఉన్నాయి అనేది స్పష్టం కాలేదు. కానీ కౌలు రైతుల గుర్తింపు ప్రక్రియ గ్రామ సభల ద్వారా చేయొచ్చని ధరణి కమిటీ సభ్యులు చెబుతున్నారు. కౌలుదారు తెల్లకాగితంపై తన సాగు వివరాలు స్పష్టం చేస్తూ దరఖాస్తు చేసుకోవాల్సి ఉంటుందని, దానికి గ్రామ సభలో పెట్టి బహిరంగంగా ప్రకటించాల్సి ఉంటుందని, పట్టాదారులెవరూ ఆబ్జెక్షన్ చెప్పక పోతే అతన్ని కౌలు రైతుగా గుర్తించొచ్చని చెబుతున్నారు. ఒక వేళ హక్కుదారుడు దీనిపై ఏమైనా అభ్యంతరం వ్యక్తం చేస్తే ఎవరేం చేయలేరని పేర్కొంటున్నారు.

**కౌలు రైతులుగా గుర్తింపునకు ఎన్నో ప్రశ్నలు**

కౌలుదారుడి గుర్తింపునకు సవాలక్ష ప్రశ్నలు ముందుకొస్తున్నాయి. తన సొంత భూమికి వచ్చే సాయం కౌలుదారుడికి అందితే కొన్నేండ్ల తర్వాత ఆ భూమి ఎక్కడ తనదంటాడోని, రికార్డుల్లోనూ పేరు మారుతుందోననే భయం పట్టాదారునిలో ఉన్నది. ఈ భయాలు తొలగిస్తే తప్ప కౌలు రైతుల గుర్తింపు, సాయం అందే పరిస్థితి ఉండదు. ఆంధ్రప్రదేశ్‌లో 'ది క్రాప్ కల్టివేషన్ రైట్స్ యాక్ట్'ని అమలు చేస్తున్నారు. గతంలో 'భూమి ఆధీకృత సాగుదారు చట్టం-2012' ప్రకారం గుర్తింపు ప్రక్రియ ఉండేది. ఇవన్నీ భూమి హక్కుదారుడికి నష్టం వాటిల్లకుండా ఏర్పాటు చేసినవే. వీటిని ప్రచారంలో పెట్టక పోవడంతో పట్టాదారులెవరూ భూములు కౌలుకు ఇచ్చినట్లు వెల్లడించే అవకాశం లేదు.

**అందరి డిమాండ్.. కానీ**

ఎన్నికల మేనిఫెస్టోలో కాంగ్రెస్ పార్టీ కౌలురైతులకు సైతం రైతుభరోసా అందిస్తామని ప్రకటించింది. కానీ ఈ గుర్తింపు ప్రక్రియ ప్రభుత్వానికి ఒకింత కష్టతరంగానే మారింది. వారికి సాయం అందించాల్సిందేనని అన్ని సంఘాల నుంచి డిమాండ్ వస్తున్నది. కానీ ఏ కార్మిక, రైతు సంఘ నాయకుడు గుర్తింపునకు ఉన్న అంశాలపై మాత్రం మాట్లాడడం లేదు. ప్రభుత్వాన్ని ఇరుకున పెట్టేందుకే ప్లాన్ చేస్తున్నారు. రైతుభరోసా ఎన్ని ఎకరాలకు ఇవ్వాలన్న అంశంపై నిర్వహిస్తున్న మీటింగుల్లోనూ ఈ ఇష్యూనే హైలెట్ చేస్తున్నారు. కనీసం దీనికి అనువుగా ఉన్న చట్టాల గురించి నాయకులెవరూ ప్రభుత్వం దృష్టికి తీసుకురావడం లేదు.

**అందుబాటులో చట్టం**

కౌలు రైతుల గుర్తింపునకు ఆధీకృత సాగుదారు చట్టం-2012(ల్యాండ్ లైసెన్స్ కల్టివేటర్స్ యాక్ట్) అమల్లో ఉంది. దీని ద్వారా 2012-2013లో ఆరు లక్షల మందిని కౌలుదారులుగా గుర్తించారు. వారికి గుర్తింపు కార్డులు సైతం జారీ చేశారు. వాటితో ప్రభుత్వ సాయం అందుకున్నారు. బ్యాంకుల నుంచి రుణాలు కూడా పొందారు. పట్టాదారుల అనుమతితో గుర్తింపు కార్డు ఇస్తారు. రాతపూర్వకంగా లేకపోయినా ఫర్వాలేదు. ప్రతి మార్చి, ఏప్రిల్ నెలల్లో గ్రామ స్థాయిలోనే గుర్తించాల్సి ఉంటుంది. ఈ గుర్తింపు ప్రక్రియను రెవెన్యూ రికార్డుల్లో ఎక్కడా ఎంట్రీ చేయరు. లోన్స్ రిజిస్టర్‌లో మాత్రమే రాస్తారు. దీని ద్వారా లోన్ ఎలిజిబుల్ కార్డులు జారీ చేస్తారు. దాని ద్వారా పంట రుణాలు, సబ్సిడీ పథకాలు పొందొచ్చు.

**విధి విధానాలపై మంత్రి పొంగులేటి కసరత్తు**

కౌలు రైతుల గుర్తింపునకు విధి విధానాలను ఖరారు చేసేందుకు రాష్ట్ర రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్?రెడ్డి తీవ్రంగా కసరత్తు చేస్తున్నారు. త్వరలో రైతు, కార్మిక సంఘాల ప్రతినిధులు, మేధావులు, నిపుణులతో సమావేశాలు ఏర్పాటు తీసుకోనున్నారు.

# హిందూ ముస్లింలు కలిసుండటమే భారత సంప్రదాయం: అమర్త్యసేన్



ఎటువంటి భేషజాలు లేకుండా హిందువులు, ముస్లింలు కలిసి జీవించే సంప్రదాయం భారతదేశానికి ఉందని నోబెల్ గ్రహీత, ప్రముఖ ఆర్థికవేత్త అమర్త్యసేన్(90) అన్నారు.మన దేశ చరిత్రను పరిశీలిస్తే హిందువులు, ముస్లింలు సంపూర్ణ సమన్వయం, సామరస్యంతో జీవిస్తున్నారని పేర్కొన్నారు. దీనిని 'జుక్తోసాధన' అంటారని క్షితిమోహన్ సేన్ తాను రాసిన ఓ పుస్తకంలో చెప్పారు. అలీపూర్ జైలు మ్యూజియంలో జరిగిన పుస్తక పఠనానికి సంబంధించి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రజల మధ్య విభేదాలు తలెత్తుతున్న నేటి సమాజంలో మతసహనం అవసరమని పేర్కొన్నారు. దేశం కోసం ప్రజలంతా కలిసి పని చేయాలని చెప్పారు. మతపరమైన అణచివేతలకు పాల్పడుతున్న వారు ముంతాజ్ కుమారుడు దారాషికో ఉపనిషత్తులను పార్సీలోకి అనువదించారన్న విషయాన్ని మరిచిపోతున్నారని చురకలు అంటించారు. పిల్లల్లో ఎలాంటి భేద భావాలు ఉండవు కాబట్టి వారిలో ఈ సమస్యలు తలెత్తవని వెల్లడించారు. దీనిని పూర్తిగా నిర్మూలించాలంటే వారిలో మతపరమైన విషబీజాలు నాటకూడదని అన్నారు. కళలు, సామాజిక సేవ, రాజకీయాల్లో 'జుక్తోసాధన' కనిపిస్తుందని తెలిపారు.

## నేడు తెరుచుకోనున్న పూరీ రత్న భాండాగారం..



ఒడిశాలోని పూరీ జగన్నాథ్ రత్నభాండాగారాన్ని 46ఏళ్ల తర్వాత ఇవాళ తెరవనున్నారు. జస్టిస్ బిశ్వనాథ్‌రథ్ కమిటీ నిర్ణయం మేరకు భాండాగారంలోని సంపదను లెక్కించనున్నారు.లెక్కింపులో ఎంత మంది పాల్గొంటారు? ఎన్ని రోజులు పడుతుంది? అనే వివరాలను అధికారులు వెల్లడించలేదు. ప్రస్తుతం పూరీలో రథయాత్ర జరుగుతోంది. ఈనెల 19 వరకు దేవతా మూర్తులు ఆలయం బయటే ఉండనున్నాయి. ఈ కారణంగానే లెక్కింపు వివరాల్ని వెల్లడించనట్లు తెలుస్తోంది.

## వేయించిన శనగలు తింటూంటారా? వీటి గురించి ఈ నిజాలు తెలుసా..!



వేయించిన శనగలు భారతీయుల ఆహారంలో ఒక భాగం. వీటిని స్కూల్ పిల్లల నుండి పెద్దల వరకు అందరూ తింటూ ఉంటారు. మొదట్లో వీటిని స్నాక్ గానే తీసుకునేవారు. ప్రయాణాలలోనూ, సినిమాలు చూస్తూ, బస్టాప్ ల దగ్గర, స్కూళ్ల ముందు ఇవి ఖచ్చితంగా తారసపడుతూనే ఉంటాయి.అయితే వేయించిన శనగలు ఈ మధ్యకాలంలో ఆరోగ్యకరమైన ఆహారంలో భాగంగా బాగా వైరల్ అవుతున్నాయి. వీటిని రోజూ తీసుకుంటూ ఉంటే బోలెడు ఆరోగ్య ప్రయోజనాలుంటాయని ఆహార నిపుణులు అంటున్నారు. అవేంటో తెలుసుకుంటే.వేయించిన శనగలలో ప్రోటీన్ అద్భుతంగా ఉంటుంది. ఇది కణాల నిర్మాణం, మరమ్మత్తు, కణాల పెరుగుదలకు, కండరాల ఆరోగ్యానికి, కండరాలు దృఢంగా ఉండటానికి సహాయపడుతుంది. ప్రతిరోజూ గుప్పెడు వేయించిన శనగలు తీసుకుంటే మంచిదట.వేయించిన శనగలు పోషకాల పవర్ హౌస్ అని చెప్పడంలో అతిశయోక్తి లేదు. వీటిలో విటమిన్లు, కాల్షియం, ఐరన్, పిండి పదార్థాలు మొదలైనవన్నీ ఉంటాయి. ఇవి శరీరానికి కావలసిన పోషకాలను అందిస్తాయి.కాల్చిన శనగలలో తక్కువ గ్లైకమిక్ ఇండెక్స్ ఉంటుంది. ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది మధుమేహం ఉన్నవారికి కూడా చాలా మంచిది. మధుమేహం ఉన్నవారు ఆకలి కోరికలు నియంత్రించుకోవాలంటే స్నాక్స్ లో భాగంగా వేయించిన శనగలు తీసుకోవచ్చు.శరీరం ఆరోగ్యంగా ఉండాలంటే సమతుల ఆహారం ఎంతో అవసరం. వేయించిన శనగలు సమతుల ఆహారంలో ఒక భాగం. సమతుల ఆహారంలో రోజుకు 100గ్రాముల వరకు వేయించిన శనగలను తీసుకోవచ్చు.వేయించిన శనగల గురించి మరొక షాకింగ్ నిజం ఏమిటంటే వీటిని తినడం వల్ల మానసిక ఆరోగ్యం, మెదడు పనితీరు కూడా మెరుగుపడుతుంది. శనగలలో ఉండే పోషకాలు మెదడు పనితీరును ప్రోత్సహిస్తాయి.

## అన్నే రామకృష్ణ మృతిపై సీఎం చంద్రబాబు, మంత్రి లోకేశ్ సంతాపం



ఎన్టీఆర్ జిల్లా, గొల్లపూడికి చెందిన తెలుగుదేశం పార్టీ నాయకుడు అన్నె రామకృష్ణ మృతిపట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు మంత్రి లోకేష్ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.టీడీపీలో కీలకమైన ఓటర్ వెరిఫికేషన్ విభాగంలో రామకృష్ణ సమర్థవంతంగా పనిచేశారని, ఓటర్ వెరిఫికేషన్‌లో మంచి అనుభవం ఉన్న ఆయన ఓటర్ రామకృష్ణగా అందరూ పిలిచేవారని చంద్రబాబు గుర్తుచేశారు. రామకృష్ణ ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ.. ఆయన కుటుంబసభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నట్లు చంద్రబాబు ఎక్స్ (ట్విటర్)లో పోస్ట్ చేశారు.విద్యా, ఐటీ శాఖ మంత్రి నారా లోకేష్ మాట్లాడుతూ.. టీడీపీ నేత.. ఓటర్ రామకృష్ణగా అందరికి సుపరిచితులైన అన్నే రామకృష్ణ అన్న హఠాన్మరణం తీవ్ర దిగ్భ్రాంతికి గురిచేసిందన్నారు. టీడీపీ కోసం అహర్నిశలు శ్రమించిన ఓటర్ రామకృష్ణ అన్నకు అశ్రునివాళులు అర్పిస్తున్నానని పేర్కొన్నారు. టీడీపీ ఓటర్ వెరిఫికేషన్ విభాగానికి ఆయన ఎనలేని సేవలందించారన్నారు. ఓటర్ రామకృష్ణ అన్న కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నానని లోకేష్ పేర్కొన్నారు.

## హిందువులు, ముస్లింలు సామరస్యంగా జీవించడం భారత సాంప్రదాయం



హిందువులు, ముస్లింలు కలిసి మెలిసి జీవించే సాంప్రదాయం భారత్‌లో ఉందని ప్రముఖ ఆర్థికవేత్త, నోబెల్ గ్రహీత అమర్త్యసేన్ వ్యాఖ్యానించారు.శనివారం అలీపూర్‌జైలు మ్యూజియంలో నిరుపేదయువతలో పుస్తక పఠన అలవాట్లను పెంపెందించే కార్యక్రమంలో ఆయన మాట్లాడారు.మన దేశ చరిత్రను పరిశీలిస్తే హిందువులు, ముస్లింలు యుగయుగాలుగా పూర్తి సమన్వయం, సామరస్యంతో కలిసి జీవిస్తున్నారు. క్షితి మోహన్ సేన్ తాను రాసిన ఓ పుస్తకంలో ఉద్ఘాటించారు. ప్రస్తుత కాలంలో జుక్తోసాధన అనే ఈ ఆలోచన గురించి నొక్కి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. పరమత సహనం అవసరాన్ని పునరుద్ఘాటించారు. దేశం కోసం ప్రజలంతా కలిసి పనిచేయాలి అని పేర్కొన్నారు.పిల్లలు ఎటువంటి "విభజన విషపూరితం" బారిన పడకుండా సహనం యొక్క విలువలను పెంపొందించాల్సిన అవసరం లేదని, వారి మనస్సులను విషపూరితం చేసే "చెడు విద్య" వారికి అందించబడనందున స్నేహితులుగా పెరుగుతారని అన్నారు.

# మీ డేటా ఎవరి చేతుల్లోనైనా పడిందా ఫ్రీగా చెక్ చేస్కోవచ్చు



ప్రస్తుత హైటెక్ యుగం నడుస్తోంది. ఇంటర్నెట్ వినియోగం విచ్చలవిడిగా పెరిగిపోయింది. ప్రతి ఒక్కరి చేతిలో స్మార్ట్ ఫోన్ ఉంది. ఇంటర్నెట్లో ఏది ఓపెన్ చేయాలన్నా పేరు, మొబైల్ నెంబర్, ఇతర వ్యక్తిగత వివరాలు ఎంటర్ చేయడం కామన్ అయిపోయింది.దీంతో ఆయా సైట్ల నుంచి జనాల పర్సనల్ డేటానంతా సైబర్ నేరగాళ్లు ఈజీగా కొట్టేస్తూ లేదా కొంటూ రకరకాలుగా దోపిడీలకు పాల్పడుతున్నారు. అయితే, గూగుల్ యూజర్లు అందరూ ఇకపై వారి పర్సనల్ డేటా ఇంటర్‌నెట్ లో ఎవరి వద్దయినా ఉందా? అన్న విషయం చాల తేలికగా తెలుసుకోవచ్చు. ఎవరి వద్దయినా మన పర్సనల్ డేటా ఉన్నట్లు తెలిస్తే.. ఆ డేటాను సులభంగా డిలీట్ చేసే అవకాశం ఉంటుంది. ఇందుకోసం గూగుల్ కంపెనీ ఇదివరకే 'డార్క్ వెబ్ రిపోర్ట్స్' పేరుతో కొత్త ఫీచర్ ప్రవేశపెట్టింది. ఇప్పటివరకు గూగుల్ వన్ మెంబర్షిప్ (ఎక్స్ ట్రా స్టోరేజ్ కొనుగోలు చేసిన యూజర్లు) ఉన్న వారికి మాత్రమే ఈ ఫీచర్ ను అందుబాటులోకి ఉంచింది. కానీ ఈ నెల చివరి నుంచి గూగుల్ అకౌంట్ ఉన్న ప్రతి ఒక్కరికీ ఈ ఫీచర్?ను ఉచితంగా అందజేయనున్నట్లు కంపెనీ ఓ ప్రకటనలో పేర్కొంది.గూగుల్ తన వినియోగదారుల కోసం ఎప్పటికప్పుడు కొత్త ఫీచర్లను తీసుకువస్తూనే ఉంటుంది. ఇప్పుడు గూగుల్ ఒక పెద్ద ప్రకటన చేసి దాని వినియోగదారులకు బహుమతిని ఇచ్చింది. యూజర్లందరికీ ఉచితంగా డార్క్ వెబ్ రిపోర్ట్ ఫీచర్‌ను అందిస్తామని గూగుల్ ప్రకటించింది. ఇప్పటి వరకు సబ్‌స్క్రిప్షన్ తీసుకునే వారు మాత్రమే డార్క్ వెబ్ రిపోర్ట్ ఫీచర్‌ని పొందేవారు. కానీ, ఇప్పుడు ఇది వినియోగదారులందరికీ ఉచితంగా అందుబాటులోకి రానుంది. ఈ ఫీచర్ అందుబాటులోకి రాగానే డార్క్ వెబ్ రిపోర్ట్ కోసం మనం రిక్వెస్ట్ పెట్టుకోవచ్చు. ఈ ఫీచర్ డార్క్ వెబ్‌లో మీ ఇమెయిల్ లేదా ఇతర సమాచారాన్ని సెర్చ్ చేస్తుంది. డార్క్ వెబ్‌లో మీ సమాచారం ఏదైనా కనుగొనబడితే దాని గురించి మీకు తెలియజేస్తుంది. దీనితో మీరు మీ డేటాను సురక్షితంగా ఉంచడానికి చర్యలు తీసుకోవచ్చు. స్నేహితులకు 2 కోట్ల వాచ్.. అంబానీతో అట్లుంటది మరి!

**'డార్క్ వెబ్ రిపోర్ట్' ఇలా పొందాలి..**

స్టెప్ 1: గూగుల్ యాప్?లోకి లాగిన్ అవ్వాలి. మెనూను ఓపెన్ చేసి గూగుల్ అకౌంట్ అవతార్ పై క్లిక్ చేయాలి. మెనూ నుంచి 'రిజల్ట్స్ అబౌట్ యూ' ఆప్షన్ ను సెలక్ట్ చేసుకోవాలి.స్టెప్ 2: 'గెట్ స్టార్టెడ్' అనే ఆప్షన్ ను క్లిక్ చేయాలి.స్టెప్ 3: మీ పూర్తి పేరు, అడ్రస్, మొబైల్ నెంబర్, ఈమెయిల్ అడ్రస్ ఎంటర్ చేయాలి.స్టెప్ 4: గూగుల్ యాప్ ద్వారా లేదా ఈమెయిల్ ద్వారా అలర్ట్ లను రిసీవ్ చేసుకునేందుకు నోటిఫికేషన్ సెట్టింగ్స్?ను ఆన్ చేయాలి. ఆ వెంటనే.. 'మీ పేరు, కాంటాక్ట్ వివరాల సమాచారం కోసం సెర్చ్ చేస్తున్నాం' అని స్క్రీన్?పై ఒక పాపప్ వస్తుంది. ఈ ప్రాసెస్ పూర్తయ్యేందుకు కొన్ని గంటల టైం పట్టవచ్చు. సెర్చింగ్ పూర్తి కాగానే నోటిఫికేషన్ వస్తుంది.స్టెప్ 5: సెర్చ్ పూర్తయినట్టు నోటిఫికేషన్ రాగానే 'రిజల్ట్స్ టు రివ్యూ' అనే ఆప్షన్?పై క్లిక్ చేయాలి. మన పర్సనల్ డేటా ఎవరితో ఉందోచెక్ చేసుకోవాలి. వారి వద్ద ఉన్న డేటాను తొలగించాలనుకుంటే రిమూవ్ ఆప్షన్ క్లిక్ చేయాలి.

**ఈ ఫీచర్ ఎప్పుడు అందుబాటులోకి వస్తుంది?**

ఇంతకుముందు ఈ ఫీచర్ సబ్‌స్క్రిప్షన్‌తో వచ్చేది, కానీ ఇప్పుడు జూలై 2024 నుండి ఇది %+శీశీస్త్రశ్రీవ% ఖాతా వినియోగదారులందరికీ అందుబాటులో ఉంటుంది. అయితే, లేదా సూపర్‌వైజ్డ్ ఖాతాను ఉపయోగిస్తున్న వారు ఈ ఫీచర్‌ని పొందలేరు. సేవ ద్వారా దాని వర్చువల్ ప్రైవేట్ నెట్‌వర్క్ ని మూసివేసిన కొన్ని వారాల తర్వాత ఇది వస్తుంది.ఈ గుడిలో అడుగుపెట్టాలంటే వణుకు పుట్టాల్సిందే.. మీకు ధైర్యం ఉందా

**డార్క్ వెబ్ రిపోర్ట్ ఫీచర్‌ని ఎక్కడ పొందాలి**

ఈ డార్క్ వెబ్ రిపోర్ట్ ఫీచర్‌ను ఎక్కడ పొందాలనేది ఇప్పుడు అతిపెద్ద ప్రశ్న. ఇప్పుడు మీరు ఏ యాప్‌ను డౌన్‌లోడ్ చేయాల్సిన అవసరం లేదు లేదా ఎక్కడా లాగిన్ అవ్వాల్సిన అవసరం లేదు. %+శీశీస్త్రశ్రీవ% ప్రకారం.. డార్క్ వెబ్ రిపోర్ట్ ఫీచర్ మీ గురించి ఫలితాలు పేజీకి యాడ్ చేస్తుంది. ఇది %+శీశీస్త్రశ్రీవ% మరొక సర్వీస్, ఇక్కడ వినియోగదారులు తమ సమాచారం ఏదైనా సెర్చింగ్ ఫలితాల్లో కనిపిస్తుందో లేదో చూసుకునే సదుపాయాన్ని పొందుతారు. వినియోగదారులు తమ డేటాను ఇంటర్నెట్ నుండి తీసివేయవచ్చు. ప్రస్తుతానికి, డార్క్ వెబ్ రిపోర్ట్ 46 దేశాల్లో అమలులో ఉంది, ఇందులో భారతదేశం కూడా ఉంది. గూగుల్ కొన్ని వారాల క్రితం వినియోగదారులందరికీ ఈ ఫీచర్‌ను అందించాలని నిర్ణయించుకుంది. దీనికి ముందు కంపెనీ మొబైల్, కంప్యూటర్‌లో నిరంతరం స్క్రోలింగ్ చేయడం ద్వారా సెర్చ్ చేసే సదుపాయాన్ని నిలిపివేసింది. ఇప్పుడు ఒక పేజీ నుండి మరొక పేజీకి వెళ్లే శోధనలను చూపుతుంది.

# విద్యార్థులకు బిగ్ అలర్ట్: ఈ 9 యూనివర్శిటీలు పూర్తిగా ఫేక్,అడ్మిషన్ తీసుకుంటే కెరీర్ నాశనం



భారతదేశంలో చాలా నకిలీ విశ్వవిద్యాలయాలు ఉన్నాయి. యూనివర్సిటీ గ్రాంట్స్ కమిషన్ నుంచి గుర్తింపు రాకపోయినా.అడ్మిషన్లు ఇస్తూ పిల్లల కెరీర్‌తో ఈ యూనివర్సిటీలు ఆడుకుంటున్నాయి. యూజీసీ.. దేశవ్యాప్తంగా ఉన్న అన్ని నకిలీ యూనివర్సిటీల జాబితాను విడుదల చేసింది. దీనిని అధికారిక వెబ్‌సైట్‌లో పూర్తి వివరాలతో ఉంచింది. మహారాష్ట్ర, కర్ణాటక, పుదుచ్చేరి, కేరళ వంటి దక్షిణ భారత రాష్ట్రాల్లో అనేక నకిలీ యూనివర్సిటీలు ఉన్నాయి.దేశవ్యాప్తంగా అడ్మిషన్ ప్రక్రియ ప్రారంభమైంది. కొన్ని యూనివర్శిటీలు ఫలితాల విడుదల తర్వాత అడ్మిషన్ ప్రక్రియను ప్రారంభిస్తాయి, మరికొన్ని ఇప్పటికే అడ్మిషన్ ఫామ్ లను రిలీజ్ చేశాయి. ఏదైనా యూనివర్సిటీలో అడ్మిషన్ పొందే ముందు, దాని గురించి సరైన పరిశోధన చేయండి. ఏదైనా ఫేక్ యూనివర్శిటీ నుండి గ్రాడ్యుయేషన్ లేదా పోస్ట్ గ్రాడ్యుయేషన్ పొందినట్లయితే అది తర్వాత భారీ నష్టాన్ని కలిగిస్తుంది.

**దక్షిణ భారతదేశంలోని 9 ఫేక్ యూనివర్శిటీలు**

దక్షిణ భారతదేశంలో ఉన్న వివిధ రాష్ట్రాలకు చెందిన 9 నకిలీ విశ్వవిద్యాలయాల జాబితాను %ఖ+జ% తయారు చేసింది. వీటిలో అడ్మిషన్ పొందడం ద్వారా మీరు ఉన్నత విద్యలో సమస్యలను ఎదుర్కోవడమే కాకుండా ఉద్యోగం నుండి తిరస్కరణను కూడా పొందవచ్చు. దక్షిణ భారతదేశంలోని నకిలీ విశ్వవిద్యాలయాల పేర్లను ఇప్పుడు చూద్దాం.

**ఆంధ్రప్రదేశ్**

1- క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ. దీని అడ్రస్.." ఎ32-32-2003, 7వ లేన్, కాకుమానువారితోటో, గుంటూరు, ఆంధ్రప్రదేశ్ - 522002". ఇదే యూనివర్సిటీకి మరో చిరునామా కూడా ఉంది.. క్రైస్ట్ న్యూ టెస్టమెంట్ డీమ్డ్ యూనివర్సిటీ, ఫిట్ నెం. 301, గ్రేస్ విల్లా అపార్ట్‌మెంట్స్, 7/5, శ్రీనగర్, గుంటూరు, ఆంధ్రప్రదేశ్-522002,2- ఆంధ్ర ప్రదేశ్ బైబిల్ ఓపెన్ యూనివర్శిటీ ఆఫ్ ఇండియా, హౌస్ నం. 47-35-26, %చీ+ూ% కాలనీ, విశాఖపట్నం, ఆంధ్రప్రదేశ్-530016

**కర్ణాటక**

1- బద్గాన్వి గవర్నమెంట్ వరల్డ్ ఓపెన్ యూనివర్శిటీ ఎడ్యుకేషన్ సొసైటీ, గోకాక్, బెలగావి

**కేరళ**

1- సెయింట్ జాన్స్ విశ్వవిద్యాలయం, కిషనట్టం, కేరళ

2- కేరళ ఇంటర్నేషనల్ ఇస్లామిక్ యూనివర్శిటీ ఆఫ్ ప్రొఫెటిక్ మెడిసిన్, కున్నమంగళం కోళికోడ్ కేరళ- 673571.

**మహారాష్ట్ర**

1- రాజా అరబిక్ విశ్వవిద్యాలయం, నాగ్‌పూర్, మహారాష్ట్ర

**పుదుచ్చేరి**

1- శ్రీ బోధి అకాడమీ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్, నం. 186, థిలాస్‌పేట్, వజుతావూర్ రోడ్, పుదుచ్చేరి- 605009

**పశ్చిమ బెంగాల్**

1- పశ్చిమ బెంగాల్ ఇండియమ్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్, కోల్‌కతాఅ2- పశ్చిమ బెంగాల్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆల్టర్నేటివ్ మెడిసిన్ అండ్ రీసెర్చ్, 8-, డైమండ్ హార్బర్ రోడ్, బిల్టెక్ ఇన్, 2వ అంతస్తు, ఠాకూర్‌పూర్, కోల్‌కతా- 700063

# తిరుమలలో ప్రాంక్ వీడియో బిగుస్తున్న ఉచ్చు యూట్యూబర్ క్షమాపణలు



శ్రీవారి భక్తుల మనోభావాలు దెబ్బతినేలా తిరుమలలో ప్రాంక్ వీడియో తీసిన తమిళ యూట్యూబర్ టీటీఎఫ్ వాసన్ చుట్టూ ఉచ్చు బిగుస్తుంది. ఈ ప్రాంక్ వీడియో తీసిన ఘటనపై తితిదే అధికారులు విజిలెన్స్ విచారణకు ఆదేశించిన విషయం తెల్సిందే.దీంతో వాసన్‌తో పాటు ప్రాంక్ వీడియో తీసిన వారిపై కేసు నమోదైంది. వీరి కోసం పోలీసులు గాలిస్తున్నారు. ఈ నేపథ్యంలో శ్రీవారి భక్తులకు వాసన్ క్షమాణలు చెబుతూ ఒక వీడియో సందేశాన్ని విడుదల చేశారు. మరోమారు ఇలాంటి పిచ్చిపనులు చేయబోమని వీడియోలో ప్రాధేయపకడ్డారు. అందువల్ల ఈ వ్యవహారంలో మనస్ఫూర్తిగా క్షమించాలని విజ్ఞప్తిచేశాడు.ఇటీవల శ్రీవారి దర్శనం కోసం స్నేహితులతో కలిసి వచ్చిన వాసన్ క్యూలో ఉండగా నారాయణగిరి షెడ్స్ కంపార్ట్‌మెంట్‌లో వేచి ఉన్నాడు. ఈ క్రమంలో భక్తులను వదిలేందుకు దాని తాళాలు తీస్తున్నట్టు హడావుడి చేస్తూ ప్రాంక్ వీడియో షూట్ చేశాడు. అతడిని టీటీడీ సిబ్బందిగా భావించిన భక్తులు నిజంగానే కంపార్ట్‌మెంట్ తాళాలు తీస్తున్నాడని భావించారు. వారిని చూసి వెకిలిగా నవ్వుతూ వారు అక్కడి నుంచి తప్పుకున్నారు. ఈ వీడియోను వారు ఆ తర్వాత తమ ఇన్‌స్టాగ్రామ్ ఖాతాలో పోస్టు చేశారు.ఈ వీడియోపై తమిళనాడులో పెద్ద ఎత్తున ఆందోళనలు చెలరేగాయి. ఈ విషయం టీటీడీ దృష్టికి రావడంతో చట్టపరమైన చర్యలు తప్పవని హెచ్చరించింది. టీటీడీ విజిలెన్స్ శాఖ విచారణకు ఆదేశించింది. తన మెడ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటోందని భావించిన వాసన్ క్షమాపణలు చెబుతూ ఓ వీడియోను విడుదల చేశాడు.తాము కూడా శ్రీవారి భక్తులమేనని, భక్తుల ఇబ్బందులను చెప్పాలనే ఉద్దేశంతోనే ఈ వీడియో తీశామని, అయితే మిత్రుడి చర్యల కారణంగా భక్తుల మనోభావాలు దెబ్బతిన్నాయని ఆవేదన వ్యక్తంచేశాడు. ఇకపై ఇలాంటి వీడియోలకు దూరంగా ఉంటామని, తమను మనస్ఫూర్తిగా క్షమించాలని వేడుకున్నాడు. కాగా, నిందితుల కోసం తిరుమల పోలీసులు గాలిస్తున్నారు.

# త్వరలో టమాట ధరలు భారీగా తగ్గే అవకాశం



దేశ రాజధానిలో కిలోకు రూ.75కి పెరిగిన రిటైల్ టమోటా ధర, దక్షిణాది రాష్ట్రాల నుంచి సరఫరా మెరుగవుతున్నందున రానున్న వారాల్లో తగ్గనుందని ప్రభుత్వ అధికారి ఒకరు శనివారం తెలిపారు.టమాటాలకు సరఫరా అంతరాయ పరిస్థితిపై మాట్లాడిన అధికారి.. బంగాళాదుంప, ఉల్లిపాయల ధరలు కూడా సరఫరా అంతరాయాల కారణంగా పెరిగాయని, త్వరలో స్థిరీకరించవచ్చని భావిస్తున్నారు."ఢిల్లీ, కొన్ని ఇతర నగరాల్లో టమోటా, బంగాళాదుంప, ఉల్లిపాయల ధరలు ఎక్కువగా ఉన్నాయి. అధిక వర్షపాతం కారణంగా సరఫరాకు అంతరాయం ఏర్పడింది, దీనివల్ల వినియోగ ప్రాంతాల్లో ధరలు పెరిగాయి" అని వినియోగదారుల వ్యవహారాల మంత్రిత్వ శాఖ అధికారి పీటీఐకి తెలిపారు.న్యూఢిల్లీలో టొమాటో ధర కిలో రూ. 75కి చేరుకుంది. అయితే భారీ వర్షాల కారణంగా సరఫరా గొలుసులకు అంతరాయం కలగకపోతే తగ్గే అవకాశం ఉందని ఆయన చెప్పారు.మంత్రిత్వ శాఖ గణాంకాల ప్రకారం.. జూలై 12న ఢిల్లీలో రిటైల్ టొమాటో ధర కిలోకు రూ.75గా ఉంది, క్రితం ఏడాది కాలంలో కిలోకు రూ.150 తగ్గింది. ముంబైలో కిలో టమాటా ధర రూ. 83గా ఉండగా, కోల్‌కతాలో కిలో రూ.80గా ఉంది.ప్రస్తుతం ఢిల్లీకి హిమాచల్ ప్రదేశ్, ఉత్తరాఖండ్ రాష్ట్రాల నుంచి టమాటా సరఫరా అవుతోంది. 'ఆంధ్రప్రదేశ్, కర్ణాటక నుండి హైబ్రిడ్ టమోటాలు దేశ రాజధానికి చేరుకోవడంతో ధరలు తగ్గుతాయి' అని అధికారి తెలిపారు.గతేడాది కిలో ధర రూ.110 దాటిన సమయంలో అమలు చేసిన సబ్సిడీ టమోటా విక్రయాలను మళ్లీ ప్రవేశపెట్టాలని ప్రభుత్వం భావించడం లేదు. ఆంధ్ర ప్రదేశ్, కర్నాటక నుండి సరఫరా మెరుగుపడటంతో 1-2 వారాల్లో ధరలు సాధారణ స్థితికి వస్తాయని అధికారి విశ్వాసం వ్యక్తం చేశారు.భారతదేశం వద్ద 283 లక్షల టన్నుల బంగాళాదుంప నిల్వ ఉందని, అంతకుముందు సంవత్సరంతో పోలిస్తే ఉత్పత్తి తక్కువగా ఉన్నప్పటికీ దేశీయ డిమాండ్‌కు సరిపోతుందని అధికారి పేర్కొన్నారు. మహారాష్ట్ర హోల్‌సేల్ మార్కెట్‌లలో కాస్త తగ్గుముఖం పట్టిన ఉల్లి ధరలు సెప్టెంబరులో కొత్త పంట రాకతో మరింత తగ్గుముఖం పట్టనున్నాయిభారీ వర్షాల కారణంగా ప్రధాన వినియోగ ప్రాంతాల్లో టమోటాలు, బంగాళదుంపలు, ఉల్లిపాయలు, పచ్చి కూరగాయల సరఫరాకు అంతరాయం ఏర్పడింది. మెట్రో నగరాల్లో అంతటా ధరల పెరుగుదలకు దారితీసింది.ఢిల్లీలో, రిటైల్ బంగాళాదుంప ధర జూలై 12న కిలోకు రూ. 40గా ఉంది, గత ఏడాది కిలోకు రూ. 25 ఉండగా, ఉల్లి ధర కిలోకు రూ. 33 నుంచి రూ. 57కి పెరిగింది. ప్రతికూల వాతావరణ పరిస్థితుల కారణంగా మరింత అంతరాయం కలగకుండా, రాబోయే వారాల్లో ధరల స్థిరీకరణపై ప్రభుత్వం ఆశాజనకంగానే ఉంది.తెలిపారు. టమాటాలకు సరఫరా అంతరాయ పరిస్థితిపై మాట్లాడిన అధికారి.. బంగాళాదుంప, ఉల్లిపాయల ధరలు కూడా సరఫరా అంతరాయాల కారణంగా పెరిగాయని, త్వరలో స్థిరీకరించవచ్చని భావిస్తున్నారు."ఢిల్లీ, కొన్ని ఇతర నగరాల్లో టమోటా, బంగాళాదుంప, ఉల్లిపాయల ధరలు ఎక్కువగా ఉన్నాయి. అధిక వర్షపాతం కారణంగా సరఫరాకు అంతరాయం ఏర్పడింది, దీనివల్ల వినియోగ ప్రాంతాల్లో.